





తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








హైదరాబాద్ సంపుటి:05 సంచిక :76 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ శనివారం- 08 - నవంబర్- 2025


## ఎన్నికల చోరీల ద్వారా మోదీ ప్రధాని అయ్యారు...


2లో..

- మోదీ ఎన్నికలు దొంగిలించి ప్రధాని అయ్యారని రాహుల్ సంచలన ఆరోపణ
- ఈ నిజాన్ని దేశ యువతకు ఆధారాలతో వివరిస్తానని ప్రకటన
- నకిలీ ఓట్లు, నకిలీ ఫొటోలతో బీజేపీ మోసాలకు పాల్పడుతోందని విమర్శ
- ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించడం లేదని ఆక్షేపణ
- మోదీ, అమిత్ షా, ఈసీ కలిసి రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని వ్యాఖ్య

## లాలూ, సోనియాకు కుమారుల భవిష్యత్ గురించే ఆలోచన

- ఆ గుర్తులపై నొక్కకపోతే జంగిల్ రాజ్ తిరిగి వస్తుందని హెచ్చరిక
- ప్రధాని మోదీ నేతృత్వంలో నక్సల్ రహిత భారత్ వైపు అడుగులు వేస్తున్నామని చెప్పారు.
- ఆయన పార్టీ సనాతన ధర్మాన్ని వ్యతిరేకించడంతో పాటు రామ మందిర నిర్మాణాన్ని అడ్డుకుంది."



ఢిల్లి : బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి తప్పకుండా ఘన విజయం సాధిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. నవంబర్? 11న జరిగే పోలింగ్?లో కమలం లేదా బాణం గుర్తుపై నొక్కకపోతే జంగిల్ రాజ్? తిరిగి వస్తుందని హెచ్చరించారు. ప్రధాని మోదీ నేతృత్వంలో నక్సల్? రహిత భారత్ వైపు అడుగులు వేస్తున్నామని చెప్పారు. నక్సల్? ప్రభావిత ప్రాంతాలైన జమయీ సహా అనేక ప్రాంతాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని గుర్తు చేశారు. జమయీ, భగల్‌పుర్‌లో మిగతా..2లో

## రూ.లక్ష కోట్లకు ఎన్ని సున్నాలు ఉంటాయో కూడా ఆర్జేడీ నేతలకు తెలియదు

- బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహాగఠ్‌బంధన్‌కు ఘోర ఓటమి తప్పదని ప్రధాని మోదీ జోస్యం
- పాయింట్ బ్లాంక్‌లో గన్ పెట్టి సీఎం పదవిని లాలు పార్టీ తస్కరించిందని ప్రధాని ఆరోపించారు.
- కూటమికి సారథ్యం వహిస్తున్న మూడు దశాబ్దాలకుపైగా తాను గెలవని స్థానాలను కాంగ్రెస్‌కు కేటాయించిందన్నారు.


2లో

ఢిల్లి : ఆర్జేడీ నేతలకు లక్ష కోట్లలో ఎన్ని సున్నాలు ఉంటాయో కూడా తెలియదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహాగఠ్‌బంధన్‌కు ఘోర ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. కూటమికి సారథ్యం వహిస్తున్న మూడు దశాబ్దాలకుపైగా తాను గెలవని స్థానాలను కాంగ్రెస్‌కు కేటాయించిందన్నారు. పాయింట్ బ్లాంక్‌లో గన్ పెట్టి సీఎం పదవిని లాలు పార్టీ తస్కరించిందని ప్రధాని ఆరోపించారు. బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఔరంగాబాద్ సభలో పాల్గొన్న ప్రధాని మోదీ, కాంగ్రెస్, ఆర్జేడీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

## రేవంత్ రెడ్డి సినిమా హీరోలను జైల్లో పెట్టారు!:


2లో..

- ఓట్ల కోసం ఈరోజు ఒంగి ఒంగి దండాలు పెడుతున్నారని విమర్శ
- కాంగ్రెస్‌కు ఓటేస్తే మూడేళ్ల నరకయాతన అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరిక
- రెండేళ్ల రేవంత్ రెడ్డి పాలనలో నలుగురు సోదరులు మాత్రమే సంతోషంగా ఉన్నారని ఎద్దేవా

## ప్రైవేటు విద్యాసంస్థలు తమాషా చేస్తే తాటతీస్తా...

- ప్రైవేటు విద్యాసంస్థల నిర్వాహకులపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీరియస్ అయ్యారు.
- కాలేజీలను బంద్ చేయించిన వారితో చర్చలు ఎలా ఉంటాయని ప్రశ్నించారు సీఎం రేవంత్‌రెడ్డి.


2లో

హైదరాబాద్, నవంబరు7 : ప్రైవేటు విద్యాసంస్థల నిర్వాహకులు తమాషా చేస్తే తాటతీస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. విద్య అనేది సేవ.. వ్యాపారం కాదని స్పష్టం చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలు సేవ చేయడం లేదు.. వ్యాపారం చేస్తున్నాయని సీరియస్ అయ్యారు.

### జూబ్లీహిల్స్ లో ఎగిరేది కాంగ్రెస్ జెండానే


2లో

జూబ్లీహిల్స్: ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా జూబ్లీహిల్స్ లోఎగిరేది కాంగ్రెస్ జెండానే అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ ఉప ఎన్నికల్లో ఓటర్లు బీజేపీ, బీఆర్ఎస్ కు గట్టి గుణపాఠం చెబుతారన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డిగూడలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఓటర్లను అప్యాయంగా పలుకరించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## కేటీఆర్, హరీశ్‌పై మంత్రి సీతక్క ఫైర్

- ఓటమి భయంతోనే హరీశ్ రావు ప్రచారం చేస్తున్నారని విమర్శ
- వైన్, మైన్, ల్యాండ్ మాఫియాలతో బీఆర్ఎస్ విధ్వంసం సృష్టించిందని ఆరోపణ
- సొంత చెల్లిని, మాగంటి తల్లిని కేటీఆర్ మోసం చేశారు


2లో

హైదరాబాద్: బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావులపై మంత్రి సీతక్క తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారిద్దరి హడావిడి చూస్తుంటే బీఆర్ఎస్‌కు ఓటమి ఖాయమని అర్థమవుతోందని ఆమె ఎద్దేవా చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆమె, కేటీఆర్, హరీశ్ రావుల తీరుపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ తన సొంత చెల్లితో పాటు మాగంటి తల్లిని కూడా మోసం చేశారని సీతక్క ఆరోపించారు. "మాగంటి తల్లి ఆవేదన చూస్తే కేటీఆర్ ఎంత మోసకారో స్పష్టమవుతోంది. 91 ఏళ్ల వృద్ధురాలని కూడా చూడకుండా ఆమెను అవమానపరిచారు. ఈ ఆరోపణలపై కేసీఆర్ సమాధానం చెప్పాలి. కేటీఆర్ తీరును తెలంగాణ మహిళలందరూ గమనించాలి" అని ఆమె కోరారు. అనంతరం హరీశ్ రావుపై విమర్శలు గుప్పించారు. "నిశ్శబ్ద విప్లవం అని హరీశ్ రావు ప్రగల్భాలు పలుకుతున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే మాట అన్నారు. కానీ ఆ నిశ్శబ్ద విప్లవమే మిమ్మల్ని నిండా ముంచింది. నిన్నటి వరకు విషాదంలో ఉన్న ఆయన, ఇప్పుడు హడావుడిగా బయటకు వచ్చి ఎందుకు ప్రచారం చేస్తున్నారు? ఓటమి భయంతోనే 24 గంటలు గడవకముందే ప్రచారానికి వచ్చారు" అని సీతక్క విమర్శించారు.

## డాలర్ దెబ్బకు ఇండిగో విలవిల... సంస్థ నుంచి సహ వ్యవస్థాపకుడి నిష్క్రమణ!


- త్రైమాసికంలో నష్టాలు ప్రకటించిన ఇండిగో ఎయిర్‌లైన్స్
- డాలర్‌తో రూపాయి పతనం వల్లే
- రూ. 2,892 కోట్ల ఫారెక్స్ నష్టం
- సంస్థ నుంచి దాదాపుగా వైదొలిగిన సహ వ్యవస్థాపకుడు రాకేశ్ గంగ్వాల్



2

## 116 ఏళ్ల వృద్ధురాలి ఆరోగ్య రహస్యం వ్యాయామం కాదట...!

- ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలిగా 116 ఏళ్ల ఎథెల్ క్యాటర్‌హామ్
- వాదనలకు దూరంగా ఉండటమే తన దీర్ఘాయువు రహస్యమన్న వృద్ధురాలు
- 18 ఏళ్ల వయసులో భారత్‌లో ఆయాగా పనిచేసిన ఎథెల్
- రెండు ప్రపంచ యుద్ధాలు, 27 మంది ప్రధానుల పాలన చూసిన అరుదైన వ్యక్తి
- ఒత్తిడి తగ్గించుకుంటే ఆయుష్షు పెరుగుతుందని శాస్త్రీయంగానూ రుజువు
- 111 ఏళ్ల వయసులో కరోనా మహమ్మారిని కూడా జయించారు



ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలిగా గిన్నిస్ రికార్డుకెక్కిన 116 ఏళ్ల ఎథెల్ క్యాటర్‌హామ్, తన సుదీర్ఘ జీవిత రహస్యాన్ని వెల్లడించారు. ఆమె చెప్పిన రహస్యం వ్యాయామమో, కఠినమైన ఆహార నియమాలో కాదు. ఎవరితోనూ వాదించకుండా, మనసుకు నచ్చిన పనులు చేసుకుంటూ ప్రశాంతంగా జీవించడమే మిగతా..2లో

## 150 సంవత్సరాల స్ఫూర్తికి నా వందనం" అంటూ జగన్ ట్వీట్


2

- స్వాతంత్ర్య సమరయోధుల్లో ఐక్యత రగిలించిన గీతమన్న జగన్
- భావితరాల కోసం కలిసి పనిచేద్దామని ప్రజలకు పిలుపు

అమరావతి : జాతీయ గేయం 'వందేమాతరం' రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వైసీపీ అధినేత జగన్ స్పందించారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన 'ఎక్స్' వేదికగా ఒక ట్వీట్ చేశారు. "150 సంవత్సరాల స్ఫూర్తికి నా వందనం" అంటూ జాతీయ గేయానికి నీరాజనాలర్పించారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన ఈ పవిత్ర గీతం మన స్వాతంత్ర్య సమరయోధుల్లో గొప్ప ఐక్యతా భావాన్ని రగిలించిందని జగన్ తన పోస్టులో పేర్కొన్నారు. ఆ స్ఫూర్తే మనందరికీ ఆదర్శమని తెలిపారు. అదే స్ఫూర్తితో మన భవిష్యత్ తరాల కోసం, మిగతా..2లో

## ప్రజల చేతిలో పల్లె రహదారుల సమాచారం

- అధికారులతో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష
- త్వరలో జియో రూరల్ రోడ్ మేనేజ్‌మెంట్ సిస్టం' తీసుకొస్తామని వెల్లడి
- "రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామీణ రహదారులన్నింటినీ జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టంకు అనుసంధానించే ప్రక్రియను వేగవంతం చేయాలి.



అమరావతి : ప్రజలకు నాణ్యతతో కూడిన స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, గుంతలు లేని రహదారులు అందుబాటులో ఉంచాలన్నదే తన ముందున్న ప్రధాన లక్ష్యమని పవన్ కల్యాణ్? వెల్లడించారు. తన ప్రతి అడుగూ ఆ దిశగానే ఉంటాయని తెలిపారు. జల్ జీవన్ మిషన్, పల్లె పండగ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పక్కాగా పాటించాలని పవన్ కల్యాణ్? స్పష్టం చేశారు. పల్లె రోడ్ల సమాచారం ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో త్వరలో సరికొత్త సాంకేతికతను ఆవిష్కరించబోతున్నట్టు తెలిపారు. 'జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టం' ద్వారా గ్రామీణ రోడ్ల పూర్తి సమాచారాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకునే సాంకేతికతను అందుబాటులోకి తీసుకురానున్నట్టు తెలిపారు. సాస్కీ నిధుల సాయంతో పల్లె పండగ 2.0ని ప్రారంభించేందుకు మిగతా..2లో

## శ్రీ చరణి ఇచ్చిన జెర్సీని ఆప్యాయంగా స్వీకరించిన సీఎం చంద్రబాబు...

- ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన క్రికెటర్ శ్రీ చరణి
- సీఎంకు టీమిండియా సంతకాలతో కూడిన జెర్సీ బహూకరణ
- భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సీఎం ఆకాంక్ష
- శ్రీ చరణిని అభినందించిన మంత్రి నారా లోకేశ్
- తెలుగమ్మాయికి భారీ ప్రోత్సాహకం ప్రకటించిన ప్రభుత్వం
- గ్రూప్-1 ఉద్యోగంతో పాటు రూ.2.5 కోట్ల నజరానా




అమరావతి : ఐసీసీ మహిళల ప్రపంచకప్ గెలిచిన భారత క్రికెట్ జట్టు సభ్యురాలు, తెలుగమ్మాయి శ్రీ చరణి ముఖ్యమంత్రి చంద్రబాబును నేడు మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా తనతో పాటు సహచర క్రీడాకారులు సంతకాలు చేసిన టీమిండియా జెర్సీని ఆమె ముఖ్యమంత్రికి బహూకరించింది. శ్రీ చరణి అభిమానంతో ఇచ్చిన ఆ జెర్సీని సీఎం చంద్రబాబు ఆప్యాయంగా స్వీకరించారు. శుక్రవారం అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు. శ్రీ చరణికి ఆయన పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ చరణిని, మహిళా క్రికెట్ జట్టును ముఖ్యమంత్రి మిగతా..2లో

## మొదటి పేజి తరువాయి

### 150 సంవత్సరాల స్ఫూర్తికి నా వందనం" అంటూ జగన్ ట్వీట్

వారి అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో 'వందేమాతరం' ఒక శక్తిమంతమైన రణనినాదంగా నిలిచింది. ప్రముఖ రచయిత బంకించంద్ర ఛటర్జీ 1875 నవంబర్ 7న ఈ గీతాన్ని రచించారు. అనంతరం 1882లో ఆయన రాసిన బెంగాలీ నవల 'ఆనందమఠ్'లో దీనిని తొలిసారిగా ప్రచురించారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ఈ గీతాన్ని జాతీయ గేయంగా అధికారికంగా ప్రకటించారు.

## కేటీఆర్, హరీశ్‌పై మంత్రి సీతక్క ఫైర్

ఓటమి తప్పదని తెలిసి వాస్తవాలు దాచిపెట్టి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై కూడా సీతక్క తీవ్ర విమర్శలు చేశారు. "తెలంగాణలో వైన్, మైన్, ల్యాండ్, శాండ్ మాఫియాలతో మీరు విధ్వంసకర పాలన సాగించారు. అందుకే గత ఎన్నికల్లో ప్రజలు మీకు తగిన గుణపాఠం చెప్పారు. పదేళ్లలో కనీసం ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వని దుష్ట పాలన కేసీఆర్‌ది. మీరు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విడిపిస్తోంది" అని అన్నారు. తమ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం వంటి పథకాలతో ప్రజల సమస్యలను పరిష్కరిస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లో కనీస మౌలిక వసతులు కల్పించకుండా నగరాన్ని ముంచింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆమె ఆరోపించారు.

## శ్రీ చరణి ఇచ్చిన జెర్సీని ఆప్యాయంగా స్వీకరించిన సీఎం చంద్రబాబు...

చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. ప్రపంచకప్ గెలిచి భారత మహిళల సత్తాను ప్రపంచానికి చాటి చెప్పారని ప్రశంసించారు. ఎందరో యువ క్రీడాకారిణులకు శ్రీ చరణి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ తరఫున ఓ వీణ బొమ్మను జ్ఞాపికగా బహూకరించారు. ఈ క్రమంలో, తనకు మద్దతుగా నిలిచినందుకు శ్రీ చరణి ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ కూడా పాల్గొన్నారు. అంతకుముందు, గన్నవరం విమానాశ్రయంలో శ్రీ చరణికి ఘన స్వాగతం లభించింది. మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) అధ్యక్షుడు కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఆమెకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. వారంతా ఆమెతో పాటు సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా, శ్రీ చరణి చారిత్రక విజయానికి గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ ప్రోత్సాహకాలను ప్రకటించారు. ఆమెకు రూ.2.5 కోట్ల నగదు బహుమతిని అందజేయనున్నట్టు తెలిపారు. దీంతో పాటు కడపలో ఇల్లు నిర్మించుకునేందుకు వెయ్యి చదరపు గజాల స్థలాన్ని కేటాయిస్తున్నామని, గ్రూప్-1 స్థాయి ప్రభుత్వ ఉద్యోగాన్ని కూడా కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారు.

## ప్రైవేటు విద్యాసంస్థలు తమాషా చేస్తే తాటతీస్తా..

ఇవాళ(శుక్రవారం) గాంధీభవన్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థులకు నష్టం కలిగిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఫీజురీయంబర్స్‌మెంట్‌పై ప్రైవేటు విద్యాసంస్థలు బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కాలేజీలను బంద్ చేయించిన వారితో చర్చలు ఎలా ఉంటాయి..? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. కాగా, ఫీజురీయంబర్స్‌మెంట్‌పై ప్రైవేటు విద్యాసంస్థలు ఇటీవల బంద్‌కు పిలుపునిచ్చాయి. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే ఫీజురీయంబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశాయి. లేకపోతే నిరవధిక ఆందోళన చేపడతామని హెచ్చరించాయి. తెలంగాణ ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో విద్యాసంస్థలను కొనసాగించడం చాలా కష్టంతో కూడుకున్నదని ప్రైవేటు విద్యాసంస్థలు ఆవేదన వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలోనే ప్రైవేటు విద్యాసంస్థలపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్ అయినట్లు తెలుస్తోంది.

## రేవంత్ రెడ్డి సినిమా హీరోలను జైల్లో పెట్టారు!:

హైదరాబాద్ : సినిమా హీరోలను జైల్లో పెట్టిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు సినిమా కార్మికులకు ఒంగి ఒంగి దండాలు పెడుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు విమర్శించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన 'మీట్ ది ప్రెస్'లో మాట్లాడుతూ, జూబ్లిహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మూడేళ్ల పాటు నరకయాతన తప్పదని హెచ్చరించారు. వికాసానికి, విధ్వంసానికి మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల్లో ప్రజలు తమకు ఏది కావాలో తేల్చుకోవాలని కోరారు. రేవంత్ రెడ్డి పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పాలనలో నలుగురు సోదరులు మాత్రమే సంతోషంగా ఉన్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను రేవంత్ రెడ్డి విస్మరించారని ధ్వజమెత్తారు. ప్రజలను బ్లాక్‌మెయిల్ చేసి జూబ్లీహిల్స్‌లో ఓట్లు వేయించుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకుంటే రేషన్ కార్డులు ఆగిపోతాయని, పెన్షన్ పెరగదని చెప్పడం సరికాదని హితవు పలికారు. కంటోన్మెంట్‌లో 6 వేల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఏమయ్యాయో చెప్పాలని ఆయన నిలదీశారు. ప్రజలను మభ్యపెట్టి కంటోన్మెంట్‌లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందని విమర్శించారు. రెండేళ్లుగా అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వని కాంగ్రెస్, జూబ్లీహిల్స్ ఎన్నికలు వచ్చాయని ఇప్పుడిచ్చిందని ఆరోపించారు. పీజేఆర్ మీద రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి అంతగా అభిమానం ఉంటే 2023లో పీజేఆర్ కుమారుడికి టిక్కెట్ ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని ప్రశ్నించారు.

## 116 ఏళ్ల వృద్ధురాలి ఆరోగ్య రహస్యం వ్యాయామం కాదట...!

తన ఆరోగ్యానికి, దీర్ఘాయువుకు మూలమని ఆమె తెలిపారు. "నేను ఎవరితోనూ వాదించను. వాళ్లు చెప్పేది వింటాను, కానీ నాకు నచ్చినట్టే చేస్తాను" అని ఆమె అసోసియేటెడ్ ప్రెస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నవ్వుతూ చెప్పారు. 1909 ఆగస్టు 21న ఇంగ్లండ్‌లోని హాంప్‌షైర్‌లో జన్మించిన ఎథెల్ క్యాటర్‌హామ్‌ను, ఈ ఏడాది (2025) ఆరంభంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అధికారికంగా ప్రపంచంలోనే జీవించి ఉన్న అత్యంత వృద్ధురాలిగా గుర్తించింది. బ్రెజిల్‌కు చెందిన రికార్డు హోల్డర్ ఇనా కనబరో మరణం తర్వాత ఈ గౌరవం ఆమెకు దక్కింది. ప్రస్తుతం సర్రేలోని ఓ కేర్ హోమ్‌లో నివసిస్తున్న ఆమె, ఓపికగా ఉండటం, మార్పులను స్వీకరించడం, మితంగా జీవించడం తన జీవన విధానమని పేర్కొన్నారు. ఎథెల్ జీవితం ఎన్నో సాహసాలతో, మలుపులతో నిండి ఉంది. కేవలం 18 ఏళ్ల వయసులోనే తన గ్రామాన్ని విడిచిపెట్టి, 1927లో భారతదేశంలో ముగ్గురు పిల్లలకు ఆయాగా పనిచేశారు. ఆ రోజుల్లో ఒక మహిళ ఒంటరిగా ఇంత దూరం ప్రయాణించడం చాలా అరుదు. ఆ తర్వాత ఆమె బ్రిటిష్ ఆర్మీ మేజర్ నార్మన్ క్యాటర్‌హామ్‌ను వివాహం చేసుకుని హాంకాంగ్, జిబ్రాల్టర్‌లలో నివసించారు. అక్కడ స్థానిక పిల్లలకు ఇంగ్లీష్, ఇతర కళలు నేర్పించేందుకు ఒక నర్సరీ కూడా నడిపారు. వీరిద్దరికీ ఇద్దరు కుమార్తెలు జన్మించగా, కాలక్రమేణా వారు మరణించారు. 1976లో భర్త కూడా కన్నుమూశారు. ప్రస్తుతం ఆమెకు ముగ్గురు మనవళ్లు, ఐదుగురు మునిమనవళ్లు ఉన్నారు. రెండు ప్రపంచ యుద్ధాలు, బ్రిటన్‌ను ఏలిన ఆరుగురు రాజులు, 27 మంది ప్రధానమంత్రుల పాలనను ఆమె కళ్లారా చూశారు. చేతిరాత లేఖల కాలం నుంచి నేటి స్మార్ట్‌ఫోన్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగం వరకు జరిగిన సాంకేతిక మార్పులకు ఆమె సజీవ సాక్షి. 111 ఏళ్ల వయసులో కోవిడ్ మహమ్మారిని సైతం ఆమె జయించడం విశేషం. కావాల్సినప్పుడు ప్రశాంతంగా ఉండటం, గందరగోళంలోనూ నిబ్బరంగా వ్యవహరించడం వల్ల ఒత్తిడి తగ్గి ఆయుష్షు పెరుగుతుందని ఆమె నమ్ముతారు. ఈ విషయాన్ని ఆధునిక శాస్త్రవేత్తలు కూడా అంగీకరిస్తున్నారు. దీర్ఘకాలిక ఒత్తిడి గుండె జబ్బులు, మధుమేహం వంటి వ్యాధులకు దారితీస్తుందని 2021లో యేల్ యూనివర్సిటీ అధ్యయనం తేల్చింది. ఎథెల్ జీవిత సందేశం ఒక్కటే... మానసిక ప్రశాంతత, సంతోషమే దీర్ఘాయువుకు అసలైన పునాదులు.

## జూబ్లీహిల్స్ లో ఎగిరేది కాంగ్రెస్ జెండానే



అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ, అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. తొమ్మిదేళ్లలో బీఆర్ఎస్ హైదరాబాద్ మహా నగరాభివృద్ధిని గాలికొదిలేసిందని విమర్శించారు. కొన్ని ఫ్లైఓవర్లు, అండర్ పాస్ లను చూపించి నగరాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేశామంటూ గొప్పలు చెప్పుకున్నారన్నారు.


### బనకచర్లపై వెనక్కి తగ్గిన ఏపీ... టెండర్లు రద్దు

నగరాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే ప్రతిపక్షాలు మాత్రం మాపై దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. తమకు అవకాశమిచ్చిన తెలంగాణ ప్రజల ఆశలు, భావితరాల ఆకాంక్షలే అజెండాగా అత్యంత పారదర్శకతతో కూడిన పాలనను తమ ప్రభుత్వం అందిస్తుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి నిరంతరం పాటు పడుతున్న ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని జూబ్లీహిల్స్ ఓటర్లను కోరారు. ప్రతి పక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. స్థానిక సమస్యలపై అవగాహన ఉండి, నిరంతరం నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం తపించే నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చేతిలో పల్లె రహదారుల సమాచారం

### మొదటి పేజి తరువాయి

సిద్ధంగా ఉండాలని పవన్ కల్యాణ్? ఆదేశించారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పల్లె పండగ 2.0, అడవి తల్లి బాట పనుల పురోగతి, జల్ జీవన్ మిషన్, స్వమిత్వ పథకాలపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల శాఖ, ఇంజినీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నిధులు అందుబాటులో ఉన్నా పనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అటవి తల్లిబాట, జల్ జీవన్ మిషన్ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా తక్షణం ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ప్రతి పనిని నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేసేలా ఈ ప్రణాళికలు ఉండాలన్నారు. ఈ మేరకు యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సాస్కి నిధులకు అనుమతుల స్టేటస్ గురించి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను ఉప ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఈ అంశంపై తక్షణం ఆర్థిక శాఖతో చర్చించాలని పవన్ ఆదేశించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్? మాట్లాడుతూ "రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామీణ రహదారులన్నింటినీ జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టంకు అనుసంధానించే ప్రక్రియను వేగవంతం చేయాలి. మనం ప్రయాణం చేసే మార్గంలో రోడ్డు ఉందా? లేదా? ఉంటే ఎలా ఉంది? అనే వివరాలు ప్రజల చేతిలో అందుబాటులో ఉండే వ్యవస్థను తీసుకురావాలి. అసలు రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎన్ని రహదారులు ఉన్నాయి? అవి ఎలా ఉన్నాయి? అనే వివరాలు కూడా ప్రతి ఒక్కరికీ తెలియాలి. కొత్త రహదారి నిర్మిస్తే అందుకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులోకి రావాలి" అని సూచించారు. "క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకొని, రహదారులను మెరుగుపరచుకునేలా ఈ టెక్నాలజీ ఉండాలి. ఈ విధంగా జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టంను త్వరితగతిన అభివృద్ధి చేయండి. అధునాతన సాంకేతికత సాయంతో అటువంటి వ్యవస్థకు రూపకల్పన చేయండి. 48 గంటల్లో దీనికి సంబంధించి ఒక స్పష్టమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం కావాలి. ఒక వర్కింగ్ గ్రూప్ రూపొందించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందులో పొందుపరచాలి. ఈ అంశంలో ఆర్టీజీఎస్, ఇంజినీరింగ్ విభాగం అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలి. అడవి తల్లి బాటను పైలెట్ ప్రాజెక్ట్?గా ఎంచుకుని ఈ వ్యవస్థకు అనుసంధానించండి. తద్వారా ఎప్పటికప్పుడు గిరిజన గ్రామాల్లో జరుగుతున్న పనుల పరోగతిని పరిశీలించే అవకాశం ఉంటుంది. ఏ పని చేసినా ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలి అన్నదే ప్రభుత్వ ఉద్దేశం" అని పవన్ కల్యాణ్? అన్నారు. అడవి తల్లిబాట పట్ల



అలసత్వం వద్దు: గిరిజన గ్రామాల్లో చేపట్టిన అడవి తల్లిబాట పనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించడం లేదని పవన్ కళ్యాణ్? అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని, పక్కా ప్రణాళికతో అన్నింటినీ అధిగమించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పీఎం జన్మన్ పథకం కింద వచ్చే నిధులతోపాటు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం సాయం మొత్తం కలిపి 1,158 కోట్ల రూపాయలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. మొత్తం 761 గిరిజన గ్రామాలను అనుసంధానిస్తూ 662 రహదారులు నిర్మించాలన్న సంకల్పంతో పనులు ప్రారంభించామని తెలిపారు. అడవి తల్లిబాట పనులను వేగవంతం చేయాలని, ఎక్కడైనా అటవీ శాఖతోగాని, ఇంకా ఏదైనా సమస్యలు ఉంటే వాటిని తక్షణం పరిష్కరించుకునేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయికి వెళ్లి పనుల పురోగతిని పరిశీలించాలన్నారు. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లా, మన్యం జిల్లాల కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ఏదైనా సమస్య ఉంటే దాన్ని తక్షణం పరిష్కరించి పనులు ముందుకు తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని పవన్ సూచించారు. పల్లె పండగ 2.0ని పట్టాలెక్కిద్దాం: పల్లె పండగ 2.0 కోసం సాస్కి నిధులు వినియోగించుకోవడంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు ఆర్థిక శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన నిధులు విడుదలయ్యేలా కృషి చేయాలని పవన్ అన్నారు. తక్షణం పల్లె పండగ 2.0ని పట్టాలెక్కించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రూ.2,123 కోట్ల సాస్కి నిధులతో పల్లెల్లో 4007 కిలోమీటర్ల మేర రహదారులు, గోకులాలు, మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, కమిషనర్లు ఈ ప్రక్రియను పర్యవేక్షించాలని అన్నారు. త్వరలో జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై దృష్టి: పల్లెల్లో ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలన్న ప్రధాని మోదీ ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో జల్ జీవన్ మినష్ పనులు ముందుకు తీసుకువెళ్తున్నామని పవన్ అన్నారు. ప్రస్తుతం చిత్తూరు, ప్రకాశం, పల్నాడు, ఉభయ గోదావరి జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల్లో నాణ్యతా ప్రమాణాలు పక్కాగా అమలు చేయాలని, నీటి నాణ్యత పక్కాగా ఉండాలని సూచించారు. అదే అందరి ప్రథమ బాధ్యత కావాలన్నారు. నవంబర్ మూడో వారం నుంచి జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై దృష్టి సారించాలని నిర్ణయించామన్న పవన్, 17వ తేదీ తర్వాత క్షేత్ర స్థాయిలో పర్యటించి జల్ జీవన్ మిషన్ పనుల్లో పురోగతి, ఇప్పటికే ప్రజలకు అందుబాటులో ఉన్న నీటి సరఫరా వ్యవస్థల వద్ద నీటి నాణ్యతను స్వయంగా పరిశీలన చేస్తానన్నారు. గ్రామీణ ప్రజలకు అందించే మౌలిక వసతుల్లో రోడ్లు, తాగు నీటికే అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. మార్చినాటికి కోటి మందికి స్వమిత్వ యాజమాన్య హక్కు పత్రాలు: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆస్తులకు యాజమాన్య హక్కులు కల్పించే స్వమిత్వ పథకం ద్వారా వచ్చే మార్చి నాటికి రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికి ప్రాపర్టీ కార్డులు అందజేసే విధంగా ముందుకు వెళ్లాలని పవన్ ఆదేశించారు. స్వమిత్వ మొదటి విడత కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే 613 గ్రామాల్లో సర్వే పూర్తి చేసి 5.18 లక్షల మందికి యాజమాన్య పత్రాలు అందించేందుకు సిద్ధం చేసినట్టు అధికారులు తెలిపారు. రెండో విడత మరో 5 వేల 847 గ్రామాల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేసి ఈ నెలాఖరుకి మరో 45.66 లక్షల మందికి వారి యాజమాన్య హక్కు పత్రాలు సిద్ధం చేస్తామన్నారు. డిసెంబర్ నుంచి మూడో విడత ప్రారంభించి మిగిలిన గ్రామాల్లో సర్వే పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు నిర్దేశించామని తెలిపారు. అందుకోసం సర్వే విభాగం గ్రామ సర్వేయర్ల సేవలను పంచాయతీరాజ్ శాఖకు కేటాయించే ఏర్పాటు చేయాలని పవన్ సూచించారు. పంచాయతీరాజ్ శాఖ, సర్వే శాఖతో సమన్వయం చేసుకుంటూ ఈ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్లు స్వమిత్వ సర్వేను నిరంతరం పర్యవేక్షించాలని, క్షేత్ర స్థాయి పర్యటనల్లో భాగంగా స్వమిత్వ పథకం కింద నిర్వహిస్తున్న సర్వేలో ప్రత్యక్షంగా పాల్గొని ప్రజల అభిప్రాయం సేకరిస్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన రీ సర్వే, గత ముఖ్యమంత్రి ఫొటోతో ఉన్న పాసు పుస్తకాల కారణంగా ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారని, కూటమి ప్రభుత్వంలో అలాంటి తప్పులకు తావుండదని పవన్ తెలిపారు. రీ సర్వే తర్వాత ఎవరి భూములు వారికి అప్పగిస్తూ ప్రాపర్టీ కార్డులు ఇస్తామని, రాజ ముద్రతో కూడిన కార్డులు అందిస్తామని పవన్ తెలిపారు. ఈ ప్రాపర్టీ కార్డులు వచ్చిన తర్వాత ఆయా స్థలాలు అమ్ముకునేందుకు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కోసం వినియోగించుకునేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు.

# లాలూ, సోనియాకు కుమారుల భవిష్యత్ గురించే ఆలోచన

### మొదటి పేజి తరువాయి

నిర్వహించిన సభల్లో పాల్గొన్న ఆయన, ఆర్జేడీ, కాంగ్రెస్?పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "మేము గెలిస్తే కొత్త శాఖను ఏర్పాటు చేసి బిహార్?ను వరదలు రాకుండా కాపాడేలా చర్యలు తీసుకుంటాం. అదే లాలూ కుమారుడు గెలిస్తే ఆయన అపహరణ (కిడ్నాప్?) శాఖను తెరుస్తారు. గత 10 ఏళ్లలో మోదీ అనేక రోడ్లు, వంతెనలు, ఇథనాల్?, చక్కెర పరిశ్రమలను తీసుకువచ్చారు. మాకు వచ్చే ఐదేళ్ల అవకాశం ఇస్తే బిహార్?ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మారుస్తాం. మళ్లీ ఆ జంగిల్ రాజ్? పాలనను రాష్ట్రంలో అనుమతించకూడదు. బిహార్?లో తొలి దశ ఎన్నికలు గురువారం ముగిశాయి. ఇందులో లాలూ - రాహుల్? పార్టీ తుడుచుపెట్టుకుపోతుంది. అలాగే జమయీలో కూడా వారు ఖాతా తెరవకూడదు. జిల్లాలోని నాలుగు సీట్లు ఎన్డీఏ అకౌంట్?లో పడాలి. ఇటీవలె లాలూ కుమారుడిని ఎవరో దేశంలో ఏ ముఖ్యమంత్రి మీకు ఇష్టమని అడిగారు. దీనికి బదులిస్తూ ఆయన డీఎంకే అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్? అన్నారు. ఆయన పార్టీ డీఎంకే బిహారీలను బీడీలతో పోల్చింది. వారంతా బిహారీలను అవమానిస్తూనే ఉంటారు. ఇంకా ఆయన పార్టీ సనాతన ధర్మాన్ని వ్యతిరేకించడంతో పాటు రామ మందిర నిర్మాణాన్ని అడ్డుకుంది."

**అమిత్ షా, కేంద్ర హోం మంత్రి**

'లాలూ, సోనియాకు కుమారుల భవిష్యత్? గురించి ఆలోచన'

ప్రతిపక్ష నేతలకు బిహార్ అభివృద్ధిపై ఎలాంటి అజెండా లేదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా శుక్రవారం ఆరోపించారు. ఆర్జేడీ, కాంగ్రెస్? వారి పాలనలో పేద ప్రజల కోసం ఎలాంటి పనులు చేయలేదని విమర్శించారు. లాలూ ప్రసాద్ యాదవ్?, సోనియా గాంధీ వారి కుమారుల భవిష్యత్? గురించి తప్ప బిహార్ అభివృద్ధిపై ఆలోచన చేయరని ఎద్దేవా చేశారు.

**'అప్పటి ప్రధానికి ఉగ్రవాదంపై ప్రతి స్పందించేందుకు కూడా ధైర్యం లేదు'**

"దేశాన్ని సురక్షితంగా ఉంచేందుకు నరేంద్ర మోదీ పనిచేస్తున్నారు. కానీ అంతకముందు మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ, లాలూ ప్రసాద్? ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతిరోజు పాకిస్థాన్?ను నుంచి ఉగ్రవాదులు వచ్చి దాడులు చేసేవారు. అప్పటి ప్రధానికి ఉగ్రవాదంపై ప్రతి స్పందించేందుకు కూడా ధైర్యం లేదు. కానీ మా ప్రభుత్వం ఉరి, పుల్వామా దాడులు జరిగినప్పుడు సర్జికల్?, ఎయిర్ స్ట్రైక్?లు నిర్వహించి హెచ్చరించాం. ఇక మూడో సారి పహల్గాం దాడి జరిగిన 22 రోజుల్లో నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాకిస్థాన్?కు గట్టి కౌంటర్? ఇచ్చింది." అని అమిత్? షా అన్నారు.

# రూ.లక్ష కోట్లకు ఎన్ని సున్నాలు ఉంటాయో కూడా ఆర్జేడీ నేతలకు తెలియదు

### మొదటి పేజి తరువాయి

నీతీశ్‌కుమార్ ప్రభుత్వం పనిచేయకుండా గత సర్కార్ అడ్డుకుందని విమర్శించారు. నరేంద్ర- నీతీశ్? ట్రాక్ రికార్డ్?పై బిహార్ ప్రజలకు నమ్మకం ఉందనే విషయం తొలి దశ ఎన్నికల్లో రికార్డ్ స్థాయిలో ఓటింగ్?తో అర్థమవుతుందని అభిప్రాయపడ్డారు. సీఎం నీతీశ్ కుమార్? నేతృత్వంలోనే బిహార్?లో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. "మోదీ- నీతీశ్? ట్రాక్? రికార్డులపై బిహార్ ప్రజలకు నమ్మకం ఉంది. నేను హామీ ఇచ్చిన పనులన్నీ పూర్తి చేస్తాను. 500 ఏళ్లుగా అన్యాయానికి గురవుతున్న అయోధ్యలో ఈరోజు రామమందిరం నిర్మాణం పూర్తి అయ్యింది. ఆర్టికల్? 370ను రద్దు చేశాం. బిహార్ గడ్డపై నిలబడి పహల్గాం ఉగ్రదాడి కారకులను శిక్షిస్తామని చెప్పాను. ఆ తర్వాత ఆపరేషన్? సిందూర్?తో ఏం జరిగిందో మీ అందరికీ తెలుసు. ఆర్జేడీ అసత్య వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోంది. ఆ పార్టీ హామీలపై కాంగ్రెస్‌కే నమ్మకం లేదు. అందువల్ల ఆర్జేడీ ఎన్నికల ప్రణాళిక గురించి కాంగ్రెస్ మాట్లాడమే లేదు. మీకు తెలుసా? ఈ 11 ఏళ్లలో సైనిక కుటుంబాలకు ఎన్ని డబ్బులు అందాయో అంచనా వేయగలరా? వన్ ర్యాంక్ వన్ పింఛన్ ద్వారా లక్ష కోట్లు ఇచ్చాం. ఆర్జేడీ నేతలకు ఒకటి తర్వాత ఎన్ని సున్నాలు ఉంటాయో కూడా అర్థంకాదు. కానీ కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు రూ.500 కోట్లు మాత్రమే ఇచ్చామని అసత్యాలు చెబుతున్నారు."

నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

'గత 35-40 ఏళ్లలో గెలవని స్థానాలను కాంగ్రెస్?కు కేటాయించింది'

"బిహార్? కాంగ్రెస్? అధ్యక్షుడిని ఆర్జేడీ అవమానించింది. గత 35-40 ఏళ్లలో గెలవని స్థానాలను కాంగ్రెస్?కు కేటాయించింది. పాయింట్ బ్లాంక్‌లో గన్ పెట్టి సీఎం పదవిని లాలు పార్టీ తస్కరించింది. ఇప్పుడు కూడా అనేక స్థానాల్లో కాంగ్రెస్, ఆర్జేడీ పార్టీ పోటీ పడుతున్నాయి. వారి సహచరులు వారే వెన్నుపోటు పొడుస్తున్నారు. అలాంటి వారు మీకు మంచి చేస్తారా? కాంగ్రెస్?, ఆర్జేడీ కేవలం అవమానం, వేధింపులతోనే రాజకీయం చేస్తుంది. కాంగ్రెస్? రాజ కుటుంబం ఛాతి మైయా పూజను డ్రామా అన్నారు. మహా కుంభమేళాను అనవసరమని చెప్పారు. మనం చేసే ప్రతీ పండగలతో వారు ఇబ్బందులకు గురవుతారు. మన విశ్వాసాలను ఈ రాజకుంటుంబీకులు అవమానిస్తూనే ఉంటారు. ఇలాంటి వారికి నవంబర్? 11న జరిగే పోలింగ్?లో మీ ఓటుతో గట్టి బదులు చెప్పాలి. ఇప్పటికే కాంగ్రెస్? ఓటమికి కారణాల కోసం వెతుకులాడుతోంది. అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

# డాలర్ దెబ్బకు ఇండిగో విలవిల... సంస్థ నుంచి సహ వ్యవస్థాపకుడి నిష్క్రమణ!

### మొదటి పేజి తరువాయి

దేశీయ విమానయాన రంగంలో అగ్రగామిగా ఉన్న ఇండిగో ఎయిర్‌లైన్స్ ప్రస్తుతం రెండు కీలక పరిణామాలతో వార్తల్లో నిలుస్తోంది. తాజాగా ప్రకటించిన త్రైమాసిక ఫలితాల్లో కంపెనీ అనూహ్యంగా నష్టాలను చవిచూడగా, అదే సమయంలో సంస్థ సహ వ్యవస్థాపకుడు రాకేశ్ గంగ్వాల్ తన వాటాలను దాదాపుగా పూర్తిగా విక్రయించి వైదొలిగారు. వివరాల్లోకి వెళితే, ఇండిగో కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం 9.3 శాతం పెరిగి రూ. 18,555 కోట్లకు చేరుకున్నప్పటికీ, సంస్థ నికర నష్టాలను ప్రకటించింది. దీనికి ప్రధాన కారణం వ్యాపార నిర్వహణలో లోపం కాదు, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ భారీగా పడిపోవడమే. ఈ కారణంగా కంపెనీ ఏకంగా రూ. 2,892 కోట్ల ఫారెక్స్ నష్టాన్ని చవిచూసింది. ఈ ఫారెక్స్ ప్రభావాన్ని మినహాయిస్తే, ఇండిగో వాస్తవానికి రూ. 103.9 కోట్ల లాభంతోనే కొనసాగుతోంది. మరోవైపు, ఇండిగోను ప్రపంచంలోనే అత్యంత సమర్థవంతమైన, లాభదాయకమైన ఎయిర్‌లైన్స్‌లో ఒకటిగా తీర్చిదిద్దిన సహ వ్యవస్థాపకుడు రాకేశ్ గంగ్వాల్ సంస్థ నుంచి నిశ్శబ్దంగా నిష్క్రమించారు. 2021 డిసెంబరులో 36 శాతంగా ఉన్న ఆయన వాటా, అక్టోబర్ 2025 నాటికి 5 శాతం కంటే దిగువకు పడిపోయింది. ఒక్క 2025లోనే ఆయన రెండు భారీ విక్రయాలు జరిపారు. మే నెలలో రూ. 6,800 కోట్లు, ఆగస్టులో రూ. 7,020 కోట్ల విలువైన వాటాలను అమ్మేశారు. ఈ మొత్తం నిష్క్రమణ ప్రయాణంలో ఆయన రూ. 45,000 కోట్లకు పైగా ఆర్జించినట్లు అంచనా. ప్రస్తుతం ఇండిగో ఒక పరివర్తన దశలో ఉంది. ఒకవైపు కరెన్సీ షాక్‌లు, ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ రన్‌వే మూసివేత వంటి మౌలిక సదుపాయాల సమస్యలను ఎదుర్కొంటోంది. అదే సమయంలో యాజమాన్య నిర్మాణంలోనూ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఈ సవాళ్ల మధ్యే అంతర్జాతీయంగా కార్యకలాపాలను విస్తరించేందుకు సిద్ధమవుతోంది. ఇండిగో 2025 డిసెంబర్ నాటికి సుదూర ప్రయాణాలు చేయగల ఎయిర్‌బస్ విమానాలను ప్రవేశపెట్టనుంది. విదేశీ కరెన్సీలలో ఆదాయం సంపాదించడం ద్వారా ఫారెక్స్ నష్టాలను సహజంగా తగ్గించుకోవాలని (నేచురల్ హెడ్జ్) వ్యూహరచన చేస్తోంది. వ్యవస్థాపకుల మధ్య విభేదాల నీడలు ఇంకా కొనసాగుతున్నప్పటికీ, భవిష్యత్ వృద్ధికి పటిష్టమైన ప్రణాళికలతో ఇండిగో ముందుకు సాగుతోంది.

# ఎన్నికల చోరీల ద్వారా మోదీ ప్రధాని అయ్యారు...

### మొదటి పేజి తరువాయి

ఢిల్లి : నరేంద్ర మోదీ ఎన్నికల చోరీలతో ప్రధానమంత్రి పదవిలోకి వచ్చారంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ వ్యవస్థీకృతంగా ఎన్నికల చోరీలకు పాల్పడుతోందని, ఈ నిజాన్ని దేశ యువత (జెన్ జీ) ముందు ఆధారాలతో సహా ఉంచుతానని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన 'హెచ్-ఫైల్స్' మీడియా సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ, "మా దగ్గర చాలా ఆధారాలున్నాయి. ఈ ప్రక్రియను మేం కొనసాగిస్తాం. నరేంద్ర మోదీ ఎన్నికలను ఎలా దొంగిలించి ప్రధాని అయ్యారో జెన్ జీ యువతకు స్పష్టంగా వివరిస్తాం. బీజేపీ ఎన్నికలను దొంగిలిస్తోంది. ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదు" అని తీవ్రంగా విమర్శించారు. నకిలీ ఓట్లు, ఓటర్ల జాబితాలో నకిలీ ఫొటోలు వంటి అంశాలపై తాను చేసిన ఆరోపణలకు ఎన్నికల సంఘం (ఈసీ) నుంచి ఎలాంటి స్పందన రాలేదని రాహుల్ అన్నారు. బీజేపీ ఈసీని వెనకేసుకొస్తోందని, కానీ తాము చేసిన ఆరోపణలను మాత్రం ఖండించడం లేదని ఆయన పేర్కొన్నారు. తాము చూపుతున్న



ఆధారాలన్నీ ఈసీ నుంచి సేకరించినవే అని తెలిపారు. ఓటర్ల జాబితాలో బ్రెజిల్‌కు చెందిన లారిస్సా నెరీ అనే మహిళ ఫొటోను చేర్చడం ఒక చిన్న ఉదాహరణ మాత్రమేనని రాహుల్ అన్నారు. "అసలు సమస్య నరేంద్ర మోదీ, అమిత్ షా, ఎన్నికల సంఘం కలిసి రాజ్యాంగంపై దాడి చేస్తుండటం. ఒకే వ్యక్తి బహుళ ఓట్లు వేయడం, ఒకే బూత్‌లో ఒక మహిళకు 200 ఫొటోలు ఉండటం వంటివి జరుగుతున్నాయి. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, గుజరాత్‌లలో ఇది జరిగింది. ఇప్పుడు బీహార్‌లోనూ అదే చేయబోతున్నారు" అని రాహుల్ ఆరోపించారు. ఈ ఆరోపణల నేపథ్యంలో బ్రెజిల్ మహిళ లారిస్సా నెరీ కూడా ఒక వీడియో ద్వారా స్పందించారు. "భారత్‌లో ఎన్నికల కోసం ఎవరో నా పాత ఫొటోను వాడుకుంటున్నారు. అది నేను 18-20 ఏళ్ల వయసులో ఉన్నప్పటి ఫొటో. నన్ను భారతీయురాలిగా చూపి ప్రజలను మోసం చేస్తున్నారు" అని ఆమె తన వీడియోలో పేర్కొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** భారత జాతీయ గీతం వందేమాతరం,రచన 150 వ వార్షికోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశం హాలు నందు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆధ్వర్యంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులతో కలిసి సామూహిక వందేమాతరం గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్,సుధీర్, డిప్యూటీ కలెక్టర్ చంద్ర కిరణ్,డి ఆర్ ఓ మంగ్లీ లాల్ , కలెక్టరెట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలు సమస్యలపై ఆదివాసుల సమావేశం



**అక్షర విజేత, అదిలాబాద్ జిల్లా బ్యూరో :** ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని ఆదివాసి భవనంలో శనివారం రోజున అనగా తేదీ 8/11/2025 సమయము సుమారు మధ్యాహ్నం 12 గంటలకు ఆదివాసుల పలు సమస్యలపై , సమావేశం నిర్వహించబడును, కావున ప్రతి ఆదివాసి గ్రామం నుంచి పటేల్‌లు, దేవరీలు, మహాజన్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, విద్యార్థి సంఘ సభ్యులు, తుడుం దెబ్బ ప్రతినిధులు, రాజ్ గోండ్ సేవా సమితి, ఆదివాసీ సేన వంటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు అందరూ ఈ సమావేశంలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని సంఘాల పెద్దలు, నాయకులు సమన్వయం చేస్తున్నారు. లఖంపూర్ రాయి సెంటర్ సార్మేడి,ఆత్రం గంగారాం తెలిపారు.

## ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడు

సేవగుణం లో సాటిలేని నరేంద్రుడు.






**అక్షర విజేత షాద్నగర్ :** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నేనావత్ శంకర్ నాయక్ కి 10000.ఆర్థిక సహాయం. అనునిత్యం ప్రజాసేవ లో ఉంటూ ప్రజాసేవే పరమవాదిగా ముందుకు సాగుతూ ఎవరికీ ఏ ఆపద వచ్చిన వెంటనే స్పందించి కుటుంబ సభ్యుని వలే ముందుండి ఆదుకుంటున్న కంసాన్ పల్లి మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పద్మా నరేందర్ రెడ్డి దంపతులకు హ్యాట్సాఫ్.గత కొన్ని నెలల కిందట రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నేనావత్ శంకర్ నాయక్ కు ఫరూక్ నగర్ మండల మాజీ వైస్ ఎంపీపీ కంసానీ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ పద్మా నరేందర్ రెడ్డి 10000.ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంసాన్పల్లి గ్రామం ఆమ్లెట్ గ్రామపంచాయతీ అయినప్పటికీ గ్రామంలోనే కాకుండా తండా గ్రామ పంచాయతీలో కూడా తను సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఆర్థిక సాయం పొందిన నేనావత్ శంకర్ నాయక్ మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డికి హృదయపూర్వక ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సింగర్ మెలోడీ మురళి ,అజయ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి. మంగులాల్ నాయక్ ,మాజీ వార్డ్ మెంబర్ లవ్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయాల సాదనే లక్ష్యంగా ఉద్యమాలను నిర్మిద్దాం

కొత్తపల్లి శివకుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** అమరవీరుల ఆశయాల సాధనే లక్ష్యంగా ఉద్యమాలను నిర్మిద్దామని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నవంబర్ ఒకటో తేదీ నుండి ఏడో తేదీ వరకు నిర్వహించే అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం రోడ్ లోని కామ్రేడ్ జన్ను విగ్రహం దగ్గర పార్టీ జెండాను ఆవిష్కరించి, పూలమాల వేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ పీడిత ప్రజలపై దోపిడీ, హింసకు, వివక్షతకు, వ్యతిరేకంగా, పీడిత ప్రజల విముక్తి కోసం ఎందరో అమరవీరులు తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేసినారని, వారి ఆశయ సాధన కోసం పునరంకితం అవుదామని అన్నారు.దేశంలో,రాష్ట్రంలో ప్రజలు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని, తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలలోకి వస్తున్నారని అన్నారు. అలా ఉద్యమంలోకి వస్తున్న వారిని విచ్ఛిన్నం చేయడం కోసం కేంద్రంలోని బిజెపి మతోన్మాద ఫాసిస్ట్ ప్రభుత్వం మతం పేరుతో, కులం పేరుతో విడదీస్తున్నారని అన్నారు. పాలకవర్గాల కుట్రలు ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన కోరినారు. పాలక వర్గ కుట్రలు అర్థం చేసుకొని సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్మిద్దాం అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక,పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య, టియుసిఐ జిల్లా అధ్యక్షులు గొడ్డలి నర్సయ్య, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు మారసాని చంద్రకళ,సహాయ కార్యదర్శి సంతోషి మాత, జిల్లా నాయకులు ఐతరాజు పద్మ, కట్ట కల్పన, పార్టీ నాయకులు శేషగిరి, సత్తిరెడ్డి ,మల్లారెడ్డి,బాలస్వామి, జలేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన డీసీఎం వాహనం..

ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలు

డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణం

పోలీసులు డీసీఎం డ్రైవర్ పై కేసు నమోదు




**అక్షర విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. షాద్ నగర్ నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సును వెనుక నుండి వేగంగా దూసుకొచ్చిన ఢీ కొట్టిన డీసీఎం వాహనం.. ఈ ప్రమాదంలో బస్సులోని పలువురు ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించారు. అదృష్టవశాత్తూ పెను ప్రమాదం తప్పింది. శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో షాద్‌నగర్ నుంచి హైదరాబాద్ వైపు బయలుదేరింది. ఆరాంఘర్ చౌరస్తా సమీపానికి చేరుకున్న సమయంలో ట్రాఫిక్ సిగ్నల్ వద్ద.. వెనుకనుంచి అధిక వేగంతో వస్తున్న డీసీఎం వాహనం ఢీకొట్టింది.ఈ నేపథ్యంలో బస్సులో ప్రయాణిస్తున్న వారు ఒక్కసారిగా భయాందోళన చెందారు. కొందరు ప్రయాణికులు కిందపడిపోయి స్వల్ప గాయాలు అయ్యాయి. డ్రైవర్ వెంటనే బస్సును రోడ్డు పక్కకు ఆపి, అందరినీ సురక్షితంగా బయటకు తీసుకువచ్చాడు. కొన్ని కిటికీ గాజులు పగిలిపోయి బస్సుకు నష్టం జరిగింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించారు. బస్సు, డీసీఎం వాహనాన్ని పక్కకు తరలించి ట్రాఫిక్‌ను సవ్యంగా కొనసాగించారు. ప్రారంభ దర్యాప్తులో డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని పోలీసులు నిర్ధారించారు. డీసీఎం డ్రైవర్‌పై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. డ్రైవర్‌ను కస్టడీలోకి తీసుకొని మద్యం సేవించి డ్రైవింగ్ చేశారా అనే కోణంలో కూడా పోలీసులు విచారణ చేస్తున్నారు..ఆర్టీసీ బస్సులో సుమారు 35 మంది ప్రయాణికులు ఉన్నారని పోలీసులు తెలిపారు. వారిలో నలుగురికి స్వల్ప గాయాలు కాగా, మిగతావారు ప్రాణాపాయం నుండి బయటపడ్డారని తెలిపారు. గాయపడినవారిని ఆసుపత్రులకు తరలించి ప్రాథమిక చికిత్స అందించారు

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో ప్రజలతో నేరుగా కలుస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శేశిధర్ రెడ్డి



**అక్షర విజేత మెదక్ :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఎన్నికల సందడి గురువారం నాడు మరింతగా జోరొందింది. బస్తీలు, కాలనీలు, వార్డుల చుట్టూ తిరుగుతూ ప్రజలకు నేరుగా చేరువవుతూ ఇంటింటికీ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల పార్టీ ఆదేశాల మేరకు మెదక్ మాజీ ఎమ్మెల్యే శేశిధర్ రెడ్డి తమ బృందంతో కలిసి బలంగా ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటిని సందర్శిస్తూ, ప్రజలతో ముఖాముఖి మాట్లాడి పార్టీ అభ్యర్థిని గెలిపించాల్సిన అవసరాన్ని వివరించారు. నేతలు మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిదేళ్లలో రాష్ట్రంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పనులు యథార్థంగా ప్రజల జీవితాలను మార్చాయని, అందులో రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలు రైతులకు బలంగా నిలిచాయని చెప్పారు. అలాగే కాళేశ్వరం వంటి ప్రపంచ స్థాయి సాచివాలయ పథకం ద్వారా తెలంగాణ పూర్తి స్థాయిలో సాగునీటి సదుపాయాన్ని పొందిందని గుర్తుచేశారు. విద్య, వైద్యం, రవాణా, రోడ్ల వికాసం, పట్టణాలు మరియు గ్రామాల్లో మౌలిక వసతుల మెరుగుదల వంటి రంగాల్లో రాష్ట్రం ఎన్నో ముందడుగులు వేసిందన్నారు. ప్రచారంలో , పాపన్నపేట సర్పంచుల పోరం మాజీ అధ్యక్షులు జగన్, మాజీ ఎంపిటిసి వెంకటేశం , మాజీ సర్పంచ్ బద్రి మల్లేశం, మాజీ సర్పంచ్ నవీన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ , సామేల్ ,తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పాల్గొన్నారు. వీరు కలిసి జాగ్రత్తగా బూత్ వారీగా ప్రచార ప్రణాళిక రూపొందించి, ప్రతి ఇంటికీ చేరి ప్రజలతో చర్చిస్తూ వారి సమస్యలు ఏమిటో తెలుసుకుంటున్నారు ఈ ప్రచారంలో మహిళలు కూడా చురుకుగా పాల్గొనడం విశేషం. యువత కూడా బృందాలతో కలిసి ఇంటింటికీ తిరిగి మద్దతు కోరుతూ పార్టీలోకి కొత్త ఉత్సాహాన్ని తెస్తున్నారు. బస్తీల ప్రజలు బీఆర్ఎస్ నాయకులను ఆత్మీయంగా ఆహ్వానించడం కనిపించింది. ప్రజలతో మాట్లాడుతుండగా బీఆర్ఎస్ అవతరించినప్పటి నుండి తెలంగాణా ప్రజల జీవన విధానంలో వచ్చిన మార్పు, రాష్ట్రం ఎదుర్కొన్న కష్టాల నుంచి బయటపడి అభివృద్ధి దిశగా సాగిన ప్రయాణం నేతల మాటల్లో పదేపదే వినిపించింది. ఈ ప్రచారం ఇంకా మరిన్ని ప్రాంతాల్లో కొనసాగనుందని నేతలు వెల్లడించారు. పట్టణాలు, బస్తీలు అన్నీ తిరిగి ప్రతి ఓటరుతో వ్యక్తిగతంగా మాట్లాడి పార్టీ అభ్యర్థికి నమ్మకం పెంచే దిశగా కార్యాచరణ మరింత బలపడనున్నట్లు తెలిపారు. ప్రజల ఆదరణ, వారి హస్తదానాలు, మాటలలో కనిపించే నమ్మకం బీఆర్ఎస్ శ్రేణులకు మరింత ఉత్సాహం నింపుతున్నట్లు నేతలు పేర్కొన్నారు

## వీధికుక్కలు దాడులు చేసి, కరుస్తే పురపాలక సంఘ అధికారుల చర్యలేవి





రాయికల్ పట్టణ బిజెపి ధర్నా

**అక్షరవిజేత,రాయికల్ :** రాయికల్ పట్టణంలో వీధి కుక్కలు వీధులలో,రహదారుల వెంబడి ప్రజలను దాడి చేసి కరుస్తున్నాయని, ప్రజలు భయభ్రాంతులతో వణికి పోతున్నారని బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు తెలిపారు. జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలో శు క్రవారం భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పురపాలక సంఘ కార్యాలయం ఎదుట రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. పట్టణంలో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తూ పిల్లలను, వృద్ధులను, మహిళలను, యువకులను దాడి చేస్తూ కరవడంతో వీధిలో నడవాలంటేనే జంకుతున్నారని ఇటీవలే సుమారు 25 మందిని దాడిచేసి కరిచాయని దాడికి గురైనవారు ప్రాణ భయంతో భయపడుతున్నారని, కుక్క కాటుతో రేబిస్ వ్యాధిసోకి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారని రాయికల్ బిజెపి ఆవేదన వ్యక్తం చేసింది. వీధి కుక్కల సమస్యపై మున్సిపల్ అధికారులకు పట్టణ ప్రజలు,యువ సంఘాలు వినతులు సమర్పించిన స్పందన కరువై తక్షణ చర్యలు తీసుకోలేదని భారతీయ జనతా పార్టీ రాయికల్ శాఖ ఆరోపించింది. పట్టణంలో వివిధ వార్డులలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఇకనైనా వీధి కుక్కల సమస్యపై తక్షణమే పరిష్కారం చేయాలని ధర్నాలో బిజెపి డిమాండ్ చేసింది. రహదారిపై బిజెపి ధర్నాతో ప్రజల రాకపోకలు,రవాణా స్తంభించడంతో సమాచారం అందుకున్న రాయికల్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సి.హెచ్.సుధీర్ రావు ధర్నావద్దకు చేరుకొని బిజెపిపార్టీ శ్రేణులతో మాట్లాడి, మున్సిపల్ కమిషనర్ కు సమస్యపై వినతిపత్రం అందివ్వాలని సూచిస్తూ, పురపాలక కమిషనర్ టి.మనోహర్ గౌడ్ తో ఎస్సై సమస్యను పరిష్కరించాలని తెలిపి, ధర్నాను ఎస్సై సుధీర్ రావు విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ అధ్యక్షుడు కురుమ మల్లారెడ్డి, కార్యదర్శి కూనారపు భూమేష్, బన్న సంజీవ్, ఉపాధ్యక్షులు ఎల్లాగౌడ్, అల్లెనర్సయ్య, భాజపా నాయకులు కల్లెడ ధర్మపురి, సామలసతీష్, బోదుగంశ్రీకాంత్, దాసరిరవి, అందెశంకర్, బూర్ల గోపి, శ్రీగద్దె సుమన్, మచ శంకర్,మచ్చ గంగరాజమం,మామిడాల రాజేష్, గంగాధర్ నరసయ్య, పరంకుశం వెంకటాద్రి, తాటిపాముల రాజశేఖర్, సాయికుమార్,ఐటీ సెల్ కన్వీనర్ కటకం కిషోర్, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## పెద్దమారూర్ గ్రామ పంచాయతీ నీ సందర్శించిన



ఎంపీడీవో సుర్ణ అదర్స్ గౌడ్ .




**అక్షర విజేత,చిన్నంబావి :** చిన్నంబావి మండల పరిధిలో నీ పెద్దమారూర్ గ్రామాన్ని ఎంపీడీవో సూర్ణ ఆదర్శ్ గౌడ్ శుక్రవారం సందర్శించి పనులను పరిశీలించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి ఉపాధి హామీ పథకం కింద ఉన్న రికార్డులను, గ్రామ పంచాయతీ రికార్డులను, తనిఖీ చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేస్తున్న వాచర్ల ను అడిగి తెలుసుకున్నారు. తదుపరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి వైద్య సిబ్బందిని ప్రజల ఆరోగ్య సేవలపై ఆరా తీశారు. గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు. అలాగే అక్కడినుండి అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలతో బాలింతలతో స్నేహ పూర్వకంగా మాట్లాడి వారికి అందిస్తున్న పోషకాహార ఆహారాన్ని పరిశీలించారు. ఆహార నాణ్యత హాజరు వివరాలు రికార్డులు తనిఖీ చేసి పిల్లల ఆరోగ్యం పరిశుభ్రత పట్ల మరింత శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. అదే విధంగా ప్రాథమిక పాఠశాలను సందర్శించి తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులు బోర్డుపై పాఠాలు చదువుతున్న విధానాన్ని గమనించి, వారి ఉత్సాహాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధ్యాయులను విద్యా ప్రమాణాలను మెరుగుపరచేందుకు మరింత కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల హాజరు, పాఠశాల శుభ్రత, బోధన విధానాలను, గ్రామీణ ప్రాంతాల్లోనూ నాణ్యమైన విద్య అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. తరువాత నర్సరీని పరిశీలించిన, మొక్కల పెంపకం, సంరక్షణ పరిస్థితులను గమనించారు. మొక్కలకు సమయానికి నీరు అందించాలని రోడ్ సైడ్ నాటిన మొక్కలు చనిపోయిన మొక్కల స్థానంలో రీప్లేస్‌మెంట్ ప్లాంటేషన్ చేయాలని క్షేత్ర సహాయకులకు ఆదేశించారు. 2025%-%26 సంవత్సరానికి సంబంధించిన అవెన్యూ మరియు కమ్యూనిటీ ప్లాంటేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోతో పాటు ఎంపీఓ రామస్వామి, గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.శ్రీనివాసులు, ఉపాధి హామీ సిబ్బంది ఎస్. శ్రీనివాసులు, ఆశ వర్కర్లు మాధవి, శోభారాణి, సుజాత, మల్టీపర్పస్ వర్కర్స్, శ్రీనివాసులు, పద్మ, రాజేశ్వరి, వన సేవకురాలు కాంతమ్మ, స్వప్న, అంజలమ్మ, సీతా మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నవ వధువుకు పుస్తెమట్టెలు అందజేత

ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే వ్యక్తి

బిఆర్ యస్ పార్టీ సినియర్ నాయకులు తుమ్మల కనకయ్య ముదిరాజ్



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామానికి చెందిన వడ్ల సత్యనారాయణ సరిత దంపతుల కూతురు రాణి వివాహానికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య ముదిరాజ్ శుక్రవారం రోజు పుస్తెమట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నిరుపేదలకు ఎల్లవేళలా అండగా ఉంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పుట్ట కిష్టయ్య గుర్రాల స్వామి, పందేమైనా కుమార్,పుట్ట మహిపాల్,పుట్ట కిష్టయ్య,నరేష్ ఆంజనేయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం గీతాలాపనలో పాల్గొన్న బిజెపి నాయకులు




**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట్ లో వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పెద్ద శంకరంపేట్ లోని సంస్కార్ విద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన వందేమాతరం గీతాలాపనలో పేట మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు. విద్యార్థులతో పాటు సామూహికంగా కలిసి జాతీయ జెండాను చేత పట్టుకొని వందేమాతరం గీతాలాపన చేశారు.. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి నాయకులు.. కోణం విట్టల్.. పేట మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ.. బీజేవైఎం మండల అధ్యక్షుడు బొగుడాల కృష్ణ.. నాయకులు భూషణం, సురేష్ ,అనిల్ ,సాయి కుమార్ .. సంస్కార్ విద్యాలయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ గుడ్డి ప్రభుత్వం కళ్ళు తెరవాలి

**ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ ఇవ్వాలని**

**అంబేద్కర్ కి వినతి.**

**విద్యార్థి సంఘాలు.**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** కాంగ్రెస్ గుడ్డి ప్రభుత్వమని విద్యార్థుల గోస చూడాలని ఏఐఎస్ఎఫ్, బీసీ విద్యార్థి సంఘం, పి డి ఎస్ యు, టి ఆర్ ఎస్ వి,ఎం ఎస్ ఎఫ్, బి ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా వచ్చి గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరవాలని అక్కడ కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపి అనంతరం అంబేద్కర్ కు వినతి పత్రం అందించారు. పలు విద్యార్థి సంఘాల నాయకులు రమేష్, అరవింద్, గణేష్, హేమంత్ , పరశురాములు, లక్ష్మణ్, నరేష్ లు మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లు గత ఐదు ఆరు సంవత్సరాలుగా రాక ప్రైవేటు కళాశాలలు మూత వేయడంతో విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ఈ యొక్క రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని మరిచి విద్యార్థులకు చెల్లించవలసిన ఆర్టిఎఫ్ ఎం టి ఎఫ్ విడుదల చేయకుండా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుకు దూరమయ్యే విధంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని వారు దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉండే 8300 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించి విద్యా వ్యవస్థను గాడిలో పెట్టకపోతే విద్యార్థులందరూ రానున్న కాలంలో రోడ్లమీదకు వచ్చి ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తారని హెచ్చరించారు. ఈ కళ్ళుండి చూడలేని కబోది ప్రభుత్వం ఓట్ల కోసం సీట్ల కోసం పాకులాడుతుందే కానీ దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే విద్యారంగాన్ని విస్మరిస్తున్నారని దీనికి కారణమైన ప్రజాప్రతినిధులను రోడ్లమీద తిరగనియ్యరని తక్షణమే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని లేని పక్షాన పోరాటాలు ఉధృతమైతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు నరేష్, వంశీ, గోపాలకృష్ణ, సూర్యవంశం గిరి, అరవింద్, బన్నీ,దినేష్, ప్రదీప్ కుమార్, రాజు వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# 50 శాతం రిజర్వేషన్లతో లోకల్ ఫైట్

**వచ్చే నెలలోనే ముహూర్తం.**

**బివచ్చే నెలలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నది.**

**ఇందుకనుగుణంగా కసరత్తును వేగవంతం చేసింది.**

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** ఇందులో భాగంగానే ఈ నెల 12న కేబినెట్సమావేశం ఏర్పాటు చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో హైకోర్టు సూచించిన విధంగా 50 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని మంత్రివర్గ భేటీలో అధికారికంగా నిర్ణయం తీసుకోనున్నట్టు సమాచారం. రిజర్వేషన్లు 50 శాతానికి మించొద్దని ఇప్పటికే హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. దీనిని సవాల్ చేస్తూ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లినా లాభం లేకుండా పోయింది. హైకోర్టులోనే తేల్చుకోవాలని సర్వోన్నత న్యాయస్థానం చెప్పడంతో ప్రభుత్వానికి మరో మార్గం లేకుండా పోయింది. దీంతో 50 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించాల్సిన అనివార్య పరిస్థితి నెలకొన్నది.బి

**ఎన్నికల సంఘంపై పిటిషన్**

రిజర్వేషన్ల విషయంలో న్యాయస్థానం ఆదేశాలను రాష్ట్ర ఎన్నికల సంఘం పాటించడం లేదంటూ హైకోర్టులో పిటిషన్దాఖలైంది. కానీ, అంతకు ముందే ప్రభుత్వానికి ఎన్నికల సంఘం లేఖ రాసింది. కోర్టు సూచించిన విధంగా తమకు రిజర్వేషన్ల జాబితా అందించాలని అందులో పేర్కొంది. కానీ, ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. దీంతో సర్కారు డెసిషన్ కోసం ఎన్నికల కమిషన్ ఎదురు చూస్తున్నది.

**నెలాఖరులోగా ఎన్నికల షెడ్యూల్..!**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ ముగియగానే 12న కేబినెట్సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పాత విధానంలో (50 శాతం రిజర్వేషన్లతో) ఎన్నికలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకోబోతున్నదని అధికార వర్గాల ద్వారా తెలిసింది. కేబినెట్తీర్మానం అనంతరం పంచాయతీరాజ్ శాఖ రిజర్వేషన్లను మరోసారి కలెక్టర్ ద్వారా ఖరారు చేయనున్నది. అనంతరం ఆ జాబితా ఎన్నికల సంఘానికి అందిస్తారు. ఈ ప్రక్రియ వీలైనంత త్వరగా పూర్తి చేసి ఈ నెలాఖరులోగా ఎలక్షన్ షెడ్యూల్ విడుదలయ్యేలా కసరత్తు జరుగుతున్నది. ఎన్నికలు నిర్వహించేందుకు ఇప్పటికే ఎలక్షన్ కమిషన్ సిద్ధంగా ఉన్నందునా.. రిజర్వేషన్లు ఖరారు చేస్తే వెంటనే



షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది. దీంతో వచ్చే నెలలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ఎన్నికలు జరుగుతాయని ప్రభుత్వం ప్రాథమికంగా అంచనాకు వచ్చింది. ఇంకా స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యం చేయడం సరికాదనే ఉద్దేశంతో ఉన్నట్టు సమాచారం. పార్టీ కేడర్ నుంచి ఒత్తిడి, కేంద్రం నుంచి నిధులు ఇలా అనేక విషయాలతో ఎన్నికలు ముడిపడి ఉన్నాయని మెజార్టీ మంత్రులు, ముఖ్యనాయకులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే నేడు జరగాల్సిన కేబినెట్ భేటీని 12వ తేదీకి వాయిదా వేసినట్టు సమాచారం. చట్టప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యం కాకుంటే పార్టీ పరంగా అమలు చేస్తామని ఇప్పటికే కాంగ్రెస్ ప్రకటించింది.

# దెబ్బతిన్న నాగపూర్ రోడ్డుకు మరమ్మత్తులు చేయించిన ఇందిరమ్మ కమిటీ మెంబర్, కాంగ్రెస్ నాయకులు దొడ్డి చెన్నకేశవులు









**వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి సహకారంతో**

**ఉమ్మడి గోపాల్పేట్ మండల ఇన్చార్జి సత్యశీల రెడ్డి**

**రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాడల**

**పర్వతాలు ఆధ్వర్యంలో**

**అక్షర విజేత గోపాల్పేట్, రేవల్లి :** వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని నాగపూర్ నుండి రేవల్లి మండల కేంద్రానికి వెళ్లే రోడ్డు గత కొన్ని రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు భారీ వరదలకు రోడ్డు అంతా పలుచోట్ల గుంతలు పడి దెబ్బతిన్నాయి. దీంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురు కావడంతో నాగపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేశవులు అలాగే వారి టీం తో కలిసి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి సహకారంతో ఉమ్మడి గోపాల్పేట్ మండలాల ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి అలాగే రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు చొరవతో తక్షణమే గుణాలు ఏర్పాటు చేసి ఎక్కడెక్కడ ఇబ్బందికరంగా ఉందో అక్కడ అమర్చి రోడ్డును యధావిధిగా తాత్కాలిక మరమ్మత్తులు చేయించడం జరిగింది అదేవిధంగా పంట పొలాలకు వెళ్లే లోడే పర్వతాలు పొలం దగ్గర ఉన్న రహదారికి అలాగే రోడ్లకు గుణలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సామూహికంగా వందేమాతర గీతాలాపన

















**స్వాతంత్రోద్యమంలో వందేమాతర గీతం ఒక మహా ఉద్యమం.**

**పౌరులను ఏకతాటిపై నడిపిన గీతం.**

**నేటి బాలలే రేపటి పౌరులు.**

**దేశ ఐకమత్యాన్ని, ఔన్నత్యాన్ని చాటాలి.**

**సూర్యాపేట జిల్లా**

**నరసింహ ఐపిఎస్, ఎస్పి**







**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** 150 వసంతాల వందేమాతర ఉత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో 2000 మంది పౌరులు, విద్యార్థులు, పోలీసు సిబ్బందితో నిర్వహించిన భారీ ర్యాలీలో జిల్లా ఎస్పీ నర్సింహా ఐపిఎస్ పాల్గొని మాట్లాడారు. వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని స్థానిక 60 ఫీట్ రోడ్డు నుండి వాణిజ్య భవన్ సెంటర్ వరకు వందేమాతరం నినాదాలు భారత్ మాతాకీ జై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారతదేశం యొక్క స్థితిగతులను భారతదేశంలో ఉన్న పరిస్థితులను ప్రజల యొక్క అభిమతాన్ని తెలియపరుస్తూ బంకించంద్ర చటర్జీ ఈ వందేమాతర గీతాన్ని రచించారు నేటికీ 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జిల్లా కేంద్రంలో ఘనంగా వ్యాధి నిర్వహించడం జరిగింది అన్నారు. వందేమాతర గీతం భారతదేశానికి స్వతంత్రం రాకముందు ప్రతి పల్లెలో ప్రతి పట్టణంలో కులమతాలకు అతీతంగా ప్రజలను చైతన్య పరిచి ముందుకు తీసుకువచ్చి ఐక్యతతో భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించడంలో ముఖ్య భూమిక పోషించిందని వందేమాతరం యొక్క గొప్పతనం ఈ పాట వలన ఎందరో త్యాగధనులు దేశం కోసం పోరాడిన గొప్ప చరిత్ర ఈ పాటకు ఉందని తెలియజేశారు సూర్యాపేట పట్టణంలో వివిధ పాఠశాల విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ ర్యాలీగా పాల్గొని వాణిజ్య భవన్ సెంటర్లో జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి జనార్దన్ రెడ్డి, డిఎస్పి ప్రసన్నకుమార్, నరసింహ చారి, సిఐ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్ ఐ లు మరియు పోలీసు సిబ్బంది, పట్టణ ప్రముఖులు,వందేమాతరం గీతాలాపన కమిటీ సభ్యులు నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీధర్ కుమార్, తోట శ్యామ్ ప్రసాద్, ప్రసన్న, దశరథ, సృజన కుమార్ ఉపేందర్ వెంకట్ రెడ్డి, హైమవతి, శ్రీదేవి, నరసింహ మరియు వివిధ నారాయణ ఒలంపియాడ్ స్కూల్ రమణారెడ్డి ఏ జి ఎం రమేష్ రెడ్డి ఏ జి ఎం రమేష్ రెడ్డి ప్రిన్సిపల్ పుష్పలత వాయిస్ ప్రిన్సిపల్ శ్వేత సృజన స్కూల్ ఎం శ్రీనివాస్ రావు ఎం రవికుమార్ వివేకవాణి స్కూల్ ప్రిన్సిపల్ కోడిమల్ల సంతోష్ శర్మ స్వప్న గోపి కాకతీయ హై స్కూల్ ప్రిన్సిపల్ రమేష్ వాయిస్ ప్రిన్సిపల్ శ్రీధర్ రెడ్డి సైదులు వీరభద్ర రమాదేవి కృష్ణవేణి స్కూల్ ప్రిన్సిపల్ పి హరి కవిత శ్రీను వీరన్న వేణ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయం

**టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు**



**అక్షర విజేత గజ్వేల్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమని టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు అన్నారు,జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా శుక్రవారం యూసుఫ్ గూడ లోని ఎస్ బి హెచ్ కాలని,శ్రీకృషదేవరాయ నగర్ పల్లవి అపార్ట్మెంట్ వాల్మీకి దేవాలయం వివిధ బూత్ నెంబర్ 288 లో తెలంగాణ రాష్ట్ర అదికార ప్రతినిది బండారు శ్రీకాంత్ రావు, కప్పర భాను ప్రకాశ్ రావు గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించి పేదల సంక్షేమం కోసం పని చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా కప్పర భాను ప్రకాష్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ మాయమాటలు జూబ్లిహిల్స్ ప్రజలు నమ్మే పరిస్తితి లేక కాంగ్రెస్ పై విషప్రచారాలు చేస్తున బి అర్ ఎస్ ను తమ నియోజగవర్గం నుండి తరిమి వేసేందుకు జూబ్లిహిల్స్ ప్రజలు ఎన్నికల డేట్ కోసం ఎదురుచూస్తున్నారు అని వారు తెలిపారు.అనంతరం మంత్రి శ్రీదర్ బాబు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ లతో కలసి ప్రచారం లో పాల్గొన్నారు.

# వందేమాతర గీతాన్ని

**సమైక్యంగా ఆలపించడం ఎంతో గర్వకారణం.**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరి పోసిన వందేమాతర గీతాన్ని 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సమైక్యంగా ఆలపించడం ఎంతో గర్వకారణంగా ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.బంకించంద్ర ఛటర్జీ వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా అధికారులు, ఐ.డి. ఒ.సి సిబ్బందితో కలిసి సామూహికంగా వందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఉద్యమకారులకు వందేమాతర గీతం ఒక స్ఫూర్తిని ఇచ్చిందని గుర్తు చేశారు. 150 సంవత్సరాలుగా మన సమిష్టి జీవనంలో అంతర్భాగంగా ఉన్న ఈ గీతం భావి తరానికి సైతం స్ఫూర్తిగా నిలుస్తుందని కొనియాడారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, జిల్లా అధికారులు, ఐ.డి. ఒ.సి సిబ్బంది గీతాలాపన చేశారు.

# ఎస్సీ బాలుర హాస్టల్లో శుక్రవారం "ఫ్రైడే -డ్రైడే "కార్యక్రమంలో వందేమాతరం గీతాలోపన

**ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి**



**అక్షర విజేత,చిన్నంబావి :** చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామంలో ఉన్న ఎస్సీ బాలుర హాస్టల్లో శుక్రవారం "ఫ్రైడే -డ్రైడే "కార్యక్రమంలో వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఉదయం ప్రేయర్లో వందేమాతరం గేయాన్ని హాస్టల్ విద్యార్థులు, వర్కర్స్ తో కలసి ఆలపించారు. స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయులలో స్ఫూర్తిని నింపిన ఆ గేయాన్ని మరోసారి జ్ఞాపకం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బెంగాలి రచయిత బంకిమ్ చంద్ర చటో పాధ్యాయ అనే రచయిత తాను రాసిన ఆనందమటం అనే నవల నుంచి ఈ గీతం వెలుగులోకి వచ్చింది. ఈ గీతం రాసింది వాస్తవంగా 1870లో అయినా,1882 లో వెలుగులోకి వచ్చింది. ఈ గీతానికి సంగీతం సమకూర్చి రవీంద్రనాథ్ ఠాగూర్ మొదటిసారి 1896లో పాడి వినిపించారు. ఈ గీతం భారత స్వాతంత్ర ఉద్యమంలో ముఖ్యమైన నినాదంగా మారి దేశ ప్రజలను ఊర్రుతలూ గించిందింది అని ఆయన అన్నారు. అనంతరం హాస్టల్ లోపల, పరిసరాలన్నీ విద్యార్థులు, గ్రామస్తులతో కలసి పరిశీలించారు. హాస్టల్ అంతా పరిశుభ్రంగా ఉండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టల్ ప్రతిరోజు శుభ్రంగా పెట్టుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను అందరికి అర్థం అయ్యే సులభ శైలిలో వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి తో పాటు, విద్యార్థులు, వర్కర్ నరేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన ముత్యాల మహేందర్





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని 17వ వార్డులో గత కొన్ని రోజులుగా డ్రైనేజీ నిండి రోడ్డుపై పారుతున్న మురుగునీటి వల్ల కాలనీ వాసులకు పెద్ద సమస్యగా మారింది. బిజెపి పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల మహేందర్ ఈ సమస్యను మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మున్సిపల్ సిబ్బంది సహకారంతో డ్రైనేజీ మరమ్మతులు ముత్యాల మహేందర్ దగ్గర ఉండి మరి చేయించారు. నెల రోజులకు పైగా ఉన్న సమస్యను పరిష్కరించినందుకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ హైదరాబాద్ అమృతుల్య టీ హొటల్ ప్రారంభోత్సవం

**ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు శెనగాని రాంబాబు గౌడ్**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** పట్టణంలోని ఎస్ వి ఇంజనీరింగ్ కాలేజీ సమీపంలో శ్రీ హైదరాబాద్ అమృతుల్య టీ, స్నాక్స్ హొటల్ ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ నాయకులు సామాజిక సేవా తత్పరులు శెనగాని రాంబాబు గౌడ్ హాజరై హొటల్ ని ప్రారంభించి మాట్లాడుతూ హైదరాబాద్ తరహాలో వివిధ పెద్ద నగరాలకు దీటుగా సూర్యాపేట పట్టణం అభివృద్ధి చెందుతుందని హైదరాబాద్ సిటీ తరహాలోనే సూర్యాపేటలో కూడా ప్రసిద్ధి బెల్లం చాయ్ బ్రాండ్ శ్రీ హైదరాబాద్ అమృతుల్య టీ, స్టాల్ స్నాక్స్, నాణ్యమైన పదార్థాలను కష్టమర్లకు అందించి వారి మన్ననలు పొందాలని తెలియజేశారు. ఈ సందర్భంగా షాప్ నిర్వాహకుని అభినందించారు. ఈ కార్యక్రమంలో షేక్ సయ్యద్, ముజీబ్ మౌలానా, గాలిబ్ మౌలానా, చోటు, ఎలుగూరి రవి, గోలి రాంరెడ్డి, గని, మనీ, అశోక్, చందు, నాని తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ బ్రిడ్జ్ శాశ్వత చెక్‌పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మక్తల్ సీఐ రామ్ లాల్



**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండలంలోని గుడెబాల్లూరు గ్రామ కృష్ణ నది బ్రిడ్జ్ శాశ్వత చెక్‌పోస్ట్ ను మక్తల్ సీఐ రామ్‌లాల్ ఆకస్మికంగా తనిఖీ చేసి సిఐ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేసి, డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు, హెల్మెట్ వినియోగం, వాహనాలలో తనిఖీలో నిబంధనలు పాటించడం వంటి అంశాలను పరిశీలించారు అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి తనిఖీలు చేపట్టారు. ప్రజల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, నేర నియంత్రణ దృష్ట్యా ఇలాంటి తనిఖీలు నిరంతరంగా కొనసాగనున్నాయని అలాగే కర్ణాటక రాష్ట్రంలో నుండి జిల్లాలోకి అనుమానాస్పదంగా ఎలాంటి వస్తువులు తరలించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ రాంలాల్ తెలిపారు ప్రజలు ట్రాఫిక్ నియమాలు, చట్టాలను కచ్చితంగా పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు చేపడుతున్న ఈ చర్యలకు సహకరించాలని తెలిపారు

# ఆడబిడ్డకు పుస్తెమట్టెలు అందజేత

### బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య ముదిరాజ్



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన కనకవ్వ నర్సింలు దంపతుల కూతురు కళ్యాణి వివాహానికి శివార్ వెంకటాపూర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య ముదిరాజ్ పుస్తె మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా తుమ్మల కనకయ్య మాట్లాడుతూ ఎన్ని ఆస్తులు డబ్బులు సంపాదించిన కలగని సంతోషం నిరుపేద కుటుంబాలకు సాయం చేయడంలో ఎంతో సంతోషం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పుట్ట కిష్టయ్య గుర్రాల స్వామి, పందేమైనా కుమార్,పుట్ట మహిపాల్,పుట్ట కిష్టయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సామూహిక వందేమాతరం గీతాలాపన లో పాల్గొన్న

### ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. శ్రీజ







**అక్షర విజేత ఖమ్మం:-** శుక్రవారం వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయులకు స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్ళు పూర్తయ్యాయని తెలిపారు. వందేమాతరం గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండి, భారతదేశం ఒకటే అని గర్వంగా చెబుతుందని అన్నారు. ఈ గీతం మన దేశ ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ ఈ భావనను మనసులో నిలుపుకోవాలని తెలిపారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్నట్లు ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "వందే మాతరం"

### పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం.







**అక్షర విజేత ఖమ్మం:-** జాతీయ గీతం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా"వందే మాతరం" జాతీయ గేయాన్ని సామూహికంగా ఆలపించే కార్యక్రమం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పర్యవేక్షణలో ఖమ్మం పోలీస్ హెడ్ క్వాటర్స్ పరేడ్ గ్రౌండ్స్, అన్ని పోలీస్ స్టేషన్లలో ఘనంగా నిర్వహించారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలు 2025 నవంబర్ 7 నుంచి 2026 నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయని పోలీస్ అధికారులు తెలిపారు.

# మృతుల కుటుంబాలకు రూ.కోటి ఇవ్వాలి

### ధర్నా చేసిన వారిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

### రోడ్డు విస్తరణ వేగవంతం చేయాలి

### ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కవితక్క వెల్లడి



**అక్షర విజేత,చేవెళ్ల :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ వద్ద టిప్పర్ %-% ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.కోటి పరిహారం ఇవ్వాలని జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో పీఎంఆర్ మెడికల్ కళాశాలలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. ప్రమాదం ఏ విధంగా జరిగింది.ఎక్కడికి వెళ్తున్నారు.వారి కుటుంబ స్థితిగతులు, అందుతున్న చికిత్సపై వాకబు చేశారు. అనంతరం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.చేవెళ్ల బస్సు రోడ్డు ప్రమాదం జరిగి 19 మంది మృత్యువాత పడడం, 30మందికి పైగా గాయాలు కావడం ఎంతో విచారకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదంలో మృతిచెందిన, గాయపడ్డ వారంతా నిరుపేదలేనన్నారు. గాయపడ్డ వారికి మరో ఆరు నెలలు చికిత్సలు, విశ్రాంతి అవసరం. వీరికి ఒక్కొక్కరికి రూ. 10 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ప్రమాదానికి ప్రాథమిక బాధ్యత వహించాలన్నారు. ఎన్ హెచ్ 163 లో నిర్మాణ లోపాలు ఉన్నాయన్నారు. ఈ రోడ్డు రెండు వైపులా కుంగిపోయింది. దీనివల్ల వాహనచోదకులు రోడ్డు మధ్యలో నుంచి ప్రయాణించేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్ %-% బీజాపూర్ జాతీయ రహదారి (హైదరాబాద్,బీజపూర్ నేషనల్ హైవే) విస్తరణకు నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నాయన్నారు. ఎన్జిటిలో మర్రి వృక్షాలను పరిరక్షించాలని పర్యావరణ ప్రేమికులు కేసు వేశారు. ఈ కేసును ఉపసంహరింపజేయడంలో ఇన్నాళ్లు గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు అలసత్వం వహించాయన్నారు. హెచ్ 163 విస్తరణను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. ఈ రోడ్డు రెండు వైపులా కుంగిపోయింది. దీనివల్ల వాహనచోదకులు రోడ్డు మధ్యలో నుంచి ప్రయాణించేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్ %-% బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణకు నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నాయన్నారు. ఎన్జిటిలో మర్రి వృక్షాలను పరిరక్షించాలని పర్యావరణ ప్రేమికులు కేసు వేశారు. ఈ కేసును ఉపసంహరింపజేయడంలో ఇన్నాళ్లు గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు అలసత్వం వహించాయన్నారు. హెచ్ 163 విస్తరణను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు .రోడ్డు ప్రమాద బాధితులు ప్రజలు రోడ్డు విస్తరణ చేపట్టాలని తాండూరు లో ధర్నా చేశారు. వీరి బాధను ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. కానీ ధర్నా చేసిన 30మందిపై కేసులు నమోదు చేయడం పట్ల ఆమె మండిపడ్డారు. నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం ఆమె బస్సు ప్రమాద సంఘటనా స్థలం కు వెళ్లి పరిశీలించారు.ఈ సందర్శనలో గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, ముస్లిం మైనార్టీ సెల్ జాగృతి రాష్ట్ర అధ్యక్షులు ముస్తఫా తదితరులు ఉన్నారు.

# రంగారెడ్డి జిల్లా చేవెళ్ల

### వార్డు నెంబర్ గెలవని నీవు ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి గురించి మాట్లాడతావా

### ఈ బీజపూర్ రోడ్డు తెచ్చిందే చేవెళ్ల ఎంపీ

### నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు కార్తీక్ రెడ్డి

### పట్లోళ్లకు రాజకీయ సమాధి తప్పదు



**అక్షర విజేత :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల అభివృద్ధిని విస్మరించిన పట్లోళ్ల కుటుంబానికి రాజకీయ సమాధి తప్పదని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం అన్నారు. బిజెపి నాయకులు కలిసి చేవెళ్లలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ఏకవచనంతో బీఆర్ఎస్ నేత కార్తీక్ రెడ్డి సంభోదించడం పట్ల మండిపడ్డారు.జాతీయ రహదారి నిర్మాణం పై ఎంపీ కెవిఆర్ మాటలను వక్రీకరించడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. వార్డు మెంబెర్ సైతం కానీ కార్తీక్ రెడ్డి, ఎంపీ కేవీఆర్ ను విమర్శించే అర్హత లేదన్నారు. దశాబ్దాల కాలంగా చేవెళ్లను మీ కుటుంబం పరిపాలించిందని, కానీ అభివృద్ధి మాత్రం చేయలేదని కె.ఎస్.రత్నం అన్నారు. నేటికీ మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు లేవని, ప్రాణహిత చేవెళ్ల ఏమైందంటూ ప్రశ్నించారు.ప్రాజెక్టు మొబిలైజేషన్ పేరుతో రూ. 800 కోట్లు దిగమింగారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేసిన మీరు చేసిన అభివృద్ధి శూన్యమని చెప్పారు. పరిగి ఎమ్మెల్యే టీఆర్ఆర్ కు సిగ్గు లేదని, ఇప్పటివరకు చేసిందేమీ లేదన్నారు. పూడూరులో నేవీ రాడార్, హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి నిర్మాణానికి రూ. వేలకోట్లు మంజూరు చేశారు. ఎంపీ కొండా ఈ విశ్వేశ్వర్ రెడ్డి మంజూరు చేయించారని వెల్లడించారు.ఎమ్మెల్యే కాలే యాదయ్య ట్రిపుల్ వన్ జీవో ఎత్తివేయిస్తానని, చేవెళ్ల అభివృద్ధి చేయిస్తా అంటూ పార్టీలు మారారన్నారు. మరి జీవో ఎత్తి వేయించాడా, చేవెళ్ల అభివృద్ధి చేశారా అని ప్రశ్నించారు. అభివృద్ధికి కట్టుబడి ఉన్న ఎంపీ కెవిఆర్ ను విమర్శిస్తే సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో, చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి యువ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆంజనేయులు గౌడ్, జై శంకర్, వెంకట్రామ్ రెడ్డి, గోపాల్ రెడ్డి వాసుదేవ్ కన్నా గాలయ్య అభిషేక్ రెడ్డి,అశోక్, కర్ణాకర్, సుధాకర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, మధుకర్ రెడ్డి గణేష్ తదితరులు ఉన్నారు.

# బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతో మాత్రమేసాధ్యం

### జూబ్లీహిల్స్ ప్రచారంలో కోరం కనకయ్య, మల్లి బాబు యాదవ్







**అక్షర విజేత ఖమ్మం :** రాజకీయాలు వర్గాల కతీతంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతో మాత్రమే సాధ్యపడుతుందని, కాంగ్రెస్ పార్టీలోనే నిజ మైన రాజకీయ ప్రజాస్వామ్యం ఉందని, కావున బీసీ బిడ్డ నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంఓటర్లకుపిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాజకీయంగా వేడెక్కిస్తుంది. అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీకి, బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు అగ్నిపరీక్ష గా మారింది. కేవలం మూడు రోజుల్లో మాత్రమే ప్రచారం ముగియనుండగా అధికార ప్రతిపక్షాల మధ్య ప్రచార హోరు విమర్శల హోరు కొనసాగుతూ ఉంది. అన్ని పార్టీల ముఖ్య నేతలు జూబ్లీహిల్స్ ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఈ నేపథ్యంలో ఇల్లందు నియోజకవర్గము నుండి ఎమ్మెల్యే కోరం కనకయ్య, కామేపల్లి మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు షేక్ ఫతే మహమ్మద్ లు జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పథకాలను వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఎందుకు ఓటెయ్యాలి అనే విషయాన్ని ప్రచారం చేయడం జరిగింది. శుక్రవారం నాడు హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో రెహమత్ నగర్, బోరబండ కృష్ణానగర్, ఎర్రగడ్డ ఏరియా లో జరిగిన ప్రచారం సందర్భంగా వారు మాట్లాడుతూ నవీన్ యాదవ్ గెలుపు సునాయాసమని, గెలుపును ఆపే శక్తి ఎవరికీ లేదని, కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, నవీన్ యాదవ్, వారి తండ్రిగారు చిన్న శ్రీశైలం యాదవ్ నవ యువ ఫౌండేషన్ ద్వారా చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలు, కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోటకూరి శివయ్య ధనియాకుల హనుమంతరావు, దేగల రాజు, వేల్పుల కుమార్, మూల మధుకర్ రెడ్డి, వీరబాబు, గుజ్జర్లపూడి రాంబాబు, చింటూ, శివ, రేళ్ల పద్మ,, నల్లమోతు లక్ష్మయ్య,ముసలయ్య రంగారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**అక్షర విజేత,వెంకటాపూర్ (రామప్ప):-** వర్షాకాలంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం గ్రామ గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. కాగా, వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామస్తుల, రైతుల సౌకర్యం గ్రామంలోని భద్రకాళి గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు కొలనుపాక పద్మ, సెంటర్ ఇంచార్జ్ గంద్రకోట సుమలత ల ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపిఎం ధర్మ, సీసీ బీమా నాయక్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా నేరుగా గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రానికి తరలించి లబ్ధి పొందాలని అన్నారు. కోసిన ధాన్యాన్ని తేమశాతం ఎక్కువ లేకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సెంటర్ ఇంచార్జ్ సుమలత తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు ఆదేశించారు. అదేవిధంగా వీ ఓ అధ్యక్షురాలు పద్మ, సెంటర్ ఇంచార్జ్ సుమలత మాట్లాడుతూ... ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహన కొనసాగుతుందని అన్నారు. రైతులు పంట పొలాన్ని కోసిన వెంటనే ధాన్యాన్ని ఆరబెట్టి తేమ శాతం లేకుండా చేసిన అనంతరమే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చిన రైతులకు మాత్రమే ప్రభుత్వ మద్దతు ధర వర్తిస్తుందని సూచించారు. ఎల్లారెడ్డిపల్లి రైతులు అవకాశాన్ని సభ్యులను చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, సెంటర్ నిర్వాహకులు కొలనుపాక సంధ్యారాణి, ఎర్ర వేణి స్వరూప, గ్రామస్తులు బేతి సతీష్ యాదవ్, కొంపెల్లి దేవేందర్ రెడ్డి, బైకని చిన్న రాజయ్య, బోయిని సుధాకర్, వీరబోయిన సాంబయ్య, గువ్వ వీరస్వామి, వీరబోయిన మధుకర్, మర్రి సాంబయ్య, సోమిడి మొగిలి, బండి శ్రీనివాస్, మెంతుల దేవేందర్, హమాలీలు,రైతులు, గ్రామస్తులు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 2వ రోజు అట్టహాసంగా జోనల్ స్థాయి క్రీడా పోటీలు



### క్రీడలతో మానసిక, ఆత్మవిశ్వాసం

### డిస్టిక్ కోఆర్డినేటర్ సాయిలత





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 11వ జోనల్ స్థాయి2025-2026 బాలుర క్రీడాలు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల శివారెడ్డిపేట వేదికగా గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. వికారాబాద్ జిల్లా డిస్టిక్ కో ఆర్డినేటర్ సాయి లత వివిధ గురుకుల పాఠశాలల ప్రిన్సిపల్స్ తో కలిసి క్రీడాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులకు క్రమశిక్షణ అలవరుతుందని, ఓర్పుతో జట్టుగా పనిచేయడం అలవాటవుతుందని, తద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని సాయిలత అన్నారు. క్రీడా పోటీలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించాలన్నారు. విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలని సూచించారు. ఈ క్రీడోత్సవంలో కొత్తగాడి, మోమిన్పేట్, బంటారం, ఇబ్రహీంపట్నం మొదలగు వివిధ గురుకుల పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ జోనల్ స్థాయి క్రీడా పోటీలో వికారాబాద్ రంగారెడ్డి జిల్లాలోని 10 విద్యాసంస్థల నుంచి 800 మందికి పైగా విద్యార్థులు వివిధ క్రీడా భాగాలలో పోటీ పడుతున్నట్లు ఆమె తెలిపారు. విద్యార్థులకు అట్లాంటిక్స్ తో పాటు , కబడి, ఖో ఖో, హ్యాండ్ బాల్, వాలీబాల్, టెన్నికాయిట్ తో పాటు చెస్, క్యారమ్స్ పోటీలను నిర్వహించనున్నారు శుక్రవారం నిర్వహించిన క్రీడా పోటీలకు శివ రెడ్డిపేట్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కొత్తగాడి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఇబ్రహీంపట్నం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, కోకట్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, మోమిన్పేట్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పోటీలలో పాల్గొన్న విద్యార్థులను అభినందించి కరచలనం చేసి విద్యార్థులను ప్రోత్సహించారు. శుక్రవారం మధ్యాహ్నం నాటికి బాస్కెట్బాల్ పోటీలలో ఇబ్రహీంపట్నం గురుకుల పాఠశాల విద్యార్థులు మొదటి స్థానంలో నిలువగా, బ్యాట్మెంటన్ క్రీడా పోటీల్లో శివరెడ్డిపేట్ గురుకుల పాఠశాల విద్యార్థులుమొదటి స్థానంలో నిలిచాయి. మిగతా గురుకుల పాఠశాలల విద్యార్థులు శనివారం ముగింపు కార్యక్రమానికి వివిధ రకాల పోటీలకు హోరా హోరీగా తల పడుతున్నట్లు డిస్టిక్ కో ఆర్డినేటర్ సాయి లత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపల్స్ వ్యాయమ ఉపాధ్యాయులు సిబ్బంది తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కాటేదాన్ దక్కన్ శబరి పీఠం నుంచి శబరిమలకు సువర్ణ భూమి మహా పాదయాత్ర ప్రారంభం

## సుప్రసిద్ధ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో 11వ తేదీన 18వ మహాపడి పూజ

## వేముల వెంకటేష్ నారికేళ గురుస్వామి వెల్లడి





**అక్షర విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కాటేదాన్ దక్కన్ శబరి పీఠంగా భక్తులచే ప్రసిద్ధిగాంచిన కాటేదాన్ మణికంఠ హిల్స్ లోని శ్రీ అయ్యప్ప దేవాలయం నుంచి కేరళలోని శబరిమలకు సువర్ణభూమి మహా పాదయాత్ర ఈ నెల 8వ తేదీన ప్రారంభం అవుతుందని ఆలయ ఫౌండర్ సభ్యులు వేముల వెంకటేష్ గురుస్వామి తెలిపారు. తాను 18వ సంవత్సరం అయ్యప్ప మాలాధారణ చేసిన శుభ సందర్భంగా నారికేళ గురుస్వామిగా ఈ నెల 11వ తేదీన మహాపడి పూజ కార్యక్రమాన్ని నిర్వహింస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆదివారం కాటేదాన్ శ్రీ అయ్యప్ప ఆలయం నుంచి సువర్ణభూమి మహా పాదయత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో మాలాధారణ చేసిన స్వాములు ప్రత్యేక పూజల అనంతరం నడక యాత్ర ప్రారంభిస్తారని,11వ తేదీన మహబూబ్ నగర్ జిల్లాలోని కందూర్ లో గల సుప్రసిద్ధ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగాణంలో 18వ మహాపడి పూజ ఉంటుందన్నారు. ఆయా కార్యక్రమాలలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ టి. ప్రేమ్ దాస్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సానెం శ్రీనివాస్ గౌడ్, దక్కన్ శబరి పీఠం అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు సంరెడ్డి ప్రమోద్ రెడ్డి, ప్రతినిధులు రాము గౌడ్, అర్థం శ్రీనివాస్ గుప్త, సంకూరి జయప్రకాష్, పులిజాల వివేకానంద, సంతోష్ గుప్త, నర్సిరెడ్డి, సారంగ రవికుమార్ తో పాటు సానెం నర్సింగ్ గౌడ్, వెంకటేష్ గౌడ్, టి.ప్రేమ్ గౌడ్, అశోక్ సాగర్, బాస శ్రీనివాస్, గట్టయ్య, పాము శేఖర్, సంకూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొంటారని వేముల వెంకటేష్ నారికేళ గురుస్వామి పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో మహా పాదయాత్ర ప్రారంభ పూజ తోపాటు 18వ మహా పడిపూజ కార్యక్రమాలకు హాజరై ఆ అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.

# తుమ్మల యుగంధర్ మానవతా హస్తం










## ముంపు బాధిత విద్యార్థులకు అండగా..

## ఆపద్బాంధవుడిగా నిలిచిన నేత.

## నోట్ బుక్స్, బ్యాగులు పంపిణీ

## చిన్నారులతో సహపంక్తి భోజనం

**అక్షర విజేత ఖమ్మం:-** ఇటీవల అకాల వర్షాల ప్రభావంతో జలగం నగర్ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ముంపునకు గురై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భవనం నీటిలో మునిగిపోవడంతో పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి స్కూల్‌ను సురక్షిత ప్రాంతానికి మార్చమని విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి పాఠశాలను అరెంపులలోని మహమ్మదీయ కాలేజీ వద్దకు తరలించారు. విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ తక్షణ చర్యలు తీసుకోవడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, స్థానికుల మన్ననలు పొందింది. ఆ సందర్భంలో పాఠశాల మౌలిక సదుపాయాల మెరుగుదల అవసరాన్ని కూడా గుర్తించారు. ఆ అవసరాన్ని తీర్చడానికి ముందుకు వచ్చినవారు కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ .తుమ్మల యువసేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం డాక్టర్ తుమ్మల యుగంధర్ వరదల కారణంగా నష్టపోయిన విద్యార్థుల కోసం తన సొంత ఖర్చుతో నోట్ బుక్స్ అందజేశారు. ఆయన ఆప్యాయతకు కృతజ్ఞతగా పాఠశాల యాజమాన్యం యుగంధర్ ని పాఠశాలకు ఆహ్వానించింది. శుక్రవారం ఆయన పాఠశాలకు వెళ్లి విద్యార్థులను స్వయంగా పలకరించారు. తుమ్మల యువసేన తరపున 250 స్కూల్ బ్యాగ్స్‌ను విద్యార్థులకు అందజేశారు. ఒక్కొక్కరితో మాట్లాడి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యా ప్రమాణాల పెంపుకు సూచనలు చేశారు. పాఠశాల వాతావరణంలో ఉత్సాహం నింపుతూ యుగంధర్ మాటలు పిల్లల్లో కొత్త ఆశను నింపాయి. సేవే ధర్మమని ఆయన ప్రవర్తనతో చూపించారు. మాటల్లో కాదు, మానవత్వంలో మమకారంపాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసిన యుగంధర్ పిల్లలకు మానవత్వ పాఠం నేర్పారు. భోజన సమయంలో పిల్లలతో ముచ్చటిస్తూ వారి కలలను తెలుసుకున్నారు. “మీరు బాగా చదివి మంచి స్థాయిలో నిలవాలి” అని ప్రోత్సాహపరిచారు. ఆయన సాన్నిహిత్యం చూసి పిల్లలు ఆనందంతో కళకళలాడారు. ఉపాధ్యాయులు, యాజమాన్యం ఆయన వినమ్రతను ప్రశంసించారు. స్థానికులు కూడా ఆయన సానుభూతి దృష్టిని కొనియాడారు. పిల్లల భవిష్యత్తు కోసం అవసరమైన వసతులు కల్పిస్తామని యుగంధర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భం పాఠశాల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందనే అభిప్రాయం వ్యక్తమైంది. చదువు మీకు ఆయుధం %-% భవిష్యత్తు మీ చేతుల్లోనే”విద్యార్థులతో మాట్లాడుతూ యుగంధర్ “మీకు ఏం కావాలన్నా, నా సహాయం మీతో ఉంటుంది” అని భరోసా ఇచ్చారు. “పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గౌరవం తేవాలి” అని పిలుపునిచ్చారు. ఆయన మాటలు విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపాయి. “విద్యే మన జీవితానికి పునాది, మీరు చదువులో రాణించాలి” అని సూచించారు. పాఠశాల యాజమాన్యం ఆయన సహాయానికి కృతజ్ఞతలు తెలిపింది. స్థానిక ప్రజలు కూడా ఆయన సేవా దృక్పథాన్ని ప్రశంసించారు. యుగంధర్ సందర్శన విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని రేకెత్తించింది. పాఠశాల ఆనంద వాతావరణంలో మార్మోగింది.

# మొక్కజొన్న రైతులు ఆర్గనైజర్ కంపెనీలతో అగ్రిమెంట్ చేసుకోవాలి

## వ్యవసాయ అధికారి నవీన్



**అక్షర విజేత. వెంకటాపురం. నూగురు :** ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోనీ మొక్కజొన్న విత్తనోత్పత్తి చేయదలుచుకున్న రైతులు ఆర్గనైజర్/ కంపెనీలతో అగ్రిమెంట్ చేసుకున్న తర్వాతే రైతులు మొక్కజొన్న సాగు చేయాలని వెంకటాపురం మండలం వ్యవసాయ అధికారి నవీన్ శుక్రవారం ఒక ప్రకటనలో రైతులకు తెలియజేశారు... గత సంవత్సరం మొక్కజొన్న విత్తనోత్పత్తి లో తలెత్తిన సమస్యలు అనుభవాల దృష్ట్యా రైతులు మోసపోకుండా ముందస్తుగా అగ్రిమెంట్లు చేసుకున్న తర్వాతే మొక్కజొన్న పంట వేసుకోవాలని సూచించారు.... రైతులు కంపెనీ లేదా ఆర్గనైజర్ నుండి అగ్రిమెంట్ తీసుకోవడం తమ బాధ్యతగా భావించాలని సూచించారు.. రైతులు కంపెనీ లేదా ఆర్గనైజర్ నుండి విత్తనాలు ఎరువులు పురుగు మందులు తీసుకున్నప్పుడు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, అగ్రిమెంట్ మరియు బిల్లులు వంటకాలు పూర్తయిపోయే వరకు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని, పంట పెట్టుబడి కింద కంపెనీ లేదా ఆర్గనైజర్ ఇచ్చే డబ్బులు కేవలం బ్యాంక్ అకౌంట్ ద్వారానే జమ చేసుకోవాలని నగదు రూపంలో తీసుకోవద్దని రైతులకి తెలియజేశారు... పంట వేసుకున్న తర్వాత కంపెనీ తరపున ఫీల్డ్ ఏజెంట్లు తప్పనిసరిగా పంటని తరచుగా పర్యవేక్షిస్తూ వ్యవసాయ పంటలో వచ్చే ఇబ్బందులని వ్యవసాయ శాఖ ద్వారా నివృత్తి చేసుకొని రైతులకు తగిన సలహాలు సూచనలు ఇచ్చి రైతులు అధిక దిగుబడులు పొందేలా చూడాలి అని అన్నారు... ఆర్గనైజర్లు సైతం రైతులకు అందించే ఎరువులు పురుగుమందులు అన్ని లైసెన్సుడు ఎరువులు పురుగు మందుల దుకాణం నుంచి అందజేయాలని ఆర్గనైజర్లకి వ్యవసాయ అధికారి సూచించారు..... కంపెనీ గాని ఆర్గనైజర్లు గాని రైతులకి అగ్రిమెంట్ ఇవ్వకుండా మొక్కజొన్న సాగు చేయించి రైతులకి నష్టం కలిగిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు... ఈ విషయమై వ్యవసాయ శాఖ నుండి వచ్చే సలహాలు సూచనలని రైతులు ఎప్పటికప్పుడు తప్పక పాటించాలని సూచించారు..

# ప్రిన్స్ సెలూన్ గ్రాండ్ ఓపెన్

## మెన్స్, ఉమెన్స్ పార్లర్ వ్యవస్థాపకుడు ఫెరోజ్ ఖాన్

## ఎంఐఎం 23వ వార్డు యువ నాయకుడు మహమ్మద్ ఇమ్రాన్








**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రిన్స్ సెలూన్ మెన్స్, ఉమెన్స్ పార్లర్ 2025 నవంబర్ 7 శుక్రవారం ప్రారంభించామని మెన్స్, ఉమెన్స్ పార్లర్ వ్యవస్థాపకుడు ఫెరోజ్ ఖాన్, 23వ వార్డు ఎంఐఎం యువ నాయకుడు మహమ్మద్ ఇమ్రాన్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్నేపల్లిలో టాటా మోటర్స్ ఎదురుగా ఉన్న గల్లీలో మెన్స్ ఉమెన్స్ సెలూన్ ను అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వయం శక్తితో ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని తెలిపారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించి ఆర్థికంగా ఎదుగుదలకు తోడ్పడుతున్నామని స్పష్టం చేశారు. శుక్రవారం, 07 నవంబర్ 2025, మధ్యాహ్నం 3:00 గంటలకు యెన్నేపల్లి, కాఫీ బ్రోంటో ఎదురుగా, హైదరాబాద్ రోడ్, వికారాబాద్ నందు ప్రారంభించామని అన్నారు. ఇక్కడ మీకు లభించే షైన్, స్టైల్, స్వాగ్ ు ప్రతి హెయిర్ కట్‌ను రాయల్‌గా మార్చేస్తుంది. బీర్డ్ ట్రిమ్, హెయిర్‌కట్, గ్రూమింగ్ అన్నీ లగ్జరీ టచ్‌తో తయారు చేస్తారు. ఓపెనింగ్ ఆఫర్: కట్టింగ్, షేవింగ్ కేవలం రూ.99 రూపాయలకే అందిస్తున్నామని వారు అన్నారు. మీ స్టైల్ మార్చుకోండని,రాయల్ ఫీల్ పొందండని అన్నారు.ఈ కొత్త ప్రారంభానికి సాక్ష్యమై, మనతో కలిసి ఈ వేడుకలో మున్సిపల్ పరిధిలోని ప్రజలు పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షంషేర్ ఖాన్, షేరు ఖాన్, అప్సాన్, రహమాన్ సన్నిహితులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నేషనల్ సేవా అవార్డు అందుకున్న రాజేందర్ కు ఘన సన్మానం



**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ నేషనల్ సేవా అవార్డు పొందిన అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ ను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్ మాట్లాడుతూ అంబేద్కర్ సంఘాన్ని గత 30 సంవత్సరాల క్రితం గణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసి అంబేద్కర్ వాదాన్ని ముందుకు తీసుకుపోయి పండుగ వాతావరణం లో ప్రతి కార్యక్రమాన్ని చేసే వారమని జ్ఞాపకాలను గుర్తు చేశారు. అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు గా శనిగరపు రాజేందర్ చేస్తున్న సేవలు ఆదర్శంగా నిలుస్తాయని అంబేద్కర్ మహనీయుని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమ్మల విజేందర్, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ముప్పిడి శంకర్, ఎస్సీ,ఎస్టీ జిల్లా మానిటరింగ్ నెంబర్ రాసపల్లి భద్రయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎలుక పెల్లి రమేష్ ,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు లద్యల్ల భిక్షపతి,ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ యూత్ గ్రామ అధ్యక్షులు దూడపాక పున్నం, ఎడ్ల సదానందం, కుమ్మరి రవి, ఇంజపెల్లి రవీందర్, కొంపెల్లి సాంబయ్య పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచు వివాహానికి పెద్దన్నయ్య ఐ పూస్తే మట్టెలు అందజేయించినఆపద్బాంధవుడు!

## తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త!!





**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని పోతులబోగూడ గ్రామంలో కోల్చెల్మ మల్లేష్ - సాలమ్మ కుమార్తె శిల్ప వివాహానికి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త పెద్దన్నయ్యహై సొంత నిధుల నుండి పుస్తె మెట్టెలు ఆ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో శరభయ్యా,పెంటగౌడ్,ప్రశాంత్ గౌడ్,నాగరాజ్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్,రవి,స్వామిగౌడ్, మైసయ్య, బాబు, కుశం, పోచయ్య,శ్రీకాంత్,కృష్ణ, బాలేష్,బాలకృష్ణ,బాల్ నర్సయ్య మరియు పబ్బా మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్ర చేస్తూన్నా స్వాములకు యోగక్షేమాలు తెలుసుకొని మనోధైర్యాన్ని నింపిన మాజీ ఎంపీటీసీ

## శ్రీ ధర్మశాస్త్రం అయ్యప్ప స్వామి మహా పాదయాత్ర



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీ వార్డు పల్గుట్ట గ్రామఆంజనేయ స్వామి గుడినుండి,శ్రీనివాసులు గురుస్వామి మరియు శ్రీ వెంకటేష్ గురుస్వామి ఆధ్వర్యంలో పలుగుట్ట ఆంజనేయస్వామి దేవస్థానం నుండి బయలుదేరిన స్వాములు తమిళనాడు రాష్ట్రం రేపు శ్రీరంగం చేరుకోబోతున్నారు . ఈ సందర్భంగా శ్రీ ధర్మశాస్త్ర శబరిమల అయ్యప్ప స్వామి మహా పాదయాత్ర ఫౌండర్ దాత అయినటువంటి కందవాడ మాజీ ఎంపీటీసీ లక్ష్మి రవీందర్ యాదవ్ పాదయాత్ర చేస్తూ వెళ్తున్న స్వాములకు కలిసి యోగక్షేమాలు తెలుసుకొని మనోధైర్యాన్ని నింపి ఆత్మస్థైర్యాన్ని పెంచి విజయవంతంగా ముందుకున నడవాలని సూచించారు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రవాణా దాత గా నిలబడ్డాడు అందులో భాగంగా లక్ష రూపాయలు స్వాములకు ఇచ్చారు వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ ధర్మశాస్త్ర శబరిమల అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారికి సకల సంపదలు కలగాలని ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మరెన్నో ఉన్నతమైన పదవులు అధిష్టించాలని స్వాములు ఆకాంక్షించారు.

# అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## చిన్నారులను అంగన్‌వాడి కేంద్రంలో చేర్పించాలి

## అంగన్వాడి టీచర్ ముదిరెడ్డి శ్రీలత



**అక్షర విజేత మరిపెడ :** అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న సేవలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడి టీచర్ ముదిరెడ్డి శ్రీలత అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఓసి అంగన్వాడి సెంటర్ మరిపెడలో ఆషిక్, అస్మ దంపతుల కుమార్తె అనయ అన్న ప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం ముఖ్యమని, పౌష్టికాహారం తీసుకోవడంతో గర్భిణులు, పుట్టబోయే బిడ్డ, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. పోషకాహారం లోపిస్తే పలు రకాల అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడంతో మానసి ఎదుగుదల బాగుండటంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. పోషక విలువలు కలిగిన పాలు, గుడ్లు, తాజా ఆకుకూరలు, పప్పు దినుసులు, చిరుధాన్యాలు తదితర ఆహార పదార్థాలను ప్రతి రోజు తప్పక తీసుకోవాలని సూచించారు.చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పిం చాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో గర్భిణీలు,బాలింతలు,చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమాన స్పధంగా యువకుడు మృతి



**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండలకేంద్రంలో గూడేబల్లూరు గ్రామానికి చెందిన మేకలి మహేష్ వయసు 24 సంవత్సరాలు అను వ్యక్తి ఏదో విషయంలో మనస్థాపం చెంది రాత్రి భోజనం చేసి గూడబల్లూరు గ్రామం శివారులోని తన పత్తి పొలంలో గల రూములో ఉరివేసుకొని చనిపోయాడు అని మృతుడి తల్లి మేకలు తాయమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది అని పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ప్రభుత్వం హాస్పిటల్ కు తరలించి దర్యాప్తు చేస్తామని కృష్ణ పోలీస్ ఎస్ ఐ నవీద్ తెలిపారు

# స్పైసీ అరోమా ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి

## ఇబ్రహీంపట్నం ప్రాంత వాసులకు రుచికరమైన ఆహారం అందిస్తాం.

## రెస్టారెంట్ మేనేజింగ్ డైరెక్టర్ తోట విజయ్ కుమార్.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** స్పైసీ అరోమా ఫ్యామిలీ రెస్టారెంట్ ను ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ సాగర్ రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన స్పైసీ అరోమా ఫ్యామిలీ రెస్టారెంట్ ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి లు హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ మేనేజింగ్ డైరెక్టర్ తోట విజయ్ కుమార్ మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం ప్రాంత వాసులకు అందుబాటు ధరలలో నాణ్యమైన రెస్టారెంట్ ఫుడ్ అందించడమే ధ్యేయంగా ఇబ్రహీంపట్నంలో ఈ రెస్టారెంట్ ప్రారంభించడం జరిగిందని, అందరి సహకారంతో రుచికరమైన వంటకాలను ఇక ప్రజలకు అందించడమే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంకాల దాస్, మాజీ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్, నాయకులు కప్పరి చందు, దొంతరమోని రాజు, భరత్ రెడ్డి, సోప్పరి రవి కుమార్, రెస్టారెంట్ యాజమాన్యం కుటుంబ సభ్యులు తోట రాంమోహన్, తోట సుధాకర్, తోట దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన ఇద్దరికి వారం రోజులు జైలు శిక్ష

## 13 మందికి జరిమానా




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మద్యం తాగి వాహనాలు నడిపిన 15 మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ నూర్ జహాన్ ఎదుట హాజరుపరచగా 13 మందికి 28,500 రూపాయలు జరిమానా, మరో ఇద్దరు తుమ్మ శ్రీవాత్సవ్, మచ్చేంధర్ లకు వారం రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు. మోటర్ వెహికల్ యాక్ట్ 1988 ప్రకారం సెక్షన్ 185 క్రింద డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడిన వారు శిక్షర్హులు అని, మోటర్ వెహికల్ అమెండ్మెంట్ యాక్ట్ 2019 ప్రకారం డ్రంకెన్ డ్రైవ్ లో పట్టు బడిన వారిని సోమవారం నుండి కోర్ట్ లో మొదటిసారి పట్టుబడిన వారికి రూ. 10 వేల జరిమానా లేదా 6 నెలల వరకు జైలు శిక్ష లేదా జరిమానాతో పాటు రెండు శిక్షలు విందించ బడుతాయన్నారు. డ్రంకెన్ డ్రైవ్ లో మొదటి సారి పట్టుబడిన తరువాత రెండవసారి, మూడు సంవత్సరాలలో మరోసారి పట్టుబడిన వారికి రూ.15,000 జరిమానా లేదా 6?నెలల జైలు లేదా జరిమానాతో పాటు జైలు శిక్ష విధించబడునన్నారు. కావున వాహనదారులు రోడ్డు నియమాలు పాటించాలని వాహనాలను తాగి నడప రాదని, లేని యేడల చట్ట ప్రకారం పై విధంగా చర్యలు తీసుకోబడునని ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ తెలిపారు.

# ఐడీఓసీ లో "వందేమాతరం" సామూహిక గేయాలాపన



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** వందేమాతరం, జాతీయ గేయాన్ని మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో వందేమాతరం గేయాన్ని సామూహికంగా ఆలపించారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది అందరూ స్వచ్ఛందంగా పాల్గొని దేశభక్తి భావాన్ని చాటారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని,దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. సామూహిక గేయాలాపనలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణలో అడుగడుగునా లోపాలు

## ఎంపీ ధర్మపురి అరవింద్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ధాన్యం సేకరణలో అడుగడుగునా లోపాలు ఉన్నాయని పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ అరవింద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2014 లో కేవలం 10 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసేదని, ప్రస్తుతం సుమారు కోటి మెట్రిక్ టన్నుల ధాన్యంసే సేకరిస్తోందన్నారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం లేకున్నా రైతులకు అండగా ఉన్నామన్నారు. సెంటర్ల లో కనీస వసతులు లేవని,సమగ్ర వ్యవసాయ పాలసీ రూపొందించాలన్నారు.పంటల మార్పిడి పై ప్రభుత్వం అవగాహన కల్పించాలన్నారు. ప్రతిసారి ధాన్యం కొనుగోళ్ళ సమయంలో రైతులకు అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. గన్నీల బ్యాగుల కొరత, లేబర్ కొరత, ఎగుమతి దిగుమతులు అనేక విషయాల్లో సమస్యలు ఉత్పన్నమైన పరిష్కరించడం లేదన్నారు. అకాల వర్షాలతో ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే వారు లేరని అన్నారు. ఫీజు రియంబర్స్ మెంట్ ఆపేసిన కాంగ్రెస్ బీఆర్ ఎస్ లు బిసిల గురించి మాట్లాడటం సిగ్గు చేటన్నారు. సీఎం రేవంత్ కేసీఆర్ కు గులాం గిరి చేస్తున్నారని ఆరోపించారు. అవినీతికి పాల్పడిన ఒక్కరినైనా అరెస్ట్ చేశారా కాంగ్రెస్ ను ప్రశ్నించారు. ప్రజా సమస్యలు పట్టించుకోని కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో ఓట్లడిగే అర్హత లేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, బీజేపీ నాయకురాలు స్రవంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాతృభూమికి అర్పించిన "వందేమాతర" గీతానికి 150 యేండ్లు

## భారతీయుల ఆత్మవిశ్వాసాన్ని నింపే గీతమే 'వందేమాతరం'





**అక్షరవిజేత, రాయికల్:** వందేమాతర గీతంలోని శబ్దం భారతీయ ప్రజల్లో ఆత్మవిశ్వాసం, ప్రేరణను నింపిందని వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాయికల్ పట్టణం మరియు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు (ప్రగతి పాఠశాల రాయికల్) పాఠశాలలలో సామూహిక వందేమాతర గీతాలపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు భరతమాత వేషధారణలో హాజరై చేతుల్లో త్రివర్ణ పతాకాలను ఊపుతూ దేశభక్తి స్ఫూర్తిని ప్రతిబింబించారు. భారతీయ హృదయాల్లో దేశభక్తి జ్యోతిని రగిలించిన వందేమాతర గీతం అని, స్వాతంత్ర సమరానికి ప్రాణం పోసిన నినాదంగా "వందేమాతరం" మని, మాతృభూమిని దేవతగాభావించి, ఈ గీతాన్ని బంకిన్ చంద్ర చటర్జీ రచించారని ఇటిక్యాల గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదాశివ్ అన్నారు. భారత స్వాతంత్ర ఉద్యమానికి హృదయధ్వని, ప్రజలలో దేశభక్తి,ఏకతను త్యాగస్ఫూర్తి రగిలించి స్వాతంత్ర్యం సాధించడానికి స్ఫూర్తి నిచ్చిందని ప్రగతి విద్యాలయ ప్రిన్సిపల్ బాలే శేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. యు.పి.పి. రాష్ట్రసహాఅధ్యక్షుడు వేల్పులస్వామి, రమేష్, హనుమంతరావు, శ్రీలత,నీరజ నాగలక్ష్మి విద్యార్థి,విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పీఎస్ఆర్ ట్రస్ట్ చేయూత







## తిరుమలాయపాలెం మండలంలోని 28 గ్రామాల్లో 60 కుటుంబాలకు ఆర్థికసాయం పంపిణీ.

## ప్రతి కుటుంబానికి రూ. 10 వేలు చొప్పున అందజేత.

**అక్షర విజేత ఖమ్మం:-** నిరుపేద, సామాన్య కుటుంబాలను ఆదుకోవడంలో ఎప్పుడూ ముందుండే పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్... తిరుమలాయపాలెం మండలంలో మరోసారి తమ మానవత్వాన్ని చాటుకుంది. అక్టోబర్ 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు వివిధ కారణాల వల్ల మరణించిన వ్యక్తుల కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ట్రస్ట్ తరపున శుక్రవారం సహాయక కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో నడుస్తున్న పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఈ నెలలో మండలంలో మరణించిన ఒక్కో కుటుంబానికి రూ. 10,000 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేసింది.

**28 గ్రామాల్లో 60కుటుంబాలకు సాయం పంపిణీ.**

ఈ సహాయం పంపిణీ చేసిన గ్రామాల జాబితాలో వెదుళ్లచెర్వు, పిండిప్రోలు, తెట్టెలపాడు, దమ్మాయిగూడెం, జింకలగూడెం, గోల్ తండా, పాతర్లపాడు, తిప్పారెడ్డిగూడెం, జల్లేపల్లి, హైదర్ సాయిపేట, పడమటి తండా, చింతల తండా (చంద్రు తండా), మేడిదపల్లి, ఇస్లావత్ తండా, సుబ్లేడు, హస్నాబాద్, రఘునాథపాలెం, మంగలిబండ తండా, కాకరవాయి, ఏనుకుంట తండా, సోలీపురం, పైనంపల్లి, బచ్చోడు తండా, బచ్చోడు, బీరోలు, ఎర్రగడ్డ, కొక్కిరేణి, తిరుమలాయపాలెం గ్రామాలు ఉన్నాయి. మొత్తం 28గ్రామాల్లోని 60 కుటుంబాలకు ఈ ఆర్థిక సాయం అందింది.

**కాంగ్రెస్ నాయకులు, అభిమానుల సానుభూతి**

ఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మంత్రి పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మృతుల కుటుంబాలను ఆత్మీయంగా పలకరించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కష్టకాలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తమ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న ఈ సహాయం పట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# నిరవధిక బంద్ కు సహకరించాలని

## ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల అసోసియేషన్ ప్రతినిధులు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల కోసం తాము చేస్తున్న నిరవధిక బంద్ కు సహకరించాలని తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల అసోసియేషన్ ప్రతినిధులు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు రాకపోవడంతో తాము కళాశాలలు నడపలేని పరిస్థితిలో ఉన్నామని తెలిపారు. ప్రైవేట్ కళాశాలల మనుగడ ప్రశ్నార్థకమైన ఈ వేళ గత నాలుగు రోజుల నుండి కళాశాలలు నిరవధికంగా బంద్ చేసి నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. వాటికి మద్దతు ఇవ్వాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని కోరారు. ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో తాము జీతభత్యాలు కూడా చెల్లించలేని పరిస్థితిలో ఉన్నామని, అద్దె భవనాల అద్దె కూడా కట్టలేకపోతున్నామని, అదేవిధంగా విద్యార్థుల అకౌంట్లో స్కాలర్షిప్ డబ్బులు కూడా రాకపోవడంతో వారు పరీక్ష ఫీజు కూడా చెల్లించలేకపోతున్నారని అన్నారు. ప్రధాన కార్యదర్శి నరాల సుధాకర్ మాట్లాడుతూ గత్యంతరం లేని పరిస్థితిలోనే కళాశాలలను బంద్ పెట్టడం జరిగిందని, ఇటు కళాశాలలో మనుగడను కాపాడుకోవడానికి, విద్యార్థుల భవితవ్యం కాపాడడానికి మాత్రమే తాము ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. తాము ఎవరికి వ్యతిరేకం కాదని, మమ్మల్ని మేము కాపాడుకునే ప్రయత్నంలో భాగమే ఈ నిరసన అని తెలిపారు. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ తమ పార్టీ ప్రైవేట్ కళాశాల బందుకు సంపూర్ణ మద్దతు ఇచ్చిందని తాము కూడా ప్రైవేటు కళాశాల వెన్నంటి ఉంటామని, తన మద్దతు ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హరిస్మరణ్ రెడ్డి, గురువేందర్ రెడ్డి, సూర్య ప్రకాష్, శ్రీనివాస రాజు,గిరి,నవీన్,విజయ్,సుజన్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన నారాయణ ప్రీమియర్ లీగ్ జోనల్ లెవల్ పోటీలు



ప్రారంభించిన డిఈవో అశోక్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నారాయణ స్కూల్స్ ఆధ్వర్యంలో నారాయణ ప్రీమియర్ లీగ్ (ఎన్పీఎల్) జోనల్ స్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నిజామాబాద్లోని ఓల్డ్ కలెక్టర్ గ్రౌండ్లో గురువారం ఆదిలాబాద్ జోన్, నిజామాబాద్ జోన్ల నారాయణ స్కూల్స్ జోనల్ స్థాయి పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ కుమార్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణ స్కూల్స్ ఆధ్వర్యంలో నారాయణ ప్రీమియర్ లీగ్ జోనల్ లెవల్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి పెంపొందుతుందన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధృడత్వానికి దోహదపడుతాయన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లో ప్రోత్సహిస్తున్న నారాయణ పాఠశాలను అభినందించారు. ఏజీఎం శివాజి మాట్లాడుతూ విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి, జట్టుకృషి, ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఎన్ పీఎల్ లో వివిధ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నారాయణ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించారన్నారు.కార్యక్రమం గ్రాండ్ గా విజయవంతమైందని, విద్యార్థుల నిర్వహణ, ఉత్సాహాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ప్రసాద్, హై స్కూల్ ఆర్ డీ హెడ్ అశోక్, చాంప్స్ ఆర్ డీ హెడ్ స్వాతి, ఈ కిడ్జ్ ఆర్ డీ?హెడ్ సంగీత, కోఆర్డినేటర్లు రాకేష్, అజీమా, కల్పన, నరేష్, కళ్యాణి, ఆదిలాబాద్, నిజామాబాద్ జోన్ల ప్రిన్సిపాల్స్ చందన,రజని, కిషోర్, నిర్మల్ ప్రిన్సిపాల్ పార్వతి ,భైంసా ప్రిన్సిపాల్ ప్రభు,ఆదిలాబాద్ ప్రిన్సిపాల్ స్వర్ణలతలు హాజరయ్యారు. కరణ్ నేతృత్వంలోని క్రీడా బృందం, సాఫ్ట్ స్కిల్స్ బృందం, స్పోర్ట్స్ ఇంచార్జ్ పవన్, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రీమియం లీగ్ లో పాల్గొన్నారు.

# స్వాతంత్ర పోరాటంలో ఉత్సాహం నింపిన గేయం వందేమాతరం





పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటంలో ఉత్సాహం నింపిన గేయంగా వందేమాతరం చరిత్రలో నిలిచిపోయిందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి అన్నారు. వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిజామాబాద్ నగరంలోని ఆర్ బివిఆర్ఆర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం 150 చోట్ల ఈ కార్యక్రమాన్ని పండగలా చేయాలని నిర్ణయించిందని అన్నారు. 150వ సంవత్సరాన్ని ఇలా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి సామూహికంగా వందేమాతర గీతాలాపన చేశారు. ఈనెల 26 వరకు వివిధ కార్యక్రమాలు కొనసాగుతాయని అన్నారు. అనంతరం నాయకులు, విద్యార్థులతో కలిసి స్వదేశీ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి ఆర్ బివిఆర్ఆర్ సొసైటీ చైర్మన్, అధ్యక్ష, కార్యదర్శులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వందేమాతరం ప్రతి ఒక్క భారతీయుడి గుండెల్లో దేశభక్తిని రగిలించింది

## పోలీస్ కమిషనర్ సాయి చైతన్య





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** వందేమాతరం అనే పదం ప్రతి ఒక్క భారతీయుడి గుండెల్లో దేశభక్తిని రగిలించిందని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య ఆధ్వర్యంలో 150 సంవత్సరాల వందేమాతరం గీతం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ బంకించంద్ర చట్టోపాధ్యాయ రచించిన ఈ గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ సందర్భం మనందరికీ గర్వకారణం అన్నారు. ఈ గీతం మన స్వాతంత్ర్యసమరయోధులకు ప్రేరణ గా నిలిచినట్లే నేటి తరం యువతకు దేశప్రేమ కర్తవ్యనిష్ట ఐక్యత అనే విలువలను స్ఫూర్తిగా అందిస్తుందని తెలిపారు.ఈ మహోత్సవ సందర్భంగా మన దేశపు తల్లి భూమికి మనమందరం వందనం చేయాలి. "వందేమాతరం " అని ఆలపించడం కేవలం ఒక గీతం పాడడం కాదు, అది మన తల్లి దేశానికి ఇచ్చే గౌరవ ప్రధమైన ప్రమాణం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డి.సి.పి (ఎ.ఆర్) రామ చందర్ రావ్, ఆఫీస్ సూపరింటెండెంటులు శంకర్, బషీర్, రిజర్వు ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్, తిరుపతి, సి.సి.ఆర్.బి సిబ్బంది, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, సెంట్రల్ కాంప్లెంటు సెల్ సిబ్బంది, డి.పి.ఓ సిబ్బంది, హెడ్క్వార్టర్స్ సిబ్బంది,హోమ్ గార్డ్సు సిబ్బంది పాల్గొన్నారు.

# నాగారం సత్యనారాయణ కాలనీ మద్యం దుకాణం పై రగడ



ఇదే కాలనీలో పాత మద్యం దుకాణం పై ఎందుకు మౌనం???

భాగస్వామ్యం ఇవ్వనందుకే చంద్రారెడ్డి మద్యం దుకాణం పై తిరుగుబాటు..

జీవన్ రెడ్డి, పవన్ రెడ్డి..

నివాస ప్రాంతాల్లో మద్యం దుకాణం సరి కాదు – చంద్రారెడ్డి..





**అక్షర విజేత, కీసర నాగారం :** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ లో నూతన మద్యం దుకాణం ప్రభుత్వ లక్కీ డ్రా లో షాప్ 1. పవన్, జీవన్ కు వచ్చింది అని అన్నారు. ఇందులో భాగంగానే నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి స్థలం లీజుకు అడగగా రెంట్ కాకుండా,భాగస్వామ్యం అడిగారు.మేము అందుకు ఒప్పుకోనందుకు నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి కాలనీ వాసులనూ ఉసిగొల్పి కుట్రా పూరితంగా నిరసన కార్యక్రమం చేయిస్తూ, పలు విధాలుగా అడ్డంకులు సృష్టిస్తున్నారు. సత్యనారాయణ కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సెక్యూరిటీ గార్డ్స్ ను ఏర్పాటు చేస్తామని, అలాగే ఈ మెయిన్ రోడ్డులోని సిసి కెమెరాలను కీసర పోలీస్ స్టేషన్ కు అనుసంధానం చేసి సెక్యూరిటీ కల్పిస్తామని కాలనీ వాసులుకు తెలియచెప్పడం జరిగింది.శుక్రవారం రోజు నిరసన కార్యక్రమం లో పూర్తిగా సత్యనారాయణ కాలనీ వాసులు లేకుండా కూడా రోడ్డు మీద నుంచి కొంత మంది రోజు వారి కూలీలను తీసుకొచ్చి, చంద్రారెడ్డి తన స్వార్ధ కోసం కాలనీ లో అలజడులు సృష్టించి ఈ నూతన మద్యం దుకాణం పై లేనిపోని వదంతులు కలగచేస్తున్నాడు. ఇక్కడా ఉన్నా ప్రైవేట్ పాఠశాల కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం దూరం లో ఉంది. మరియు ఇదే కాలనీ లోని రోడ్డు నెంబర్ 12 లో పాత మద్యం దుకాణం చంద్రారెడ్డి ప్లాట్ లో ఉంది. ఆ పాత మద్యం దుకాణం వెనకాల చైతన్య ప్రైవేట్ పాఠశాల కూడా ఉంది అయినా ఆనాడు ఎలాంటి అభ్యంతరం కాలనీ వాసులు తెలపలేదు. ఈ రోజు అభ్యంతరం తెలుపుతున్నారు అంటే అది కేవలం చంద్రారెడ్డి కుట్ర పూరితమే అని పవన్ రెడ్డి,జీవన్ రెడ్డి అన్నారు.ఈ కొత్త మద్యం దుకాణం అన్ని విధాల ప్రభుత్వ నియమ నిబంధనల కు అనుగుణంగా సంబంధిత శాఖ అనుమతి తో వైన్స్ షాప్ ప్రారంభం చేయబడుతుంది అని పవన్ రెడ్డి, జీవన్ రెడ్డి ప్రెస్ మీట్ లో తెలిపారు.మాజీ చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ.. సత్యనారాణ కాలనీ లో దాదాపుగా 400 పై చిలుకు కుటుంబాలు నివసిస్తున్నారు. పిల్లలకు,మహిళలకు భద్రత విషయంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున ఈ మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దు అని నిరసన వ్యక్తం చేస్తున్నామని మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, కాలనీ వాసులు తెలిపారు.

## గజ్వేల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సామూహిక వందేమాతర గేయాలపన గేయం

వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి

గజ్వేల్ ఏసిపి నరసింహులు



**అక్షర విజేత గజ్వేల్ :** దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో జాతీయ కవి, రచయిత బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయం 150 ఏండ్లు అయిన సందర్భంగా గజ్వేల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో గజ్వేల్ ఏసిపి నరసింహులు, గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, పోలీస్ అధికారులు సిబ్బందితో కలిసి వందేమాతరం గేయాన్ని సమూహంగా ఆలపించాడం జరిగింది.

## మైనార్టీ ఓట్ల కోసం బీఆర్ఎస్ నేతలు కసరట్టు..





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** జూబ్లీహిల్స్ నియోజకవర్గం బై ఎలక్షన్ లో మైనార్టీ ఓట్లు కీలకంగా మారినట్లు కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. ఎర్రగడ్డ డివిజన్ సుల్తాన్ నగర్,నేతాజీ నగర్ మసీదుల్లో ప్రార్థన అనంతరం కరపత్రాలు పంచి ప్రచారం నిర్వహించారు. ఉప ఎన్నికల్లో గులాబీ పార్టీని గెలిపించాలని అభ్యర్థించారు. ఎర్రగడ్డ డివిజన్ 401,402,403,404,405,406,407 బూత్ ల్లో జోరుగా ప్రచారం చేసి ఓటర్లను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జ్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, బోయిన్పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, హరినాథ్, పోచయ్య ఇర్ఫాన్ భాయ్ మట్టి శ్రీను, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు .

## చెట్ల కొమ్మల తొలగింపు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయినిపల్లి డివిజన్ పరిధిలోని కరెంటు కు అంతరాయం కలిగేలా ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించిన ట్లు బీజేపీ నేత తిరుపతి తెలిపారు. స్థానిక సమస్యల పై ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించారని వివరించారు. ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు ఎనుగుల తిరుపతి, బిజెపి నాయకులు గోవిందు బాలరాజు, రాజు ముదిరాజ్, ఇగుర్ల మల్లేష్,దగ్గురాజు, ఒగ్గు శ్రీధర్, వేముల నరసింహ, ఇట్టబోయిన శ్రీను, మునిపాల శ్రీనివాస్,చరణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలి

జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి





**అక్షరవిజేత,పాపన్నపేట :** హైదరాబాద్– జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా సుల్తాన్ నగర్ 399 వార్డులో శుక్రవారం మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి బిఆర్ఎస్ టీం తన అనుచరగణంతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటా తిరుగుతూ బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కారు గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్రమంలో శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరి సోదరులకు షాది ముబారక్ లాంటి మరెన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్ దే నన్నారు. ఈ కాలనీ అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ చేసిన సేవలను గుర్తించి మాగంటి గోపీనాథ్ మరణించినందున వారి భార్య ఐన మాగంటి సునీతను అత్యంత మెజారిటీతో గెలిపించాలని కాలనీ ముస్లిమ్స్ సోదరులను సోదరీలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు కుమ్మరి జగన్, లింగాయపల్లి మాజీ ఎంపిటిసి కొత్త వెంకటేశం, నవీన్ గౌడ్, ఘనపురం శ్రీనివాస్ గౌడ్, దండోళ్ల సామెల్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయి పోటీలు



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో శుక్రవారం రోజు మండల స్థాయిలో ప్రధానోపాధ్యాయులు సంఘము టి సాట్ ఆధ్వర్యంలో మూడు రకాల పోటీలు 6తరగతి నుండి 10తరగతి వరకు చదువుచున్న విద్యార్థులకు పోటీలు నిర్వహించడం జరిగింది.అందులో క్విజ్ పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం ఉపన్యాసంపోటీ లో వర్షిత 9వ తరగతి అమ్మాయి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి వ్యాస రచనపోటీ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరకుంట నుండి ఎల్ వైష్ణవి 10 వ తరగతి విద్యార్థి ప్రథమ స్థానం పొందినది. ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మార్కుక్ ప్రధానోపాధ్యాయులు,పాములపర్తి, దామరకుంట, చెబర్తి, అంగడికిష్టాపూర్ ఎర్రవల్లి పాఠశాల ల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## హట్టహాసంగా ఆనంద్ బాబు పుట్టినరోజు వేడుకలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** బోయినిపల్లి మార్కెట్ లో సంబరాలు అంబరాన్ని తాకాయి. మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు పుట్టినరోజు సందర్భంగా సందడి నెలకొన్నది. అట్ట హాసంగా నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరయ్యారు. మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు వేడుకల సందర్భంగా భారీ గజమాలను ఆనంద్ బాబుకు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఒకవైపు డీజే చెప్పులు, మరోవైపు టపాసులు పేల్చి సందడి చేశారు. మైనంపల్లి యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో మైనంపల్లి యూత్ ఫోర్స్ నాయకుడు మున్నా, మల్కాజ్గిరి కాంగ్రెస్ నాయకులు ప్రేమ్, ఫరూక్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి వందేమాతర గీతాలాపన





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని 3వ టౌన్ పరిధిలోని విద్యార్థులతో కలిసి టౌన్ సిఐ శ్రీనివాస్ రాజు, ఎస్సై హరిబాబు, సిబ్బంది వందేమాతరం గీతాలాపన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వందేమాతరం అనే పదం ప్రతి ఒక్క భారతీయుడి గుండెల్లో దేశభక్తిని రగిలించిందని అన్నారు. బంకించంద్ర చట్టోపాధ్యాయ రచించిన ఈ గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్నసందర్భంగా మనందరికీ గర్వకారణం అన్నారు. ఈ గీతం మన స్వాతంత్ర్యసమరయోధులకు ప్రేరణ గా నిలిచినట్లే,నేటి తరం యువతకు దేశప్రేమ కర్తవ్యనిష్ట ఐక్యత అనే విలువలను స్ఫూర్తిగా అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు నీళ్ల డబ్బాలు అందజేసిన కార్యదర్శి

వందేమాతరం 150 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా అందించారు.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మండలంలోని ముకునూరు గ్రామపంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ వందేమాతరం 150 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా ముకునూరు గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు ఎండలో పనిచేస్తున్నందున వారికి దాహం వేసినప్పుడు మంచినీళ్లు తాగుటకు సొంత డబ్బులతో వారికి నీళ్ల డబ్బాలు అందజేశారు.

## ఉప ఎన్నికల ప్రచారంలో బోర్డు నామినేటెడ్ సభ్యురాలు





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని బిజెపి రాష్ట్ర నాయకుడు నర్మదా మల్లికార్జున్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జూబ్లీహిల్స్ అసెంబ్లీ పరిధిలోని రహెమత్ నగర్,బోరబండ,శ్రీ రామ్ నాగర్ కాలనీలో పాదయాత్ర నిర్వహించి ప్రచారంలో పాల్గొన్నటట్లు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమానికి స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్, నిజామాబాద్ శాసనసభ్యులు ధనపాల్ సూర్య నారాయణ,శాసనమండలి సభ్యులు మల్కా కొమరయ్య , మహంకాళి జిల్లా స్పోక్ పర్సన్ బి ఎన్ శ్రీనివాస్, కంటోన్మెంట్ బీజేపీ వార్డ్ అధ్యక్షులు ప్రతీక్ జైన్,అరుణ, కంటోన్మెంట్ బీజేపీ మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ మండల ప్రజలకు ఆర్టీసీబస్సుతో ఎంతో సౌకర్యం



**అక్షరవిజేత,రాయికల్:** రాయికల్ పట్టణ నాయకులు జగిత్యాల జిల్లా కేంద్రం నుండి రాయికల్ పట్టణ కేంద్రానికి రాత్రి 9 గంటల తర్వాత ఆర్టీసీ బస్సును పునరుద్ధరించుటకు కృషి చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా:ఎం సంజయ్ కుమార్, ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పన లను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాత్రిపూట (నైట్ హాల్ట్ )ఆర్టీసీ బస్సుతో మండల, పట్టణ ప్రజలకు చాలా లాభమైందని, తెలంగాణరాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు గాని ఇతర పట్టణాలకు వివిధ పనుల నిమిత్తం వెళ్లే ప్రజలకు ఉదయం 5 గంటలకు చాలా సౌకర్యవంతం, లాభదాయకంగా ఉందని అన్నారు. కృతజ్ఞతలు తెలిపిన నాయకులు రాయికల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాండ్లు, మాజీకోఆప్షన్ సభ్యులు పిప్పోజి మహేంద్ర బాబు,గంగాధర్,రవీందర్,రమేష్, మోరహనుమాన్లు(అలేఖ్య),వెంకటి, గంగన్న, నారాయణ తదితరులు ఉన్నారు.

## వందే మాతర గీతం 150 సంవత్సరాల ఉత్సవంలో





**అక్షర విజేత. వాజేడు :** వాజేడు నాగారం ఉన్నత పాఠశాల విద్యార్థులు 150 అడుగుల జాతీయ పతాకంతో ర్యాలీ చేయడం జరిగింది. అనంతరం ఉదయం 10.00 గంటలకు వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్ర కూడలిలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు,పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు,గ్రామ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని వందేమాతర గీతాలాపన చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయి పోటీలు

**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో శుక్రవారం రోజు మండల స్థాయిలో ప్రధానోపాధ్యాయులు సంఘము టి సాట్ ఆధ్వర్యంలో మూడు రకాల పోటీలు 6తరగతి నుండి 10తరగతి వరకు చదువుచున్న విద్యార్థులకు పోటీలు నిర్వహించడం జరిగింది.అందులో క్విజ్ పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం ఉపన్యాసంపోటీ లో వర్షిత 9వ తరగతి అమ్మాయి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి వ్యాస రచనపోటీ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరకుంట నుండి ఎల్ వైష్ణవి 10 వ తరగతి విద్యార్థి ప్రథమ స్థానం పొందినది. ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మార్కుక్ ప్రధానోపాధ్యాయులు,పాములపర్తి, దామరకుంట, చెబర్తి అంగడికిష్టాపూర్ ఎర్రవల్లి పాఠశాల ల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో ఉపాధ్యాయుడి పుట్టిన రోజు వేడుకలు





**అక్షర విజేత గజ్వేల్:** పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీధర్ మర్కూక్ మండల పరిధిలో గల చేబర్తి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు.శుక్రవారం నాడు తన పుట్టిన రోజు సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో కలిసి కేకు కట్ చేసి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.అనంతరం తన సొంత ఖర్చులతో మొక్కలను తీసుకువచ్చి పాఠశాల ఆవరణలో నాటారు.అలాగే మర్కూక్ మండల పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శ్రీధర్ కు కేకు ను కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు,పీఆర్టీయూ మండలాధ్యక్షులు శ్రీనివాస రావు,ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయస్వామి నూతన ఆలయ నిర్మాణానికి భూమి పూజ



**అక్షరవిజేత,రాయికల్:** రాయికల్ మండలం వడ్డెలింగాపూర్ గ్రామంలో శుక్రవారం నాడు ఆంజనేయస్వామి నూతన ఆలయమునకు చెరుకు మహేశ్వరశర్మ పండితులు వేద మంత్రాలతో శాస్త్రోక్తముగా ప్రత్యేక పూజలతో శంకుస్థాపనాది కార్యక్రమాలు నిర్వహించారు. శంకుస్థాపన కార్యక్రమంలో యాచమనేని మునిందర్ రావు సరళ, మాజీ సర్పంచ్ పాలకుర్తి రవి గౌడ్,మధుయాదవ్, నాగుల రాజేశం, అనుపురం మురళి, ఎదురుగట్ల సత్తన్న బద్దంలింగారెడ్డి, గడ్డంరాజారెడ్డి, యాచమనేని సత్యం రావు, వేణు, నాగులరాజు, పైడిమల్లరవి,బోర్ర గళ్ళరాజేశం, బోర్ర గళ్ళ గంగన్న తదితరులు పాల్గొన్నారు

# ముత్యాల పందిరి సేవలో అనంతపద్మనాభుడు

## పెద్ద ఎత్తున ముత్యాల పందిరి సేవలో పాల్గొన్న భక్తులు







**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ఉత్సవాల్లో భాగంగా వికారాబాద్ జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న అనంతగిరి కొండలలో వెలిసిన అనంత పద్మనాభ స్వామి శుక్రవారం ముత్యాల పందిరి సేవలో దర్శనం ఇచ్చాడు. భక్తులు మెట్ల మార్గంలో గుండంలో స్నానం ఆచరించి స్వామివారి దర్శనం చేసుకున్నారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో భగవద్గీత పారాయణం నిర్వహించారు. అనంత పద్మనాభుని దర్శించుకోవడం వల్ల తమ తమ కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పద్మనాభం, ఈవో నరేందర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాయినిగూడెం వద్ద రోడ్డు భద్రత చర్యలు

## పోలీసుల ముందడుగు





**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామం సమీపంలోని కోదాడ%-%జడ్చర్ల జాతీయ రహదారి పై తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై స్పందించిన గరిడేపల్లి పోలీసులు రహదారి భద్రతకు కృషి ప్రారంభించారు. ఎస్సై చలిగంటి నరేష్ ఆధ్వర్యంలో గ్రామస్థులు, దాతల సహకారంతో రహదారిపై స్టాప్ బారికేడ్లు ఏర్పాటు చేశారు. వాహన వేగాన్ని నియంత్రించడం, డ్రైవర్లకు జాగ్రత్త సూచనలు అందించడం ఈ చర్యల ముఖ్య ఉద్దేశ్యంగా పోలీసులు తెలిపారు. ఎస్సై చలికంటి నరేష్ మాట్లాడుతూ %-% "జాతీయ రహదారి అయినప్పటికీ గ్రామం వద్ద వాహనాలు అధిక వేగంతో రావడం వల్ల పలు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ బారికేడ్లు వేగాన్ని తగ్గించి, ప్రమాదాలను తగ్గించడంలో ఉపయోగపడతాయి" అన్నారు. గ్రామాల వద్ద రహదారిపై వేగాన్ని తగ్గించాలి హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి రాత్రి వేళల్లో హై బీమ్ ఉపయోగాన్ని తగ్గించాలి గ్రామ యువకులు, ప్రజలు పోలీసుల ఈ భద్రతా చర్యలను అభినందిస్తూ, రహదారి ప్రమాదాలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కుక్కల గుంపు అడ్డొచ్చి ఆటో బోల్తా...



**అక్షర విజేత: చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన జేరిపోతుల వెంకట్ అనే ఆటో డ్రైవర్ తన ఆటోలో కూలీలను సాయంత్రం తిరిగి ఇంటికి తీసుకొస్తుండగా సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలకుంటపల్లె క్రాసింగ్ వద్ద ప్రమాదవశాత్తు కుక్కలను తప్పించబోతుండగా ఆటో బోల్తా కొట్టడంతో కట్ల లచ్చవ్వ(65) అనే కూలీ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది.ప్రమాదానికి గురైన ఆటోలో డ్రైవర్ తో సహా ఐదుగురు ప్రయాణిస్తుండగా పలువురికి స్వల్ప గాయాలయి త్రుటీలో ప్రాణపాయం తప్పిందని స్థానికులు చెబుతున్నారు. ముదిమాణిక్యం నుండి నిత్యం కూలీలు తీగలగుంట పల్లెకు కూలీ పనులకు వెళ్తుంటారు.ఇంటికి తిరిగి వస్తుండగా రోడ్డుపై దాదాపు పది కుక్కలు అడ్డురాగా వాటిని తప్పించబోయే పరిస్థితుల్లో ఆటో ప్రమాదానికి గురైనట్లు ఆటోడ్రైవర్ వెంకట్ తెలిపారు. సమాచారం తెలుసుకున్న కోహెడ పోలీసులు అక్కడికి చేరుకొని,మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలి







## చదువుతో పాటు కళలు, క్రీడాల్లో రాణించాలి

## యువత కళా నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి వేదిక యువజనోత్సవాలు

**అక్షర విజేత :** జిల్లా స్థాయి యువజనోత్సవాలు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అడిషినల్ కలెక్టర్ సీతా రామారావు , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల పల్లెల్లోని యువతలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేందుకు తెలంగాణ ప్రభుత్వం యువజన ఉత్సవాలకు శ్రీకారం చుట్టిందని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. చదువుతో పాటు కళలు, కళా ప్రదర్శనలు ఆటల్లో యువతను ప్రోత్సహిస్తోంది. అందులో భాగంగా ఏడు కేటగిరీల్లో ప్రదర్శనలకు అవకాశం ఇస్తూ జిల్లా స్థాయి యువజన కళాకారుల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలని, లక్ష్యాలను సాధించేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా, స్పోర్ట్స్ అధికారి వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్, చివ్వేంల మండల పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, ఆత్మకూర్ ఎస్ మండలంలో ఫ్లోక్ (డాన్స్) కే నాగజ్యోతి జి ప్రవళిక డి సింధు జి గీతగా ఏ చైతన్య డి కవిత డి భవ్య శ్రీ జి అక్షిత బి సింధు సిహెచ్ ఇ నిశిత (పోయెట్రీ )కే శ్రావణ్ కుమార్ కే నాగజ్యోతి ఏ చైతన్య లక్ష్మి( డ్రాయింగ్) జీ గణేష్ కే చందన ( సైన్స్ మేల) డి దత్త సాయిరామ్ కే శ్రావణ్ కుమార్ పట్టణ అధ్యక్షుడు యండి అంజద్ అలి, డీసీసీ అధికార ప్రతినిధి కుందామల్ల శేఖర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, చెంచల నిఖిల్ నాయుడు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వై యాదయ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హోరా హోరీగా పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు













## ఐ గెలుపు కోసం పోటుపడుతున్న గురుకులాల జట్లు

## ఐ మన గురుకులాల క్రీడాకారులు ముందంజలో ఉండాలి.

## జోనల్ అధికారి దేవసేన

**అక్షర విజేత,ములుగు జిల్లా ప్రతినిధి:-** మన టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ గురుకులాల క్రీడాకారులు ప్రతిభ కనబరిచి ముందంజలో ఉండాలని కాళేశ్వరం జోన్ జోనల్ అధికారి దేవసేన అన్నారు. జాకారంలో 11వ జోనల్ క్రీడలు రెండవ రోజు కొనసాగుతుండగా,ముఖ్య అతిథులుగా కాళేశ్వరం జోన్ జోనల్ అధికారి దేవసేన ములుగు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి చంద్రకళ, సీఐ సురేష్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్,లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా క్రీడాకారులందరూ ఉపాధ్యాయ బృందం వందేమాతర గీతాన్ని దాదాపు 1100 మంది పాడి ఆకర్షన గానిలిచారు.ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మెమొంటో మెడల్ అందజేశారు. జాకారం గురుకుల డాక్టర్ సిహెచ్ రాములు ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి క్రీడాకారులకు మందులు పంపిణీ చేశారు.అండర్ 14 చెస్ విభాగంలో జైపూర్ ప్రథమ స్థానం కాసిపేట రెండో స్థానం అండర్ 17 జైపూర్ ప్రథమ స్థానం కోట పల్లి రెండవ స్థానం అథ్లెటిక్స్ విభాగంలో 100 మీటర్స్ సాయిచరణ్ బెల్లంపల్లి ప్రథమ స్థానం కార్తీక్ సిర్పూర్ ద్వితీయ స్థానం అండర్ 17 రంజిత్ ఏటూరు నాగారం మొదటి స్థానం సాయికుమార్ ఆసిఫాబాద్ రెండో స్థానం లక్ష్మణ్ కాసిపేట మూడవ స్థానం అండర్ 19 సాత్విక్ మంతనీ మొదటి స్థానం నటేష్ మంచిర్యాల్ రెండవ స్థానం గౌతం ఆసిఫాబాద్ మూడవ స్థానం గెలుచుకున్నారు 400 మీటర్స్ కార్తీక్ సిర్పూర్ మధు కాస్పేట్ రాజు జాకారం ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు గెలుపొందారు లాంగ్ జంపులో అండర్ 14 మధు కాసిపేట మొదటి స్థానం కార్తీక్ సిర్పూర్ ద్వితీయ స్థానం రాజు తృతీయ స్థానం చరణ్ కాసిపేట రామ్ చరణ్ పెద్దపెల్లి తృతీయ స్థానం అండర్ 19 మొదటి స్థానం సాత్విక్ జైపూర్ ద్వితీయ స్థానం సాయికిరణ్ ఆసిఫాబాద్ గెలుచుకున్నారుఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు పిడి వెంకట్ రెడ్డి, డి సి వో లు బిక్షపతి, జె.యాదగిరి, స్టాఫ్ సెక్రెటరీ యాదగిరి,వైస్ ప్రిన్సిపాల్ పిచ్చి రెడ్డి ప్రభాకర్ సురేష్ బాబు శ్రీను సుధాకర్ పిడి వెంకటరెడ్డి పి ఈ టి చంద్రమౌళి ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రసాద్ యాదగిరి రామచంద్రం రజిని బ్రహ్మచారి సంపత్ ఆనంద్ మమత పుల్లయ్య దయానంద్ ముఖేష్ శ్రీనివాస్ డాక్టర్ రాములు సదయ్య,పిడి లు, పీఈటి లు,తదితరులు పాల్గొన్నారు

# గంజాయిని సేవించడం నేరం

## ఐదు గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

## తెలకపల్లి ఎస్ఐ నరేష్



**అక్షరవిజేత ,తెలకపల్లి :** నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల కేంద్రంలో గంజాయికి బానిసలైన నిందితులను పోలీసులు అరెస్టు చేశారు డి.ఎస్.పి శ్రీనివాస్ యాదవ్, సీఐ అశోక్ రెడ్డి, ఎస్ఐ బి నరేష్, శుక్రవారం రాత్రి పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించి కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు స్థానికంగా, విజయ్ కి చెందిన వెంచర్లో నలుగురు యువకులు ఓ మైనర్ బాలుడు గంజాయి సేవిస్తుండగా సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలం వెళ్లి గంజాయి సేవిస్తున్న యువకులు గణేష్, నారాయణ, చరణ్, అంజిత్, మరో మైనర్ బాలుడిని అరెస్టు చేశారు, నిందితులు నాగర్ కర్నూల్ కు చెందిన రేణు కుమార్, విశ్వాస్ , వంశీ, సందీప్, ద్వారా గంజాయి కొనుగోలు చేసినట్లు తెలిపారు, నిందితులను కోర్టు ద్వారా రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు, అదేవిధంగా తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల శ్రద్ధ వహించి మత్తు పదార్థాలకు దూరంగా ఉంచాలని సూచించారు.


# సమాజ పరిణామ ప్రతిబింబం

'కృష్ణశాస్త్రి బాధ ప్రపంచానికి బాధ. ప్రపంచపు బాధ అంతా శ్రీశ్రీ బాధ.' అని చలం మహా ప్రస్థానానికి రాసిన ముందుమాటలో చెప్తాడు. తను వ్యక్తిగతంగా వంపి ప్రపంచానికి పంచడం ఒక పద్ధతి. తన ముందు జరుగుతున్న అనేక విషయాలకు సంచలించి, దాన్ని అక్షరబద్ధం చేయడం ఇంకో పద్ధతి. ఈ రెండవ బాధే నేటి అన్ని అస్తిత్వ వాదాలకు మూలం. అన్ని ఉద్యమాలకు, ప్రశ్నలకు హేతువుగా నిలిచేదిదే. ఒక అణచివేతకు సమాధానంగా, ఒక ప్రశ్నకు నిలువెత్తు జవాబుగా సాహిత్యం రావడం, ప్రథమంగా కవిత్వం రావడం తెలుగు సాహిత్యంలో, లేక భారతీయ సాహిత్యంలో, ఆ మాటకొస్తే ప్రపంచ సాహిత్యంలో ఎక్కడైనా జరుగుతున్నదే. 'తనకు ప్రపంచానికి సామరస్యం కుదిరేదాకా కవి చేసే అంతర్ బహిర్ యుద్ధారావమే కవిత్వం' అంటూ అదే ముందుమాటలో చలం చెప్పిన నిర్వచనం ఈ సామాజిక బాధ నుంచి పొటమరించిందే. ఒకప్పటి అస్వతంత్ర భారతదేశంలో భారతీయత అవమానించబడింది. ఇది ముక్కలుగా ఉండే దేశమే గాని, దీనికి అస్తిత్వం లేదన్నారు పరపాలకులు. అట్లాంటి అధికృత వ్యక్తీకరణకు సమాధానంగా వచ్చిందే. ఈ పునర్జీవన ఉద్యమం చరిత్ర రచనతో ప్రారంభమై సాంస్కృతిక అస్తిత్వం ప్రకటిస్తూ కవితా రచనై కొనసాగింది. భారతీయ సాంస్కృతిక అస్తిత్వం కోసం బండార్కర్ (1837-1925) చరిత్ర రచన చేశాడు. ఇంకా ఎందరో చారిత్రక పరిశోధకులు తెరమీదికి వచ్చారు. ఫలితంగా భారతీయ సంస్కృతిని చిత్రీకరించిన కవిత్వం వచ్చింది. రవీంద్రనాథ్ ఠాగూర్ 1861-1941 జాతీయవాదం, మానవతావాదం పునాదులుగా వికసించిన కవి. స్వతంత్రేచ్ఛ వ్యక్తం చేసిన ఆయన చూడండి. అదే సమయంలో బంకించంద్ర రాసిన వందేమాతరం ఒక సంచలన జాతీయగీతం. రవీంద్రుని జనగణమన ఇప్పటికీ మనకు నిత్య స్మరణీయం. ఇదే కోవలో కవిత్వం రాసిన సరోజినీ నాయుడు రాసిన పేర్కొనదగినవి. జెండా ఊంచా రహే హమారా రాసిన శ్యామలాల్ గుప్తా, 'ఇంక్విలాబ్ జిందాబాద్' అని నినదించిన హసరత్ మొహాని, రాసిన అరబిందో ఇట్లాగా ఎందరో కవులను పేర్కొనవచ్చు. క్రమంగా ఈ జాతీయవాదం దక్షిణాది కవులకు ప్రేరణ కలిగించింది. ఆ గాలితో వాళ్లు కూడా ఈ కవిత్వం రాయడం మొదలుపెట్టారు. రాయప్రోలు, విశ్వనాథ, తుమ్మల లాంటి వాళ్లందరూ ఈ అంశం ఎత్తుకున్నారు. గురజాడలో కూడా ఈ వాదం మొలకెత్తినప్పటికీ అది ఇంకొంచెం ముందు అడుగు వేసి సామాజికవాదంగా పరిణమించడం మనం గమనిస్తాం. తెలుగు సాహిత్యంలో 'భరతఖండమ్ము చక్క ని పాడియావు' అనే పద్యం జాతిని ఉద్రూతలూగించింది. కానీ, ఈ చైతన్యంలో ద్రావిడ స్పృహ, లేక దక్షిణాది అస్తిత్వ స్పృహ లోపించింది. జన గణ మన గీతంలో కూడా దక్షిణాది స్పృహ నామమాత్రమే. దక్షిణభారతం కూడా తన అస్తిత్వం ప్రకటించుకోవలసిన అగత్యం ఏర్పడింది. ఫలితంగా దక్షిణ భారతం తన చరిత్రను సంస్కృతిని స్మరించుకున్నది. దక్షిణాత్యుల ఆత్మ స్పృహతో నీలకంఠశాస్త్రి లాంటి రచనలు ఉత్ప్రేరకంగా నిలిచాయి. ఇలాంటి రచనలు ఎన్నో వెలువడ్డాయి. తెలుగుదేశంలో ఖండవల్లి లక్ష్మీరంజనం, బాలేందు శేఖరం, సురవరం ప్రతాపరెడ్డి లాంటి రచయితల చారిత్రక, సాంస్కృతిక స్పృహ అనితరంగా పనిచేసింది. ఈ స్పృహే తెలుగు కవిత్వంలో ప్రవేశించింది. 'గోదావరి పావనోదార వాః పూర మఖిలభారతము మాదన్న నాడు' లాంటి పద్యాల సృష్టి జరిగింది. 'చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా' లాంటి పాటలు వచ్చాయి.




'తెలివిగలవాళ్లంతా తెలుగోళ్లే' అన్న దురభిమానం విస్తరించింది. కానీ, అందులో తెలంగాణ స్పృహ లోపించింది. తెలంగాణలో కవులు లేరని శూన్యవాదం తలెత్తింది. సురవరం గోల్కొండ సం చిక దీన్ని సవాలు చేసింది. తర్వాత దాశరథి 'నా తెలంగాణ కోటి రత్నాలవీణ' అని గర్జించాడు. క్రమంగా తెలంగాణ చైతన్యం విస్తరించింది. తన స్వీయ అస్తిత్వం ప్రకటించింది. శంకరంబాడి సుందరాచారి రాష్ట్ర గీతంలో తెలంగాణ ప్రస్తావన నామమాత్రం కావడంతో తెలంగాణ కవి ప్రశ్నించిండు. సంగనభట్ల నరసయ్య, సుంకిరెడ్డి నారాయణరెడ్డి, సంగిశెట్టి లాంటి అనేకమంది చరిత్ర రచయితలు బయల్దేరారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం తెలంగాణ జాగృతి, శ్రీ రామోజు హరగోపాల్, వేముగంటి మురళి లాంటి చారిత్రక పరిశోధకులతో చరిత్ర రాయించింది. బతుకమ్మ, బోనాలు, బొడ్డెమ్మ తెలంగాణ సాంస్కృతికతను ప్రతిఫలించాయి.తెలంగాణ కవిత లాంటి అనేక కవితా సంకలనాలు తెలంగాణ అస్తిత్వాన్ని ప్రకటించాయి.

# హాస్య ఔషధం.. ఈ 'జాతి రత్నాలు'



ఈ పుస్తకం తెరిస్తే ఒక్కోసారి అనిపిస్తుంది, అబ్బ ఏం పుస్తకం చదివామని, ఎందుకింత ఆలస్యంగా తెరిచామని. అయినా అంతలోనే ఆనందపడతాం. లేదు లేదు ఉబ్బితబ్బిబ్బవు తాం.. ఇప్పుడైనా చదివామని. అదిగో అంతలా హాస్య పరవశంలోకి తీసుకెళ్తుంది మరి. రచయిత గోపి ఏ సమయం లో రాశారో, ఎంతలా నవ్వుకుంటూ రాశారో పాఠకులను నవ్వించడానికి. హాస్యమే ప్రధాన ఎజెండాగా, పాఠకులను నవ్వించడమే ముఖ్యాంశంగా ఇటీవల ఆవిష్కృతమైన పుస్తకమే ఈ 'జాతి రత్నాలు'. తాను పనిచేసే వృత్తి తాలూకు ప్రభావం మనిషిపై పడటం అత్యంత సహజం. అందుకు రచయిత గోపిరెడ్డి అతీతులని చెప్పవచ్చు. వృత్తిరీత్యా పోలీసు అయిన రచయిత ఆ ప్రభావానికి ఏ మాత్రం లోనుకాలేదు. 'పోలీసులు కఠినంగా ఉంటారు, వాళ్లకు మనసనేది ఉండదు, వాళ్లకింక నవ్వించడం ఏం తెలుసు' అనేవారు ఇకపై తమ నోటికి తాళం వేసుకోవాల్సిందే. నేటి సాంకేతిక పరిజ్ఞాన వినియోగంలో కొండెక్కిన ప్రజలకు హాస్యం అందించి నేలదారిని చూపిన ప్రతిభాత్మక రచయిత ఈ గోపి సార్. ఆయనకు రాంబాబు ఎక్కడ దొరికాడో, ఎలా పట్టుకున్నారో గానీ రాంబాబుకు పాఠకులు కృతజ్ఞతాబద్ధులవ్వాల్సిందే. జాతి రత్నాలులో మొత్తం 34 కథలున్నాయి. ఇందులో ప్రతికథా ఒక హాస్యాణిముత్యమే. వెతికినోళ్లకు దొరికినంత హాస్యం. సన్మాన సౌరభంలో కథలో 'రాజకీయాల్లో మాత్రం కిరాణం మర్చంట్ స్థాయి దాటలేదు, సరస సన్మానాలు అనే సబ్జెక్ట్ మీద డాక్టరేట్ సాధించారు' అనే వాక్యాలు సరసులకు నవ్వులపువ్వులు పూయిస్తాయి. సన్నాయి నొక్కులు, వక్తలు శ్రోతలు, గమ్మత్తు దొంగ, దొంగను పట్టించిన వార్త తదితర విభిన్న పేర్లతో ఉన్న కథలు నవ్వించి కడుపు కుట్టుబట్టిస్తాయి. రచయిత ఒక్కో కథను రాశాక పేరు పెట్టారో, పెట్టాక రాశారో గానీ శీర్షికకు తగ్గట్టు హాస్యాన్ని జోడించారు. చివరిదైన 'వీర బాదుడు' కథలో క్రికెట్‌కు సంబంధించిన ప్రశ్నలు జవాబులను చదివితే నవ్వకుండా ఉండలేం. హాస్య కథల్లో మొదటిదైన మైకే నా ప్రాణంలో 'ప్రభుత్వం తాటి అకాడమీని స్థాపించాలి' అనే వాక్యాన్ని సృజించారు రచయిత. ఇటువంటి వాక్య ప్రయోగాలు ఈ పొత్తంలో కోకొల్లలు. ఇటీవల వెలువడిన పుస్తకాలలో హాస్యంలో శిఖరాయమానమైన పుస్తకం ఈ జాతిరత్నాలని అనవచ్చు.

## ది ఆల్కెమిస్ట్ జీవితానికి పరుసవేది



'ది ఆల్కెమిస్ట్' సుప్రసిద్ధ బెజిల్ రచయిత పాలో కొయిలో నవల. ఇందులో కథానాయకుడు శాంటియాగో. ఈజిప్టులో పిరమిడ్ల దగ్గర ఉన్న నిధిని సొంతం చేసుకునేందుకు అతను చేసిన ప్రయాణం, పోరాటం ఈ నవల ఇతివృత్తం. దీని ద్వారా మనంఎన్నో పాఠాలు నేర్చుకుంటాం.

### మన కలలు మనమే సాధించుకోవాలి

శాంటియాగో జీవితం మన కలల్ని మనమే తెలుసుకోవాలని నేర్పుతుంది. వాటిని సాకారం చేసుకోవడానికి మనం చేయగలిగినంతా చేయాలి. కలల సాధనలో కొంతమంది మనల్ని అర్థం చేసుకోకపోవచ్చు. కొంతమంది అండగా నిలవొచ్చు. ఏది ఏమైనా ముందుకు సాగాల్సింది మనం మాత్రమే.

### వెనకడుగు వద్దు నిధిని సాధించుకునే

ప్రయత్నంలో శాంటియాగో సాగించిన ప్రయాణంలో సవాళ్లెన్నో. అయినప్పటికీ అతను వాటికి తలవంచడు. చివరికి తాను కలగన్నది, ప్రయత్నించింది సాధించుకుంటాడు. కాబట్టి, ప్రయత్నాన్ని విడిచిపెట్టవద్దు. పరిశ్రమ నుంచి తప్పుకోవద్దు.

### వర్తమానంలో జీవించాలి

శాంటియాగో వర్తమానంలోనే జీవిస్తాడు. తాను కోల్పోయిన వాటి గురించి, సాధించేవి లేదా సాధించలేని వాటి గురించి చింతించకుండా వర్తమానంలో తనకు దక్కినదాన్ని ఆనందంగా స్వీకరిస్తాడు.

### భయాలను జయించాలి

రాటుదేలిన వాళ్లను కూడా దారి మళ్లించగలిగే, జడిపించగలిగే బలమైన భావోద్వేగం భయం. దాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలి. అప్పుడు మనల్ని ఏ శక్తీ అడ్డుకోలేదు.

### మనసు మాట వినాలి

ది ఆల్కెమిస్ట్‌లో హృదయం (మనసు) ముఖ్యపాత్ర పోషిస్తుంది. శాంటియాగో తన మనసు గందరగోళంలో పడినప్పుడు సంయమనంతో ఉంటాడు. కాబట్టి, మనసు మాట వినాలి. దానికి కారణం తెలుసుకోవాలి. దాన్ని జీవితానికి అన్వయించుకోవాలి.

### ప్రయాణం-గమ్యం

గమ్యమైన నిధి కోసం జరిగే అన్వేషణలో శాంటియాగోకు తాను చేసే ప్రయాణం కూడా ప్రధానమైనదే. కాబట్టి మనం కూడా యాత్రను ఆస్వాదించాలి. అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకోవాలి. గమ్యాన్ని చేరుకోవాలి.

### నమ్మకంలోనే శక్తి

జీవితంలో నమ్మకం చాలా ప్రధానమైనది. అతీతమైన శక్తి ఒకటి ఉందని, అది అవసరమైన వేళల్లో మనకు మార్గదర్శనం చేస్తుందని నమ్మాలి.

### కంఫర్ట్ జోన్ నుంచి

శాంటియాగో జీవితాంతం గొర్రెల కాపరిగా బతకాలనుకుంటే అలాగే బతికేసేవాడు. ఆ జీవితం నుంచి బయటపడి నిధిని సాధించుకునేందుకు అతను తన సురక్షిత ప్రదేశం (కంఫర్ట్ జోన్) నుంచి బయటికి వచ్చేస్తాడు.

### ప్రేమ అవసరం

శాంటియాగో జీవితం తీసుకుంటే గొర్రె అయినా, తాను ఇష్టపడిన ఫాతిమా విషయంలో అయినా చివరి వరకు అన్నీ ప్రధానంగానే ఉంటాయి. ఏ రూపంలో అయినా సరే ప్రేమ మన కలల్ని సాకారం చేసుకోవడంలో, జీవితంలో మరింత ఉత్తమంగా నిలవడంలో ప్రేరణనిస్తుంది.

## హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాల్లో భూ ప్రకంపనలు



తెలుగు రాష్ట్రాల్లో బుధవారం తెల్లవారుజామున భూ ప్రకంపనలు భయాందోళనలకు గురిచేశాయి. తెలంగాణలో హైదరాబాద్, హనుమకొండ, వరంగల్, కరీంనగర్, నల్గొండ, కొత్తగూడెం, ఖమ్మంలోని చర్ల, మణుగూరు సహా పలు ప్రాంతాల్లో పలు చోట్ల భూమి స్వల్పంగా కంపించింది. అలాగే ఏపీలో విజయవాడ, జగ్గయ్యపేట, తిరువూరు, గంపలగూడెం పరిసర గ్రామాల్లో పలు సెకన్ల పాటు భూమి కంపించింది. బుధవారం ఉదయం 7.20 గంటల నుంచి 7.27 గంటల ప్రాంతంలో వివిధ ప్రాంతాల్లో కొద్ది సెకండ్ల పాటు భూమి కంపించిందని చెబుతున్నారు. తెలంగాణలోని ములుగులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. ప్రకంపనల తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.3గా నమోదైంది. దాదాపు 20 ఏళ్ల తర్వాత తెలంగాణలో 5.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. భూ ప్రకంపనలతో తెలుగు రాష్ట్రాల ప్రజలు ఉలిక్కిపడ్డారు. దీంతో ప్రజలు భయంతో ఇళ్లు, అపార్ట్‌మెంట్ల నుంచి బయటకు పరుగులు తీశారు.. ఏం జరుగుతుందో తెలియక భయాందోళనలకు గురయ్యారు.


# పేరులోనే అంతా ఉంది




మార్పు శాశ్వతం అనే చమత్కారాన్ని మనం తరచూ వింటూనే ఉంటాం. తెలుగు సాహిత్యంలో ఈ మార్పును కవులు బాగానే ఒంటపట్టించుకున్నారు. ముఖ్యంగా తమ కవిత్వ సంకలనాల శీర్షికల విషయంలో ఈ మార్పు కనిపిస్తుంది. ఇంతకుముందు అంటే రెండు, మూడు దశాబ్దాల క్రితం అన్నమాట.. కవిత్వ సంకలనాలకు మూస టైటిళ్లు ఉండేవి. తాము రాసిన కవితల్లో ఓ కవిత పేరే సంకలనానికి పెట్టేవారు. ఇది ఇప్పుడూ కొనసాగుతోంది కానీ, ఆ కవితకు పెడుతున్న శీర్షికే కొత్తగా, ఆకర్షణీయంగా ఉంటోంది. ముఖ్యంగా ఓ దశాబ్దం నుంచి కవుల్లో ఈ మార్పు చాలా స్పష్టంగా కనిపిస్తోంది. ఇదే మార్పు కోరిన తరంగా కనిపిస్తోంది. 'ఒక వెళ్లిపోతాను' అని ఎం.ఎస్.నాయుడు తన కవిత్వ సంకలనానికి అందులోని ఒక పద్యం పేరే పెడితే తెలుగు సాహిత్య లోకమంతా చాలా ఆశ్చర్య పోయింది. ఆ కవిత్వ సంకలనాన్ని ఆవిష్కరించిన ప్రముఖ కవయిత్రి విమల అయితే, ఆ పేరు చూసి కవిత్వంలో ఎన్ని మార్పులు వస్తున్నాయో అని ఆశ్చర్యచకితులయ్యారు. ఆ సభలోనే విమల మాట్లా డుతూ ఒక్క లైనులోనే ఓ కవితను చెబుతున్న వారూ ఉన్నారన్నారు. ఇదీ నేటి కవిత్వ భాష. ఇక ప్రసేన్ అయితే తన మూడు కవిత్వ సంకలనాలకు పెట్టిన పేర్లు చూసి ఆ కవిత్వం చదవాలనిపిస్తుంది. (కొనాలనిపిం చదు. కొట్టేసి చదవాలనిపిస్తుంది). ప్రసేన్‌కు జర్నలిస్టుగా అనుభవం ఎక్కువే కాబట్టి, అక్కడ హెడ్డిం గులు పెట్టినట్టే తన కవిత్వ సంకలనాలకు కొత్తకొత్త పేర్లు పెట్టి పాఠకులను తన వైపు తిప్పుకునేలా చేస్తున్నారా యన. అంటూ కార్పొరేట్ ప్రకటనలు వస్తున్నాయి కానీ, తెలుగు కవిత్వాన్ని మాత్రం ఆ కవర్ పేజీ, ముఖ్యంగా ఆ సంకలనానికి పెట్టిన పేరుని బట్టే చదువుతున్నారు. అంతేకాదు.. పుస్తక ప్రదర్శనల్లో కొంటున్నారు కూడా. ప్రసేన్ తన కవిత్వ సంకలనాలకు పెట్టిన పేర్లు కొందరికి కొత్తగా అనిపిస్తే ఇంకొందరికి మాత్రం గమ్మత్తుగా అనిపించాయి. నాకు భలే నచ్చాయి ఆ పేర్లు. ప్రసేన్ రాసిన ఓ కవిత్వ సంకలనం పేరు 'ఇంకా వుంది'. సృజనకారులకు ఎందులోనూ ముగింపు ఉండదు. కవి అనండి, రచయిత్రి కానివ్వండి ఏది రాసినా అంతా అసంపూర్ణమే. వాళ్లు చెప్పేందుకు ఇంకా చాలానే ఉం టుంది. బహుశా అందుకు సంకేతమే ఈ 'ఇంకా వుంది'. ఇలాంటి తాత్వికతే మరో రెండు సంకలనాల టైటిళ్లలోనూ కనిపిస్తుంది. అందులో ఒకటి 'ఎవరికి వర్తి స్తే వారికి'. ఈ కవిత్వం చదవడానికి కాసింత ధైర్యం కావాలనిపిస్తుంది. ఆ సంకలనం తెరిస్తే 'మన గురించి, మనల్ని ఉద్దేశించి ఏమైనా రాశారా, మనల్ని మన అద్దం లో చూపించారా%ß%!? లేదా తన అద్దంలో చూపిం చారా!?' అనే సంశయం ప్రారంభమవుతుంది. ఏది కనిపించినా అది ఎవరికి వర్తిస్తే వారికి అలా%ß సీనియర్ కవిగా గుర్తింపు పొందిన జూకంటి జగన్నా థం తన కవిత్వ సంకలనాలకు పెట్టిన పేర్లు కూడా భలే గమ్మత్తుగా ఉంటాయి, బాగుం టాయి. ఈ మధ్య ఖమ్మం ఈస్థటిక్స్‌వారు ఉత్తమ కవిత్వ సంకలనంగా జూకంటి రాసిన 'ఒక కప్పు చాయ్ నాలుగు మెస్సేజ్ లు'కే ప్రకటించారు. ఈ సంకలనానికి అవార్డు ప్రకటించారని తెలియగానే తొలు త ఆశ్చర్యపోయాను. జూకంటి ఇప్పటి కవి కాదు. ఇంతకుముందు కూడా తన కవిత్వ సంపుటాలకు 'ఇండియా ప్రైవేట్ లిమిటెడ్' అని, 'వాస్కో డిగామా డాట్‌కామ్' అని సరికొత్త పేర్లు పెట్టారాయన. అంటే నేటి తరంతో నాటి జూకంటి అప్‌డేట్ అవుతు న్నారనిపించింది. ఊరికే పేరేనా లోపల విషయం ఉందా అని చూస్తే చాలానే ఉందనిపిస్తుంది. ఈ కప్పు చాయ్ పద్యం 'వన్నెల వెన్నెలని చూడలేదు/ ఉదార హృదయాన్ని కనలేదు' అంటూ ప్రారంభమై మధ్యలో 'ఏమరుపాటుగా కుర్చీలో కూర్చుని/ ఒక కప్పు చాయ్ సిప్ చేస్తూ/ సెల్‌లో ఎంగిలి మెసేజ్‌లు చదువుతూ/ కొత్త ప్రపంచంలోకి ప్రవేశం/ కాకిలగ్గం డేటింగ్ చాటింగ్ చేస్తుంటాడు' అంటారు. ఎంత గొప్పగా వెటకరించారు సెల్‌ఫోన్‌లే లోకంగా బతుకుతున్న నేటితరాన్ని. కవులే కాదు.. కవయిత్రులు కూడా తమ సంకలనాలకు సరికొత్త పేర్లు పెడుతూ పాఠకులకు చేరువవుతున్నారు. తోట సుభాషిణి 'ఒకటి ఒకటి పదకొండు', మందరపు హైమావతి 'రాతిచెయ్యి' కవిత్వ సంకలనాలు తీసుకొచ్చారు. తన కవిత్వ సంకల నాలకు 'లోహనది', 'మరో దశ' వంటి సీరియస్ పేర్లు పెట్టిన వసీరా మూడో సంకలనానికి మాత్రం 'సెల్ఫీ' అని నామకరణం చేశారు. ఇది తన మూడు దశాబ్దాల కవిత్వ ప్రయాణంలో తానే తీసుకున్న సెల్ఫీ. ఎప్పుడూ అచ్చమైన కవిత్వం రాసే పసునూరి శ్రీధర్‌బాబు 'నిద్రపోని మెలకువ చెప్పిన కల' అంటూ పొయెటిక్ సంకల్పం చెప్పుకొన్నారు తన కొత్త కవిత్వానికి. తెలుగు సాహిత్యంలో చాలామందికి గురుస్థానంలోకి వచ్చిన సీనియర్ కవి శివారెడ్డి అయితే పొసగనివన్నీ కలిపి ఓ కవిత్వ సంకలనం వేశారు. అది కూడా దశాబ్దంన్నర క్రితమే. అలాగే 'పక్కకు వొత్తిగిల్లితే' ఏం జరుగుతుందో కూడా శివారెడ్డే చెప్పారు. ఎనిమిది పదుల వయసులోకి వచ్చాక అసలు సిసలు ప్రేమని కనుగొని దానికి అను ప్రేమగీతం' పాడారు. ఇంకా చాలామంది తమ కొత్త శీర్షికలు, కవిత్వ సంకలనాల పేర్లతో తెలుగు కవిత్వాన్ని వినిపిస్తున్నారు. 'పేరులోన ఏముంది' అన్నమాట కాదు నేడు వినిపిస్తున్నది.. 'పేరులోనే అంతా ఉంది' అన్నదే నేడు వినిపిస్తున్న కవిత్వం.

# కళ్లు ఎప్పటికీ ఆరోగ్యంగా ఉండాలంటే మీ దినచర్యలో ఈ మార్పులు చేసుకోండి

పూర్వ కాలంలో మన పెద్దలు 90 ఏళ్లు వచ్చినా కంటి చూపులో ఏమాత్రం తేడా ఉండేది కాదు. కానీ ప్రస్తుతం చిన్నతనం నుంచే కళ్లద్దాలను వాడాల్సిన దుస్థితి నెలకొంది. దీనికి అనేక కారణాలు ఉంటున్నాయి. మారిన జీవనశైలి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ముఖ్యంగా కంప్యూటర్లు, ఫోన్లు, టీవీ తెరలను అధికంగా చూడడం, పోషకాహార లోపం వల్లే చాలా మంది కంటి చూపు సమస్యను ఎదుర్కొంటున్నారు. అలాగే చాలా మందికి కళ్లకు సంబంధించిన సమస్యలు వస్తున్నాయి. ఇక 40 ఏళ్ల వయస్సు దాటితే చాలా మందికి కళ్లలో శుక్లాలు వస్తున్నాయని కంటి వైద్యులు చెబుతున్నారు. అయితే రోజువారి దినచర్యలో భాగంగా కొన్ని జాగ్రత్తలను పాటిస్తుంటే దాంతో కళ్లను సురక్షితంగా ఉంచుకోవచ్చు. కళ్లలో శు క్లాలు ఏర్పడకుండా ఉంటాయి. అలాగే కంటి చూపు మెరుగు పడుతుంది. ఇక ఆ జాగ్రత్తలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.



### పోషకాలు..

కంటి చూపు లోపించేందుకు, కళ్ల సమస్యలు వచ్చేందుకు ముఖ్య కారణం పోషకాహార లోపమే. కనుక పోషకాలు అధికంగా ఉండే ఆహారాలను తరచూ తీసుకుంటుండాలి. ముఖ్యంగా విటమిన్లు ఎ, సి, ఇలతోపాటు ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే ఆహారాలను కూడా తినాలి. క్యారెట్లు, ఆకు పచ్చని కూరగాయలు, ఆకుకూరలు, చేపలను తరచూ తింటుంటే పైన చెప్పిన పోషకాలు అన్నీ లభిస్తాయి. దీంతో కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి చూపు మెరుగు పడుతుంది.

### కంప్యూటర్ల ఎదుట కూర్చునే వారు..

కంప్యూటర్‌ల ఎదుట గంటల తరబడి పనిచేసేవారికి ఈ టిప్ ఎంతగానో ఉపయోగపడుతుంది. కంప్యూటర్ల ఎదుట కూర్చునే వారు ప్రతి 20 నిమిషాలకు ఒకసారి 20 అడుగుల దూరంలో ఉండే ఏదైనా వస్తువును కనీసం 20 సెకన్ల పాటు చూడాలి. దీన్నే 20-20-20 టెక్నిక్ అంటారు. ఈ చిట్కా వల్ల కళ్లపై పడే ఒత్తిడి తగ్గుతుంది. దీంతో కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. బయట ఎండలో ఎక్కువగా తిరిగేవారు కళ్లకు రక్షణ ఏర్పాటు చేసుకోవాలి. ఇందుకు గాను కూలింగ్ గ్లాసెస్‌ను ఉపయోగించాలి. ఇవి అతినీలలోహిత కిరణాల ప్రభావం కళ్లపై పడకుండా కళ్లను రక్షిస్తాయి. దీంతో కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి చూపు దెబ్బతినకుండా ఉంటుంది.

### కంటి పరీక్షలు..

ప్రతి ఏడాది కచ్చితంగా కంటి వైద్యులను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. సాధారణంగా వయస్సు మీద పడే కొద్దీ కళ్లలో శు క్లాలు వంటివి వస్తుంటాయి. కంటి చూపు కూడా మందగిస్తుంది. అలాగే గ్లకోమా వచ్చే అవకాశాలు ఉంటాయి. కనుక ఏడాదికి ఒకసారి అయినా సరే ఈ టెస్టులను చేయించుకోవాలి. ఏదైనా సమస్య ఉన్నట్లు తేలితే వెంటనే చికిత్స తీసుకోవాలి. దీంతో కళ్లను ఆరోగ్యగంగా, సురక్షితంగా ఉంచుకోవచ్చు. రాత్రిపూట నిద్రకు ముందు చాలా మంది ఫోన్లను ఎక్కువగా చూస్తుంటారు. చీకట్లో ఫోన్ చూడడం వల్ల ఫోన్ వెలుతురు కళ్లపై పడి కళ్లు ఒత్తిడికి గురవుతాయి. దీంతో కళ్లలోని ద్రవం ఆవిరై పోతుంది. కళ్లు పొడిబారి దురద పెడతాయి. కనుక కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే రాత్రి పూట ఫోన్లను తక్కువగా వాడాలి. లేదా పూర్తిగా మానేయాలి. ఇలా పలు జాగ్రత్తలను పాటించడం వల్ల కళ్లను ఎల్లవేళలా సురక్షితంగా ఉంచుకోవచ్చు.

# చలికాలంలో మీ జుట్టు రాలకుండా ఉండాలంటే ఈ నట్స్‌ను రోజూ తినండి



చలికాలంలో సహజంగానే మన శిరోజాలు చిట్లుతుంటాయి. జుట్టు బాగా రాలుతుంది. అలాగే చుండ్రు కూడా ఇబ్బందులకు గురి చేస్తుంది. దీంతో చలా మంది ఖరీదైన చికిత్సా మార్గాలను ఎంచుకుకుంటారు. ఖరీదైన షాంపూలు, క్రీములు వాడడం చేస్తుంటారు. అయితే ఇదంతా చేయాల్సిన పనిలేదు. కేవలం ఆహారంలో మార్పులు చేసుకుంటే చాలు. దాంతో శిరోజాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. శిరోజాల సమస్యల నుంచి బయట పడవచ్చు. చలికాలంలో ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. చలికాలంలో పలు రకాల నట్స్‌ను తీసుకోవడం వల్ల శిరోజాలకు చక్కని పోషణ లభిస్తుందని, దీంతో జుట్టు ఆరోగ్యంగా ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

### బాదం పప్పు, జీడిపప్పు..

బాదంపప్పులో బయోటిన్, విటమిన్ ఇ, మెగ్నిషియం సమృద్ధిగా ఉంటాయి. ఇవి జుట్టు కుదుళ్లను దృఢంగా మారుస్తాయి. జుట్టును దృఢంగా ఉండేలా చేస్తాయి. దీంతో జుట్టు సహజంగా కాంతివంతంగా మారుతుంది. ఆరోగ్యవంతమైన జుట్టు కావాలంటే రోజూ బాదంపప్పును తినాలి. కేవలం గుప్పెడు బాదంపప్పును నీటిలో నానబెట్టి రోజూ ఉదయం లేదా సాయంత్రం తినడం వల్ల జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. దీంతోపాటు చుండ్రు సమస్య నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. అలాగే శిరోజాలను ఆరోగ్యంగా ఉంచేందుకు జీడిపప్పు కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది. జీడిపప్పులో జింక్, ఐరన్ సమృద్ధిగా ఉంటాయి. దీని వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. పొడవుగా పెరుగుతుంది. జుట్టు కుదుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. శిరోజాలు దృఢంగా మారుతాయి. చలికాలంలో వచ్చే జుట్టు రాలే సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.


### హేజల్ నట్స్..

హేజల్‌నట్స్ గురించి చాలా మందికి తెలియదు. కానీ జుట్టు సమస్యలను తగ్గించేందుకు ఈ నట్స్ ఎంతగానో ఉపయోగపడతాయి. ఈ నట్స్‌లో విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి జుట్టును పొడిబారకుండా రక్షిస్తాయి. దీంతో చలికాలంలో జుట్టు తేమగా ఉంటుంది. అలాగే శిరోజాలు డ్యామేజ్ అవకుండా ఈ నట్స్ రక్షిస్తాయి. శిరోజాలను ఈ నట్స్ కాంతివంతంగా ఉంచుతాయి. చలికాలంలో ఈ నట్స్‌ను రోజూ గుప్పెడు తినడం వల్ల శిరోజాలకు ఎంతగానో మేలు జరుగుతుంది.

### బ్రెజిల్ నట్స్, వాల్ నట్స్..

మార్కెట్‌లో మనకు లభించే పలు రకాల నట్స్‌లో బ్రెజిల్ నట్స్ కూడా ఒకటి. వీటిని రోజుకు ఐదారు తింటే చాలు శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఈ నట్స్‌లో సెలీనియం సమృద్ధిగా ఉంటుంది. ఇది జుట్టు కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. దీంతో చలికాలంలో జుట్టే రాలే సమస్య నుంచి బయట పడవచ్చు. ఈ నట్స్‌ను తినడం వల్ల శిరోజాలు ఒత్తుగా, పొడవుగా పెరగడంతోపాటు కాంతివంతంగా మారుతాయి. అలాగే వాల్ నట్స్‌ను తినడం వల్ల కూడా శిరోజాలను సంరక్షించుకోవచ్చు. ఈ నట్స్‌లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి జుట్టు కుదుళ్లను లోపలి నుంచి దృఢంగా ఉండేలా చేస్తాయి. అలాగే జుట్టును దృఢంగా మారుస్తాయి. కనుక వాల్ నట్స్‌ను ఈ సీజన్‌లో రోజూ తిన్నా కూడా శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి.

# భోజరాజుగారి కొలువు



కాశీమజిలీల్లో ప్రస్తుతం సప్తమిత్ర చరిత్రలో ఉన్నాం. కాళిదాస మహాకవి రచించిన మేఘసందేశంలోని యక్షుడు కూడా ఒక ప్రధాన పాత్రగా.. ఏడుగురు మిత్రుల మధ్య ఈ కథ నడుస్తుంది. కాళిదాసు, భోజరాజు కూడా ఇందులో ఉంటారు. ఏడుగురు మిత్రులలో ఇద్దరు తప్ప మిగిలినవారు భోజరాజు ఆస్థానానికి వచ్చారు. భోజరాజుగారి కొలువుకూటంలో విద్వాంసుల సభ మొదలైంది. కాశీనుంచి వచ్చిన ఏడుగురు మిత్రులలో.. కుచుమార, గోనర్దీయ, చారాయణ, సువర్ణనాభ, గోణికాపుత్రులు అనే ఐదుగురూ ఒకవైపు కూర్చున్నారు. మరోపక్క కాళిదాసుతోపాటుగా దండి, భవభూతి, శంకరుడు మొదలైన వారందరూ ఆసీనులయ్యారు. కుచుమారుడు పైకిలేచి.. "మహారాజా! మేమంతా కాశీలో గురుకులవాసం చేసి వచ్చాం. మీ సంస్థాన పండితుల ప్రఖ్యాతిని విని వారితో ప్రసంగించడానికి వచ్చాం. మా ప్రతిభ చూసి, మాకు కూడా మీ కొలువులో తగిన స్థానాలు లభిస్తాయనే ఉద్దేశంతో ఉన్నాం. మాలో ఎవరితోనైనా సరే.. కాళిదాసుగారు వాదం చేస్తే బాగుండునని మా కోరిక" అన్నాడు.

### అందుకు శంకరుడు..

"బాబూ! మీ మాటలు గర్వభూయిష్టంగా ఉన్నాయి. కాళిదాసుగారిని మించిన పండితుడు ఈ ఆస్థానంలో లేడు. ఆయనతో వాదించాలంటే మధ్యవర్తి ఉండాలి. దానికి బ్రహ్మయో, బ్రహ్మపత్ని అయిన సరస్వతియో దిగిరావాల్సి ఉంటుంది. మీకోసం అంతపని చేయడం సాధ్యం కాదు కనుక, వేరెవరితో అయినా వాదం కోరుకోండి" అని సలహా చెప్పాడు. కుచుమారుడు మొదలైనవారంతా అందుకు ఒప్పుకొన్నారు. ఇతర పండితులతో చాలా ప్రసంగాలు జరిగాయి. వారిలో అనేకమందికి బిరుదులు, కానుకలు వేనవేలుగా లభించాయి. సభ ముగిసిన తరువాత భోజరాజు.. గోనర్దీయుడు, కుచుమారులను ఉద్దేశించి.. "ఆనాడు నేను మిమ్మల్ని పురందరపురంలో కలుసుకున్నాను. ఆనాడు సరస్వతి సమక్షంలో మీ ప్రతిభను ప్రత్యక్షంగా చూశాను" అని పలికాడు. ఆ మాటలతో మిత్రులందరూ ఒక్కసారి ఆశ్చర్యంతో భోజరాజుకేసి తేరిపార చూశారు.

### అప్పుడు సువర్ణనాభుడు పైకిలేచి, భోజరాజుతో..

"మహారాజా! దయచేసి మాకు మీతో ఏకాంత సమావేశానికి అవకాశం ఇప్పించండి. మేము మా గోడు కొంత చెప్పుకోవాల్సి ఉంది" అని కోరాడు. భోజరాజు అందుకు సమ్మతించాడు. ఐదుగురు మిత్రులతోపాటు, కాళిదాసు మాత్రమే అక్కడ ఉన్నారు. అప్పుడు చారాయణుడు ఇలా చెప్పాడు. "మహారాజా! నేను ఇక్కడికి సమీప అరణ్యంలో ఒక సిద్ధుణ్ని చూశాను. ఆయనకు వన్యమృగాలను ఐకమత్యంగా కలిసిమెలిసి బతికేలా చేయడం వచ్చు. ఇంకా అనేక విద్యలు వచ్చు. ఆయన నాకు గురూపదేశం చేసే సమయంలో కుత్రపన్ని భైరవుడనే దుర్మార్గుడు ఆయన తల పగులకొట్టాడు. నా నెత్తిమీద ఆకుపసరు పూసి నన్ను ముందుగా గాడిదను, తరువాత మేకను చేశాడు!". "ఆ.. భైరవుడా! వాడే మా మహారాణిని ఎత్తుకుపోయాడు" అని భోజరాజు ఆవేశపడ్డాడు. "ఆ సంగతి కూడా వస్తుంది ప్రభూ! చనిపోయిన సిద్ధుని విద్యలన్నీ మా కుచుమారునికి దైవవశాన పట్టుబడ్డాయి. ఇక మా గోనర్దీయుడు ఒక బ్రహ్మరాక్షసుని కారణంగా విద్యలు సాధించి, చిన్న రాజ్యానికి రాజయ్యాడు" అని చెప్పి కూర్చున్నాడు చారాయణుడు. అప్పుడు సువర్ణనాభుడు పైకి లేచాడు. "నిజానికి మేం ఏడుగురం మిత్రులం ప్రభూ! కాశీలో చదువు ముగించుకుని, వేర్వేరు ప్రాంతాలనుంచి ధారానగరానికి వస్తున్నాం. దారిమధ్యలో నాకొక యక్షకాంత పరిచయమైంది. ఆమెను వివాహం చేసుకుని, సంగీతసభలు నిర్వహించి.. నేను పొట్ట పోషించుకుంటున్నాను. నా భార్యకు అక్క బావలున్నారు. నా తోడల్లుడైన యక్షుడు మరెవరో కాదు.. మన కాళిదాసుగారి మేఘసందేశంలోని యక్షుడే!" అని చెప్పి కూర్చున్నాడు. భోజరాజు ఒకసారి తలతిప్పి కాళిదాసువైపు గౌరవ పురస్సరంగా చూశాడు.

### అప్పుడు గోణికాపుత్రుడు..

"ఆ యక్షుణ్ని మొదటిసారి చూసింది మా దత్తకుడు ప్రభూ! వాడే మొట్టమొదటగా ఈ ధారానగరానికి వచ్చాడు. అతని తరువాత నేను వచ్చాను. తమ కుమారుడైన చిత్రసేనుడికి చారుమతిని కూర్చినవాణ్ని నేనే. ఇంతకూ మా దత్తకుడు ఏమైపోయాడో తెలియలేదు. యక్షుని శాపం వల్లనే అతని రూపం మారిందని తరువాత తెలియవచ్చింది. ప్రస్తుతం చారుమతిగా మీ చిత్రసేనుల వారి భోగకాంతగా ఉన్నది మా దత్తకుడు అవునో కాదో.. తమరే తేల్చాలి. ముందుగా యక్షుణ్ని రక్షించాల్సి ఉంది. అలాగే మా దత్తకుడికి కాబోయే ఇల్లాలిని, నేను పెళ్లాడాలనుకున్న అమ్మాయిని వెంటపెట్టుకుని, ఈ నగరానికి వచ్చాను. వాళ్లిద్దరూ ఏమయ్యారో కూడా తెలియరావడం లేదు. దీనిని మీరే కనిపెట్టాలి" అని వేడుకున్నాడు. తరువాతి విన్నపం గోనర్దీయుడు వినిపించాడు. "ప్రభూ! మీకు మార్గమధ్యంలో సాయం చేసిన ఘోటకముఖుడు మా మిత్రుడే. అతను ఏమయ్యాడో తెలియకుండా ఉంది. అతణ్ని కూడా మీరు రక్షించాలి. భైరవుణ్ని పట్టుకుని, యక్షుడేమయ్యాడో ఆరాతీస్తే తప్ప అసలు విషయం బయటపడదు!"...వారి విన్నపాలు విన్న తరువాత భోజమహారాజు.. "ఇదంతా తేలికగా జరిగే వ్యవహారం కాదు. మరో రెండుమూడు రోజులలో భైరవుడి ప్రదర్శన జరగనున్నది. ఆనాటికి వాడిపని చెబుతాం. అప్పటివరకు మీరు విశ్రాంతి తీసుకోండి" అని చెప్పి ఆనాటికి సభ చాలించాడు.

### మరునాడు పొద్దుటిపూట..

ఐదుగురు మిత్రులూ ఒక ఇంటి చావడిలో కూర్చుని ఉన్నారు. అక్కడికొక ఎడ్లబండి వచ్చి ఆగింది. దానిలోంచి ఒక పురుషుడు, ఇద్దరు స్త్రీలు దిగారు. మిత్రులందరూ వెళ్లి ఆ వచ్చినవాణ్ని కౌగిలించుకున్నారు. అతనే ఘోటకముఖుడు. ఆ స్త్రీలు లోనికి వెళ్లారు. కుశల ప్రశ్నలు పూర్తయ్యాక ఘోటకముఖుడు తన కథనిలా చెప్పాడు. "ఆనాడు నేను భోజరాజుగారికి తన ఇల్లాలిని చెరబట్టినవాణ్ని చూపించడానికి ఏకశిలానగరం వెళుతుంటే, దారిమధ్యలో వాడే ఎదురుపడ్డాడు. భోజరాజుగారిని ఒక మేకగా మార్చివేశాడు. నా మీదికి కుక్కలను ఉసిగొల్పాడు. నేను వాటినుంచి తప్పించుకోవడానికి పరుగుపెట్టాను. కొంతదూరం నన్ను తరిమిన తరువాత ఆ కుక్కలు ఏమయ్యాయో తెలియదు. నేను మళ్లీ అడవి మధ్యలో దిక్కుతోచక నిలబడ్డాను. అటువంటి సమయంలో నాకొక ఆడగుర్రం కనిపించింది. నాకు గుర్రపు స్వారీ వచ్చు కనుక, నేను దానిపై ఎక్కి పశ్చిమోత్తర దిశగా వెళ్లడానికి ప్రయత్నించాను. కానీ దారితప్పాను. ఆ గుర్రం నన్ను అడవిలో ఒక విచిత్రమైన ప్రదేశానికి తీసుకుపోయింది. అక్కడొక కుటీరం కనిపించింది. అందులో మనుషులు ఉంటారని తలచి తలుపు తట్టాను. అది దగ్గరికి వేసి ఉంది. ఎవరి అలికిడి కనిపించలేదు. లోపలికి ప్రవేశించాను. స్వల్పంగా సామగ్రి ఉంది. తిన్నగా పెరటిలోకి పోయాను. అక్కడొక నుయ్యి ఉంది. నీళ్లు తోడుకుని, కడుపునిండా తాగాను. మళ్లీ లోపలికి వచ్చి పరిశీలించగా ఆ గుడిసెలో ఒక గదిమాత్రం తాళం వేసి ఉండటాన్ని గమనించాను. ఈవలికి వచ్చాను. నేను ఎక్కి వచ్చిన గుర్రం అక్కడే ఉంది. నేను దానికి కృతజ్ఞతా సూచకంగా మెడ నిమురుతూ లక్షణాలు పరిశీలించసాగాను. దాని మెడలో ఏదో తాయెత్తు కట్టి ఉండటం చూసి, దానిని లాగి వేశాను. నా కళ్లెదురుగానే ఆ గుర్రం ఒక వృద్ధ స్త్రీగా మారిపోయింది.

### నేను ఆశ్చర్యపడుతూ..

"అవ్వా! ఎవరు నువ్వు? ఎందుకిలా గుర్రంలా మారిపోయావు?" అని ప్రశ్నించాను. అప్పుడామె ఇలా చెప్పింది. "బాబూ! ఈ కుటీరం నాదే. మేము సారస్వత బ్రాహ్మణులం. నా భర్తతో కలిసి ఇక్కడ చాలాకాలం కాపురం చేశాను. నా పేరు రాధ. నా పుత్రిక పేరు మిత్రవింద. నా భర్త మరణానంతరం నేను ఆ బాలికను ప్రాణంలా చూసుకుంటూ వచ్చాను".

### అని అంతవరకూ చెప్పి..

"రా నాయనా! లోపలికి వెళదాం. నీకు వంట చేస్తాను. ఎన్నాళ్లయిందో కమ్మని భోజనం చేసి. ఈలోపుగా నువ్వు స్నానం చెయ్యి. భోజనం చేస్తుండగా మిగిలిన కథ చెబుతాను" అన్నది. నేను అలాగే చేశాను. ఆమె వంట చేస్తుండగా ఆమెతో కొంత సంభాషించాను. ఇందాకా తాళంపెట్టిన గదిలోంచి ఆమె కావాల్సిన వస్తువులన్నీ తీసుకువచ్చి.. అరగంట వ్యవధిలో అనేక రుచులతో భోజనం తయారుచేసింది. నాకు పెరటిలో భోజనం వడ్డించింది. కథ వినేటప్పుడు నా ఏకాగ్రతకు భంగం రాకుండా.. ఆమె వడ్డన చేసేటప్పుడు నా ఆకలికి ఏ మాత్రమూ అడ్డంకి లేకుండా తరువాతి కథ ఇలా చెప్పింది. "నా కూతురికి పన్నెండేళ్ల వయస్సున్నప్పుడు.. ఒకనాటి రాత్రి పెద్ద వర్షం పడే సూచనలు కనిపిస్తున్నాయి. మెరుపులు మెరుస్తున్నాయి. ఆ మెరుపుల వెలుగులో గుర్రమెక్కి ఒక రాజపురుషుడు మా తలుపు తట్టాడు. 'అమ్మా! ఈ రాత్రి మీ ఇంట ఉండవచ్చా? బయట చలితీవ్రత ఎక్కువగా ఉంది. వాన పడేలా ఉంది' అని కోరాడు. నేను అంగీకరించి లోనికి ఆహ్వానించాను. అతనికి వంటచేసి పెట్టాను. నిద్రించడానికి మంచమిచ్చాను.

### తెల్లవారిన తరువాత అరుగుమీద కూర్చుని..

'అమ్మా! నిన్ను మరువను. నువ్వు ఒంటరిగా ఈ అరణ్యంలో ఉండటానికి కారణం ఏమిటి? నీకు పిల్లలెందరు?' అని ప్రశ్నించాడు. అప్పుడు నా కూతురిని లోపలినుంచి పిలిచాను. కొద్దిసేపు దాని అందాన్ని చూసి, అతను మైమరిచిపోయినట్లు కనిపించాడు. 'ఉన్న ఊరు, కన్నతల్లి ఒక్కలాంటివి అని చెబుతారు కదా బాబూ! అయినా మాకిక్కడ ఏ లోటూ లేదు. మాకు చాలా పశువులున్నాయి. కావాల్సినంత పచ్చిక ఉంది. మాకు సరిపడేంత ధాన్యం ఫలిస్తుంది. ఇంక ఇది నా కూతురు.. పేరు మిత్రవింద. దీనికి త్వరలో పెళ్లిచేయాలి' అని చెప్పాను. ఇంతలో గుర్రాలమీద పలువురు రాజభటులు వచ్చారు. 'జయము జయము మహారాజా!' అని అతనికి వందనం చేశారు. అప్పుడు విచారించగా ఆయన వరాహ ద్వీపాధిపతి అని తెలిసింది. అతను తన పరివారం వెనుక వెళ్లడానికి ఇష్టంలేక నాలుగురోజులపాటు ఇక్కడే ఉండిపోయాడు. ఐదోరోజున నా కూతురిని గాంధర్వవిధిని వివాహమాడాడు. నన్నుకూడా తనతోపాటు తమ ద్వీపానికి రమ్మని కోరాడు. కానీ నేను అంగీకరించలేదు. అప్పుడతను.. 'ఏ అవసరం వచ్చినా మమ్మల్ని మరిచిపోవద్దు' అని చెప్పి నా కూతురిని తీసుకుని వెళ్లిపోయాడు. అప్పటినుంచి ఒంటరిగానే ఉంటున్నాను. ఒకనాడు ఇక్కడికో తాంత్రికుడు వచ్చాడు. అతని దగ్గర చాలా పశువులున్నాయి. వాటితోపాటు క్రూరమృగాలు ఉన్నాయి. నేనతనికి అడ్డం వెళ్లాను. 'బాబూ! నీ మృగాలు మా పశువులను బెదిరిస్తున్నాయి. కాస్త దూరంగా తోలుకువెళ్లు' అని కోరాను.

### అందుకతడు కన్నెర్ర చేస్తూ..

'ఈ అడవిపై నాకు అధికారం ఉంది. నా ఇష్టం వచ్చినచోట నా మృగాలను తిప్పుకొంటాను' అన్నాడు. 'ఈ అడవిపై నీకు అధికారం ఉందని నువ్వు చెబితే.. నీ పశువులపై, మృగాలపై నాకు అధికారం ఉందని నేను చెబితే నీకు కోపం వస్తుందేమో! భగవంతుడి సృష్టి అందరికీ సమానం కదా!' అని నేను చెప్పేసరికి అతనికి పెద్ద కోపం వచ్చింది. నా నెత్తిపై ఏదో పసరుపూసి నన్నొక గుర్రంగా చేశాడు. ఆ తరువాత జరిగినవన్నీ స్వప్నప్రాయంగా ఉన్నాయి. ఇంతకాలానికి నువ్వు నాకు శాపవిమోచనం కలిగించావు. నా ఇంటికి మళ్లీ నేను నేనుగా తిరిగివచ్చాను. నీకు ఏం కోరినా ఇవ్వాలని ఉంది".. అని ముసలమ్మ పలికిన మాటలు విని నాకు ఆశ్చర్యం కలిగించాయి. "అవ్వా! పేదదానివి. ఈ కీకారణ్యంలో ఉన్నదానివి. నువ్వు నాకేం ఇవ్వగలవు?" అని అడిగాను.

### అందుకామె..

"బాబూ! నా దగ్గర కుబేరుని వద్దకూడా లేని ధనరాశులు ఉన్నాయి. ఇందాక మా కొట్టుగదిలోంచి వంటసామాన్లు తీసుకొచ్చాను కదా.. అలాగే నువ్వేం కోరినా తేగలను!" అని చెప్పింది. నాకు ఆశ్చర్యం వేసింది. "అవ్వా! ఈ సంగతి మరెవ్వరికీ చెప్పబోకు. నిన్ను దోచుకోగలరు" అన్నాను. "బాబూ! నువ్వు ప్రాణదాతవు కనుక నీకు, అల్లుడు కనుక ఆ మహారాజుకు చెప్పాను. ఈ సంగతులు నా కూతురికి కూడా సరిగా తెలియవు" అన్నది అవ్వ. ఘోటకముఖుడు తన కథను ఇంకా కొనసాగించాడు.

---

## ఈ ఆహారాలను రోజూ తింటే చాలు
# మీ ఎముకలు ఉక్కులా మారుతాయి

పూర్వం మన పెద్దలు క్యాల్షియం సమృద్ధిగా ఉండే ఆహారాలను తినేవారు. అందుకనే వారు వయస్సు మీద పడినప్పటికీ దృఢంగా ఉండేవారు. ఎంతో కష్టమైన పనులను సైతం వృద్ధాప్యంలో అవలీలగా చేసేవారు. అయితే శారీరకంగా దృఢంగా ఉండేందుకు కావల్సిన మినరల్స్‌లో క్యాల్షియం కూడా ఒకటి. ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచడంలో క్యాల్షియం ఎంతో ముఖ్య పాత్రను పోషిస్తుంది. కనుక క్యాల్షియం ఉండే ఆహారాలను మనం రోజూ తీసుకోవాలి. ఈ ఆహారాల వల్ల మనకు ఇతర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. క్యాల్షియం ఉండే ఆహారాలను రోజూ తీసుకోవడంతోపాటు విటమిన్ డి కూడా అందేలా చూసుకోవాలి. దీంతో మన శరీరం క్యాల్షియంను సులభంగా శోషించుకుంటుంది. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి.

### అంజీర్ పండ్లు..

క్యాల్షియం సమృద్ధిగా ఉండే ఆహారాల్లో అంజీర్ పండ్లు కూడా ఒకటి. ఇవి మనకు మార్కెట్‌లో డ్రై ఫ్రూట్స్ రూపంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయి. అంజీర్ పండ్లను రోజూ రాత్రి పూట నానబెట్టి మరుసటి రోజు ఉదయం తినాలి. రోజుకు ఒక కప్పు అంజీర్ పండ్లను తింటే సుమారుగా 121 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం పొందవచ్చు. అలాగే ఈ పండ్లలో ఉండే పొటాషియం హైబీపీని నియంత్రిస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. అంజీర్ పండ్లలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది అధిక బరువును తగ్గించడంతోపాటు జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అంజీర్ పండ్లలో ఉండే ఐరన్ రక్తం తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత నుంచ బయట పడవచ్చు.

### నారింజ పండ్లు..

ఒక పెద్ద నారింజ పండును తినడం వల్ల మనకు సుమారుగా 74 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం లభిస్తుంద. నారింజ పండ్లలో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ పండ్లను తినడం వల్ల విటమిన్ డి ని కూడా పొందవచ్చు. దీంతో శరీరం క్యాల్షియంను సులభంగా శోషించుకుంటుంది. అలాగే సార్డైన్ అనే చేపలను 120 గ్రాముల మేర తింటే దాదాపుగా 351 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం లభిస్తుంది. వీటి ద్వారా విటమిన్ బి12 ను కూడా పొందవచ్చు. ఇది మెదడు, నాడీ వ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది.


### బెండకాయలు, బాదంపప్పు..

బెండకాయల్లోనూ క్యాల్షియం సమృద్ధిగానే ఉంటుంది. ఒక కప్పు బెండకాయలను తింటే సుమారుగా 82 మిల్లీగ్రాముల మేర క్యాల్షియంను పొందవచ్చు. అలాగే బెండకాయల ద్వారా మనకు విటమిన్ బి6, ఫోలేట్ లభిస్తాయి. ఆరోగ్యానికి బాదంపప్పు కూడా ఎంతగానో మేలు చేస్తుంది. రోజూ 30 గ్రాముల మేర బాదంపప్పును తింటే సుమారుగా 75 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం లభిస్తుంది. బాదంపప్పును రాత్రిపూట నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం పొట్టు తీసి బ్రేక్‌ఫాస్ట్‌లో తినాలి. దీంతో క్యాల్షియంను సమృద్ధిగా పొందవచ్చు. ఇలా పలు రకాల ఆహారాలను తినడం వల్ల క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. దీంతో ఎముకలు ఆరోగ్యంగా, దృఢంగా మారుతాయి.



---

# భయం భయంగా..భాన్‌గఢ్ చూసొద్దామా!



పగలంతా ఆ రాతికోట బంగారు వన్నెలో వెలిగిపోతూ దర్శనమిస్తుంది. చీకటి పడేకొద్దీ దడపుట్టిస్తుంది. లేని ధైర్యం కూడదీసుకున్నా.. అనుమానం పెనుభూతమై వెంటాడుతుంది. దీనికితోడు ఓ నవ్వు లీలగా పలకరిస్తుంది. పట్టించుకుంటే ఫర్వాలేదు! భ్రమ అనుకొని అక్కడే ఉండిపోతేనే సమస్య!! తొలుత వినసొంపుగా అనిపించిన నవ్వు.. అంతలోనే వికటాట్టహాసంగా మారిపోతుంది. ఆ భయహాసానికి మువ్వల సవ్వడి కోరస్ పాడుతుంది. చుట్టూ ఎవరూ ఉండరు.. చీకటి తప్ప! ఒళ్లు గగుర్పాటుకు గురిచేసే ఇలాంటి అనుభవం రాజస్థాన్‌లోని భాన్‌గఢ్ కోటకు వచ్చినవాళ్లకు తప్పకుండా కలుగుతుందని కొందరు చెబుతారు! దెయ్యాలు ఉన్నాయా? లేదా? ఎప్పటికీ తెమలని ప్రశ్న. ఉన్నాయని నమ్మేవారు వాటిని చూశామని బలంగా చెప్పలేరు! లేవని వాదించేవాళ్లు దెయ్యాల దిబ్బగా పేరున్న చోట్లకు నిర్భయంగా వెళ్లిన దాఖలాలూ తక్కువే! ఈ తర్కవితర్కాలు పక్కనపెడితే.. ప్రతికూల శక్తులకు నెలవుగా ఉన్న ప్రాంతాలు ఇప్పుడు పేరుమోసిన పర్యాటక కేంద్రాలుగా అలరారుతున్నాయి. అక్కడున్నది దెయ్యమా, మన భ్రమా పక్కనపెడితే.. అచ్చోటికి వెళ్లినవాళ్లకు హారర్ సినిమా ఒంటరిగా చూసిన అనుభూతి కలుగుతుంది. గుంపుగా వెళ్లినా.. దిక్కులు చూస్తూ, బిక్కుబిక్కుమంటూ కాలాన్ని భారంగా గడుతుపుతుంటారు. అలా ఉత్సాహంగా వెళ్లి, భయంగా కాలక్షేపం చేసే నెలవుల్లో భాన్‌గఢ్‌లోని రత్నావతి కోట ఒకటి. రాజస్థాన్‌లోని అల్వార్ జిల్లాలో ఉంటుంది భాన్‌గఢ్. పట్టపగలు వేలమంది మనసులు దోచుకునే భాన్‌గడ్ అందాలు.. రాత్రయ్యిందంటే అంతమందినీ భయపెడుతుంటాయి. దీనికి నిదర్శనంగా కోట ప్రాంగణంలో పురావస్తుశాఖ ఏర్పాటు చేసిన సూచిక కనిపిస్తుంది. 'సూర్యోదయానికి ముందు, సూర్యాస్తమయం తర్వాత కోటలోకి ప్రవేశం నిషిద్ధం. అలా కాకుండా ఎవరైనా కోటలోకి ప్రవేశిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం' అని ఆ ప్రకటన సారాంశం. 15వ శతాబ్దానికి చెందిన ఈ కోటలో.. రాజప్రాసాదాలు, ఆలయాలు, మండువా లోగిళ్లు, భారీ ద్వారాలు, ఈత కొలనులు, మంచినీళ్ల బావులు ఇలా ఎన్నో అద్భుతాలు దాగున్నాయి. వీటన్నిటినీ తేరిపారా చూసి సాయంత్రానికి పర్యాటకులు తిరుగు ప్రయాణం అవుతారు. అక్కడ ఉండటానికి మాత్రం నిబంధనలు ఒప్పుకోవు. అందుకు కారణం రత్నావతి నవ్వు అని చెబుతుంటారు స్థానికులు. మొఘల్ చక్రవర్తి అక్బర్ సేనాధిపతి మాన్‌సింగ్ సోదరుడు మాధోసింగ్ అధీనంలో ఉండేది భాన్‌గఢ్ కోట. మొఘలుల ప్రాభవం తగ్గాక భాన్‌గఢ్ కోటపై శత్రురాజుల కన్నుపడింది. అదే కోటలో రత్నావతి అనే అపురూప సౌందర్యరాశి ఉండేది. ఒకసారి భాన్‌గఢ్‌కు వచ్చిన ఓ మాంత్రికుడు అనుకోకుండా రత్నావతిని చూశాడట. ఆమె అందానికి పరవశుడై, రత్నావతిని తన వశం చేసుకోవాలని అనుకుంటాడు. ఇందుకోసం మంత్రించిన అత్తరును ఆమెపై చల్లాలని భావిస్తాడు. అది గ్రహించిన రత్నావతి ఆ అత్తరు సీసాను బండకేసి బాదడంతో.. బండ పగిలి రాళ్లన్నీ మాంత్రికుడిపై పడ్డాయట. తీవ్ర గాయాలపాలైన ఆ మాంత్రికుడు.. రత్నావతి తనను తిరస్కరించిందన్న అక్కసుతో 'ఈ కోట నాశనమవుతుంది' అని శపించి కన్నుమూశాడు. ఈ సంఘటన జరిగిన ఏడాదిలోనే అజబ్‌గఢ్ రాజు భాన్‌గఢ్‌పైకి దండెత్తి వచ్చాడు. కోటను స్వాధీనం చేసుకున్నాడు. శత్రువులకు చిక్కితే మానప్రాణాలు దక్కవని భావించిన రత్నావతి, కోటలోని మహిళలతో కలిసి ఆత్మాహుతి చేసుకుందట. నాటి నుంచి ఆ కోట నిర్మానుష్యంగా మారిపోయింది. బలవన్మరణానికి పాల్పడిన రత్నావతి సహా మిగిలిన మహిళలంతా ఆత్మలుగా ఆ కోటలోనే నేటికీ సంచరిస్తున్నారని స్థానికుల మాట! ఇప్పటికీ రాత్రిపూట ఆ కోటలో వింత శబ్దాలు, నవ్వులు వినిపిస్తాయని నమ్మకంగా చెబుతారు. ఐదు దశాబ్దాల కిందట రాత్రిపూట కోటలోకి కొందరు ప్రవేశించారనీ, తర్వాత కొన్నాళ్లకు వాళ్లంతా రకరకాల కారణాలతో మృత్యువాతపడ్డారని అంటుంటారు! ఇందులో నిజమెంతో ఆ రత్నావతికే తెలియాలి!! ఈ చరిత్రంతా పక్కనపెడితే.. రాజస్థాన్ పర్యాటక సిగలో భాన్‌గఢ్ వజ్రపు తునకలా మెరిసిపోతుంటుంది. రోజూ వందలమంది పర్యాటకులు ఇక్కడికి వస్తుంటారు. వారాంతాల్లో ఈ సంఖ్య వేలు దాటుతుంది. పొద్దంతా కోటలో దర్జాగా విహరిస్తారు. సాయంత్రాలు.. హోటల్ గది నుంచి కోటవైపు భయం భయంగా చూస్తుంటారు. ఆ క్షణం వాళ్ల మనసులో కలిగిన భావాలను చిలువలు పలువలు చేసి తమవారితో కథలుగా పంచుకుంటారు. ఇంతకీ ఈ భయం గొలిపే పర్యాటక కేంద్రం భాన్‌గఢ్‌కు ఎలా వెళ్లాలనే కదా! ఈ కోట రాజస్థాన్ రాజధాని జైపూర్ నుంచి 65 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. బస్సులు, ట్యాక్సీల్లో వెళ్లొచ్చు. డిసెంబర్‌లో భాన్‌గఢ్ విహారం పసందుగా ఉంటుంది!

### తీవ్ర గాయాలపాలైన ఆ మాంత్రికుడు..

రత్నావతి తనను తిరస్కరించిందన్న అక్కసుతో 'ఈ కోట నాశనమవుతుంది' అని శపించి కన్నుమూశాడు. ఈ సంఘటన జరిగిన ఏడాదిలోనే అజబ్‌గఢ్ రాజు భాన్‌గఢ్‌పైకి దండెత్తి వచ్చాడు. కోటను స్వాధీనం చేసుకున్నాడు. శత్రువులకు చిక్కితే మానప్రాణాలు దక్కవని భావించిన రత్నావతి, కోటలోని మహిళలతో కలిసి ఆత్మాహుతి చేసుకుందట.

---

# అవిశ్వాస తీర్మానంలో ఓడిన ఫ్రాన్స్ ప్రధాని వ్యతిరేకంగా 331 మంది ఓటేశారు



పారిస్: ఫ్రాన్స్ ప్రధాని మైఖేల్ బార్నియర్ కు చుక్కెదురైంది. జాతీయ పార్లమెంట్‌లో జరిగిన అవిశ్వాస తీర్మానంలో ఆయన ఓడిపోయారు. దీంతో ఆయన ప్రభుత్వం కూలిపోయింది. అతివాద, వామపక్ష నేతలందరూ బార్నియర్‌కు వ్యతిరేకంగా ఓటేశారు. బడ్జెట్ కేటాయింపులపై మొదలైన రగడ.. ప్రధాని పీఠానికే ఎసరుపెట్టింది. సోషల్ సెక్యూర్టీ బడ్జెట్ ప్లాన్ నేపథ్యంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 49.3 ద్వారా అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అవిశ్వాసంలో ఓడిన ప్రధాని బార్నియర్.. ఆపద్ధర్మ ప్రభుత్వాన్ని నడపనున్నారు. మాజీ ప్రధాని గాబ్రియల్ అటల్ కూడా ఇలాగే తమ ప్రభుత్వాన్ని నడిపిన విషయం తెలిసిందే. ఆపద్ధర్మ ప్రభుత్వం కొత్త చట్టాలను రూపొందించే వీలు ఉండదు. అయితే అధ్యక్షుడు మాక్రన్ కొత్త ప్రధానిని నామినేట్ చేసే అవకాశాలు ఉన్నాయి. దానికి మాత్రం ప్రత్యేకమైన డెడ్‌లైన్ ఏదీ లేదు. 24 గంటల్లో దీనిపై నిర్ణయం తీసుకోనున్నట్లు అధ్యక్షుడు మాక్రన్ తెలిపారు. ప్రస్తుత పార్లమెంట్‌లో ఏ పార్టీకి పూర్తి మెజారిటీ లేని కారణంగా.. కొత్త ప్రధాని ఎన్నిక సంక్లిష్టంగానే మారనున్నది. కొత్త ప్రధాని ఎవరు అవుతారన్న దానిపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత సైనిక శాఖ మంత్రి సెబాస్టియన్ లెకోర్న్ పేరు వినిపిస్తున్నది. సెంట్రిస్టు మోడెమ్ పార్టీ నేత ఫ్రాంకోయిస్ బేరౌ పేరు కూడా ప్రస్తావనలో ఉన్నది. వామపక్ష ఎన్‌ఎఫ్‌పీ కూటమి మాత్రం ఆర్థికవేత్త లూసి కాస్టెట్స్ పేరును ప్రస్తావిస్తున్నది. దేశాన్ని పాలించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఇటీవల కాస్టెట్స్ పేర్కొన్నారు.

# జీఎస్టీలో 35 శాతం శ్లాబ్!

**త్వరలో పరిచయం చేసే దిశగా మోదీ సర్కారు అడుగులు**

**సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులు, శీతల పానీయాలు, గ్యాంబ్లింగ్‌పై విధించే అవకాశం**

**21న జీఎస్టీ కౌన్సిల్‌లో నిర్ణయం**




వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) శ్లాబుల్లో కొత్తగా మరొకటి రాబోతున్నదా? ఇప్పుడున్న 5, 12, 18, 28 శాతం శ్లాబులకుతోడు ప్రత్యేకంగా గరిష్ఠ శ్రేణిలో మరో శ్లాబు ఉండబోతున్నదా? అంటే.. అవుననే సమాధానాలే కేంద్ర ప్రభుత్వ వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. జీఎస్టీ రేటు హేతుబద్ధీకరణపై ఏర్పాటైన మంత్రుల బృందం.. సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులు, వివిధ రకాల శీతల పానీయాలు, గ్యాంబ్లింగ్‌పై 35 శాతం పన్ను వేయాలని ప్రతిపాదించింది మరి. ప్రస్తుతం ఇవన్నీ 28 శాతంలోనే ఉన్నాయి. ఇక సెస్సుతో కలిపితే పన్ను పోటు 57 శాతానికి చేరుతుండటం గమనార్హం. బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌధరి నేతృత్వంలోని మంత్రుల బృందం ప్రతిపాదిత జీఎస్టీ రేట్ల సర్దుబాట్లపై తాజాగా సమావేశమైంది. ఈ క్రమంలోనే ఆరోగ్యానికి హానికరమైన, సమాజాన్ని పెడదోవ పట్టించేవాటిపై (సిన్ గూడ్స్) పన్నులను పెంచాలన్న నిర్ణయానికి సభ్యులు వచ్చారు.

### 21న నిర్ణయం?

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నాయకత్వంలో ఈ నెల 21న జరుగబోయే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో మంత్రుల బృందం చేసిన ఈ సిఫార్సులు చర్చకు రానున్నాయి. ఆపై తుది నిర్ణయం తీసుకునే వీలున్నది. అయితే పన్ను వసూళ్లను పెంచడంలో భాగంగానే ఆయా వస్తూత్పత్తులపై ఈ ట్యాక్స్ రేట్ల సర్దుబాట్లు అని సమాచారం. దీంతో ఖజానాను నింపుకోవడానికి భవిష్యత్తులో మరిన్ని వస్తూత్పత్తులను ఈ హై రేంజ్ కేటగిరీలోకే మోదీ సర్కారు తెస్తుందా? అన్న అనుమానాలూ తలెత్తుతున్నాయి.

### పన్ను రేట్ల సర్దుబాట్లు

దుస్తులు, మరికొన్నింటిపైనున్న జీఎస్టీ మార్పులపైనా ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఈ క్రమంలోనే విలువనుబట్టి రూ.1,500దాకా 5 శాతం, రూ.1,500-10,000 మధ్య 18 శాతం, రూ.10,000పైన 28 శాతం పన్నులు వేయాలని మంత్రుల బృందం నిర్ణయానికొచ్చినట్టు తెలుస్తున్నది. మొత్తం 148 వస్తూత్పత్తులు, సేవలపై ప్రస్తుతం పడుతున్న పన్ను రేట్లను సవరించాలని మంత్రుల బృందం ప్రతిపాదించింది. ఇప్పుడు అత్యధిక వస్తూత్పత్తులు, సేవలు 18 శాతం శ్లాబులోనే ఉన్న సంగతి విదితమే.

### ఇదీ విధానం..

జీఎస్టీ విధానంలో నిత్యావసరాలకు పన్ను మినహాయింపు (0 శాతం) లేదా కనిష్ఠ శ్లాబు 5 శాతం పన్ను పడుతున్నది. అయితే లగ్జరీ, ఆరోగ్యానికి హాని కలిగించే, సమాజంపై చెడు ప్రభావం చూపే వాటిపై గరిష్ఠంగా 28 శాతం పన్ను ఉన్నది. వీటిలో ఖరీదైన కార్లు, మోటర్‌సైకిళ్లు, ఏసీలు, వాషింగ్ మెషీన్లు, రిఫ్రిజిరేటర్లు వంటి కన్జ్యూమర్ డ్యూరబుల్స్, సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులు, కొన్ని రకాల శీతల పానీయాలు, గ్యాంబ్లింగ్, క్యాసినోలు, లాటరీ తదితర ఆన్‌లైన్ గేమ్స్ ఉన్నాయి. ఈ 28 శాతం పన్నుకుతోడు అదనంగా 22 శాతం సెస్సు కూడా ఉంటుంది. ఇక ప్రత్యేకంగా ముడి వజ్రాలు, రత్నాలపై పావు శాతం, బంగారంపై 3 శాతం జీఎస్టీ ఉన్నది. 2017 జూలై 1న జీఎస్టీని దేశవ్యాప్తంగా అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. వివిధ కేంద్ర, రాష్ట్ర పన్నులను కలిపి ఒకే దేశం, ఒకే పన్ను లక్ష్యంతో జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం పరిచయం చేసింది. ఇందుకుగాను ఆదాయాన్ని నష్టపోతున్న రాష్ట్రాలకు పన్ను వసూళ్లలో వాటాలనూ ఇస్తున్నది.

## ఆఫీస్ స్పేస్‌లో రీట్స్‌దే హవా

**526 మిలియన్ చదరపు అడుగులు సొంతం**

**విలువ రూ.4.5 లక్షల కోట్లు: వెస్టియన్ తాజా నివేదిక**



దేశంలోని 7 ప్రధాన నగరాల్లో రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ (రీట్)లకు చెందిన ఆఫీస్ స్పేస్ 526 మిలియన్ చదరపు అడుగులుగా ఉన్నదని ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ వెస్టియన్ మంగళవారం తెలిపింది. 'రీట్స్: రీషేపింగ్ ఇండియాస్ కమర్షియల్ స్పేస్' పేరిట విడుదల చేసిన నివేదికలో ఈ మేరకు వెల్లడించింది. ఈ స్టాక్ విలువ దాదాపు రూ.5 లక్షల కోట్లుగా ప్రకటించింది. హైదరాబాద్, ఢిల్లీ-ఎన్‌సీఆర్, ముంబై, బెంగళూరు, చెన్నై, పుణె, కోల్‌కతా నగరాల్లో మొత్తం 884.1 మిలియన్ చదరపు అడుగుల గ్రేడ్-ఏ కార్యాలయ స్థలాలున్నాయని వెస్టియన్ డాటా చెప్తున్నది. ఇందులో రీట్స్‌కు చెందినదే 526.3 మిలియన్ చదరపు అడుగులని, దీని విలువ రూ.4.5 లక్షల కోట్లు అని స్పష్టం చేసింది. దీనిలో స్టాక్ మార్కెట్లలో నమోదైన రీట్స్‌ల్లో మూడింటికి చెందినదే 110.7 మిలియన్ చదరపు అడుగులుగా ఉందని వివరించింది. హైదరాబాద్ టాప్ ఆయా నగరాలపరంగా చూస్తే.. హైదరాబాద్‌లోని మొత్తం ఆఫీస్ స్పేస్‌లో దాదాపు 74 శాతం రీట్స్ ఆధ్వర్యంలోని ఆఫీస్ స్పేసే కావడం గమనార్హం. అలాగే ముంబై, పుణెల్లోగల ఆఫీస్ స్పేస్‌లో రీట్స్‌కు చెందినదే 50 శాతం. అయితే ఈ విషయంలో 24 శాతంతో కోల్‌కతా ఆఖర్లో ఉన్నట్టు వెస్టియన్ తెలియజేసింది. ఇక ఈ ఏడు ప్రధాన నగరాల్లో రీట్స్‌కున్న ఆఫీస్ స్పేస్‌లో 60 శాతానికిపైగా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లలోనే ఉన్నది. ఇదిలావుంటే భారతీయ రీట్ సంస్థల్లో 4 మాత్రమే స్టాక్ మార్కెట్లలో నమోదయ్యాయని, వీటి ఆధ్వర్యంలో అటు రిటైల్, ఇటు ఆఫీస్ మార్కెట్లలోని స్పేస్ 125 మిలియన్ చదరపు అడుగులని వెస్టియన్ ఈ సందర్భంగా తెలిపింది.

## 17 కోట్లకు విమాన ప్రయాణికులు!

**ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో చేరుకునే అవకాశం: ఇక్రా అంచనా**



దేశీయంగా విమానాలు ఎక్కేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి దేశీయ విమాన ప్రయాణికుల సంఖ్య 7 శాతం నుంచి 10 శాతం వృద్ధితో 16.4 కోట్ల నుంచి 17 కోట్లకు చేరుకునే అవకాశం ఉన్నదని దేశీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనావేస్తున్నది. అలాగే విమానయాన సంస్థల నష్టాలు కూడా రూ.2-3 వేల కోట్ల స్థాయిలో ఉంటాయని వెల్లడించింది. 2024-25 ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో విమాన ప్రయాణికులు 5.3 శాతం ఎగబాకి 7.93 కోట్లకు చేరుకున్నారు. అలాగే అంతర్జాతీయ ప్రయాణికులు 16.2 శాతం చొప్పున అధికమయ్యారు.

### ఆశాజనకం విమాన రంగం

దేశీయ విమానయాన రంగంపై ఇక్రా ఆశాజనక వృద్ధిరేటును ప్రకటించింది. దేశీయ, అంతర్జాతీయ ప్రయాణికుల సంఖ్య పెరుగుతుండటంతో వచ్చే ఏడాది ఈ రంగం నిలకడైన వృద్ధిని నమోదు చేసుకోనున్నదని పేర్కొంది. ఇక్రా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కింజల్ షా మాట్లాడుతూ..ప్రస్తుత, వచ్చే ఆర్థిక సంవత్సరాల్లో విమానయాన రంగం రూ.2 వేల కోట్ల నుంచి రూ.3 వేల కోట్ల స్థాయిలో నష్టాలను నమోదు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. అధిక ఇంధన ధరలతో ఇబ్బందులు పడిన విమానయాన సంస్థలు గడిచిన రెండేండ్లగా ధరలు తగ్గడంతో లాభాలు మెరుగుపరుచుకుంటున్నాయని, మరోవైపు నిర్వహణ ఖర్చులు తగ్గించుకోవడానికి అధికప్రాధాన్యతనిస్తున్నాయన్నారు. ఈ ఏడాది తొలి ఎనిమిది నెలల్లో కిలో లీటర్ విమాన ఇంధన ధరలు 6.8 శాతం తగ్గి రూ.96,192గా నమోదయ్యాయి. మొత్తం నిర్వహణ ఖర్చుల్లో ఇంధనకోసం పెట్టే ఖర్చు 30 శాతం నుంచి 40 శాతంగా ఉంటుండగా, మరో నిర్వహణ ఖర్చులు 35-50 శాతం స్థాయిలో ఉంటున్నాయని తెలిపింది. వీటిలో విమానాల నిర్వహణ, చమురు, ఇంజిన్ మెంటనెన్స్ కూడా ఉన్నాయి.

## మూడోరోజూ లాభాల్లోనే..



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజు లాభాల్లో ముగిశాయి. బ్లూచిప్ సంస్థలైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లకు మదుపరుల నుంచి లభించిన మద్దతుకు తోడు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలతో సూచీలు కదంతొక్కాయి. ఇంట్రాడేలో 700 పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 597.67 పాయింట్లు అందుకొని 80,845.75 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 181.10 పాయింట్లు అందుకొని 24,457.15 వద్ద నిలిచింది. అదానీ గ్రూపు షేర్లు క్రమంగా కోలుకుంటున్నాయి. స్టాక్ మార్కెట్లో లిట్కస్టైన 11 సంస్థల్లో ఏడు కంపెనీలు లాభాల్లో ముగిశాయి. వీటితోపాటు ఎయిర్‌టెల్, ఐటీసీ, సన్‌ఫార్మా, ఏషియన్ పెయింట్స్, కొటక్ మహీంద్రాలు నష్టపోయాయి.

## అప్రిలియా ఆర్ఎస్ 457 ధర పెంపు




స్పోర్ట్స్ బైక్ అప్రిలియా ఆర్ఎస్ 457 ధరను రూ.10 వేలు పెంచుతున్నట్లు పియాజియో వెహికల్ సంస్థ ప్రకటించింది. పెరిగిన ధరలు జనవరి నుంచి అమలులోకి రానున్నట్లు పేర్కొంది. ఇటాలియన్ పియాజియో గ్రూపునకు చెందిన బ్రాండే అప్రిలియా. ప్రస్తుతం ఈ స్పోర్ట్స్ బైకు రూ.4.2 లక్షల ప్రారంభ ధరతో లభిస్తున్నది.

## అత్యాధునిక బ్యాటరీల తయారీ వాహనాల విద్యుద్ధీకరణపై ఐఐటీలతో హ్యుండాయ్ పార్టనర్ షిప్




పర్యావరణ పరిరక్షణ, పెట్రోల్ లేదా డీజిల్ స్థానే వాహనాలు నడిచేందుకు అవసరమైన ప్రత్యామ్నాయ ఇంధన వనరులపైనే అందరూ దృష్టిని కేంద్రీకరించారు. ఎలక్ట్రిక్, సీఎన్జీతోపాటు హైబ్రీడ్ మోడల్ వాహనాల తయారీకి ఆటోమొబైల్ సంస్థలు మొగ్గు చూపుతున్నాయి. ఈ క్రమంలో ఎలక్ట్రిక్ కార్లలో వాడే బ్యాటరీలు, వాహనాల విద్యుద్ధీకరణ రంగాల్లో సహకారాత్మక పరిశోధనా వ్యవస్థ రూపకల్పన కోసం దేశంలోని మూడు ఐఐటీలతో భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నట్లు హ్యుండాయ్ మోటార్ గ్రూప్ తెలిపింది. ఇందుకోసం వచ్చే ఐదేండ్లలో 70 లక్షల డాలర్ల పెట్టుబడులు పెట్టనున్నది. బహుళ సెగ్మెంట్ల మొబిలిటీ వాహనాలు తయారు చేస్తున్న హ్యుండాయ్ మోటార్ గ్రూప్ ఈ మేరకు ఐఐటీ ఢిల్లీ, ఐఐటీ బాంబే, ఐఐటీ మద్రాస్ సంస్థలతో ఈ భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నది. 2025-2029 మధ్య 70 లక్షల డాలర్ల పెట్టుబడులు పెట్టాలన్నది హ్యుండాయ్ మోటార్ గ్రూప్ సంకల్పం. ఈ సహకార భాగస్వామ్య ఒప్పందంలో భాగంగా ఢిల్లీ ఐఐటీలో 'హ్యుండాయ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (హెచ్ఓఈ)' ఏర్పాటు చేస్తుంది. హ్యుండాయ్ మోటార్ గ్రూప్ నుంచి 'హెచ్ఓఈ' స్పాన్సర్ షిప్ లు తీసుకొస్తుంది. భారత్ మార్కెట్‌కనుగుణంగా తయారు చేసే వాహనాల్లో అత్యాధునిక బ్యాటరీలు, విద్యుద్ధీకరణ వ్యవస్థల రూపకల్పనే 'హెచ్ఓఈ' ప్రధాన లక్ష్యంగా ఉంది. హ్యుండాయ్ భారత్‌లో ప్రతిభావంతులైన నిపుణులతో కూడిన నెట్ వర్క్ ఏర్పాటు చేస్తుంది. ఈ ఒప్పందంలో భాగంగా దక్షిణ కొరియా, భారత్ మధ్య బ్యాటరీల తయారీకి సాంకేతికతతోపాటు నిపుణుల బదిలీకి చర్యలు తీసుకుంటుందని హ్యుండాయ్ ఆర్ అండ్ డీ ప్లానింగ్, కోఆర్డినేషన్ సెంటర్ హెడ్ నక్యప్ సంగ్ తెలిపారు. ఈ భాగస్వామ్యాలతో భారత్‌లో తన వ్యాపార లావాదేవీలను విస్తరించాలని హ్యుండాయ్ మోటార్ గ్రూప్ భావిస్తున్నది. మొబిలిటీ, స్టీల్, నిర్మాణ రంగం, లాజిస్టిక్, ఫైనాన్స్, ఐటీ, సర్వీస్ రంగాల్లో హ్యుండాయ్ మోటార్ గ్రూప్ సేవలందిస్తున్నది.

## భారతదేశంలోనే అతిపెద్ద నోటు 32 ఏళ్లుగా చెలామణిలో

భారత్ ఎప్పుడో రూ.10,000 నోటును విడుదల చేసిందో తెలుసా? ఇది ఆశ్చర్యంగా అనిపించవచ్చు. కానీ ఈ నోటు సుమారు 32 ఏళ్ల పాటు చెలామణిలో ఉంది. భారతదేశపు అతిపెద్ద డినామినేషన్‌గా నేడు చాలా మందికి గుర్తుంది.. ప్రస్తుతం భారతదేశంలో రూ.500 నోటు అతిపెద్ద నోటు. అయితే దేశంలో రూ.10,000 నోటు చెలామణిలో ఉన్న సమయం ఉంది. అది కూడా స్వాతంత్ర్యానికి ముందు. 1938 సంవత్సరంలో రూ.10,000 నోటును విడుదల చేశారు. ఈ నోటు భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద నోటు. అందుకే ఈ నోటు చలామణిలోకి వచ్చినప్పటి నుండి మూసివేసే వరకు దాని ప్రయాణం గురించి తెలుసుకుందాం.




### నోటు ఎందుకు తెచ్చారు?

స్వాతంత్ర్యానికి ముందే ఇంత పెద్ద నోటును చలామణిలోకి తీసుకురావడం గొప్ప విషయమనే చెప్పాలి. ఇంత పెద్ద నోట్లు చలామణిలోకి రావడానికి కారణం ఏంటో తెలుసా? ఈ నోటు ప్రధానంగా వ్యాపారులు, వ్యాపారవేత్తల కోసం అధిక విలువైన లావాదేవీల కోసం ప్రవేశపెట్టినట్లు తెలుస్తోంది. విశేషమేమిటంటే అత్తాని, చౌవన్నీ నాణేల కంటే ముందే ఈ నోటును ప్రవేశపెట్టారు. 1957లో దేశంలో 25 పైసలు, 50 పైసలు ప్రవేశపెట్టారు.

**ప్రపంచ యుద్ధం కారణంగా ఆగిపోయింది:** అయితే బ్రిటిష్ ప్రభుత్వం 1954లో ఈ నోటు చలామణిని నిలిపివేసింది. హెూర్డింగ్‌ను ఎదుర్కోవడం, బ్లాక్‌మార్కెట్ కార్యకలాపాలను అరికట్టడమే దీనిని మూసివేయడం ఉద్దేశ్యమని ప్రభుత్వం పేర్కొంది. నిజానికి, రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైన తర్వాత, దేశవ్యాప్తంగా హెూర్డింగ్ సంఘటనలు పెరుగుతున్నాయి.

### రూ.10,000 నోటు ఎందుకు రద్దు చేశారు?

అయితే, 1946 జనవరిలో, ప్రవేశపెట్టిన ఎనిమిది సంవత్సరాల తర్వాత, బ్రిటిష్ ప్రభుత్వం రూ.10,000 నోటును ఉపసంహరించుకోవాలని నిర్ణయించింది. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో పెరిగిన హెూర్డింగ్, బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలపై ఆందోళనల మధ్య ఈ చర్య తీసుకుంది. అధిక విలువ కలిగిన నోట్ల రద్దు ఈ సమస్యలను అరికట్టేందుకు దోహదపడుతుందని ప్రభుత్వం భావించింది. దీనితో పాటు రూ. 5000 నోటు కూడా చెలామణిలోకి తీసుకువచ్చారు. అయితే ఇది 1978లో మరోసారి నిలిపివేశారు. ఈసారి కూడా బ్లాక్‌మార్కెటింగ్‌ను అరికట్టాలన్నదే ప్రభుత్వం ఉద్దేశం. అందుకే ఆ నోట్లను రద్దు చేసింది ప్రభుత్వం. పెద్ద నోట్లు కావడంతో సాధారణ ప్రజలు వీటిని వినియోగించలేరు. ప్రధానంగా వ్యాపారులు వీటిని వినియోగించారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ డేటా ప్రకారం, ఆ సమయంలో ఈ నోట్ల మొత్తం విలువ సుమారు రూ.7,144 కోట్లు. దేశంలో ఈ నోట్లను మళ్లీ చలామణి చేసే అంశాన్ని పరిశీలించారు. రఘురామ్ రాజన్ కమిటీ వారిని వెనక్కి తీసుకురావడాన్ని పరిశీలించాలని సూచించింది, అయితే భారత ప్రభుత్వం ఈ సూచనను అంగీకరించలేదు. 2016లో డీమోనిటైజేషన్ తర్వాత ? 2000 నోటును ప్రవేశపెట్టారు, అయితే ఇది దేశంలో బ్లాక్ మార్కెటింగ్‌కు అవకాశం కల్పించడంతో ప్రభుత్వం దానిని ఉపసంహరించుకుంది.

**పెద్ద నోట్లతో ఇబ్బందులు:** ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలు కూడా పెద్ద నోట్ల చెలామణికి దూరంగా ఉన్నాయి. ఎందుకంటే ఇది బ్లాక్ మార్కెటింగ్ సమస్యను సృష్టిస్తుంది. ఈ కారణంగా అభివృద్ధి చెందిన దేశాలు చిన్న నోట్ల వినియోగాన్ని నొక్కి చెబుతున్నాయి. భారతదేశంలో కూడా ప్రస్తుతం రూ.500 నోటు అత్యధిక విలువ కలిగిన నోటు.

## ఇది గమనించారా.! బంగారం ధర మళ్లీ పెరిగింది తులం ఎంతంటే

తగ్గిందనుకున్న బంగారం ధర.. మళ్లీ భారీగా పెరగడం మొదలుపెట్టింది. నిన్నటితో పోలిస్తే దేశీయంగా బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 430 మేరకు పెరగగా.. 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 400 మేరకు ఎగబాకింది. మరి దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందామా. ఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 77,940కు చేరుకుంది. అలాగే 22 క్యారెట్ల బంగారం ధర రూ. 71,460గా ఉంది. ఇక హైదరాబాద్‌తో పాటు కోల్‌కతా, చెన్నై, బెంగళూరు, ముంబై, కేరళలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 71,310గా ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 77,790గా కొనసాగుతోంది.

### వెండి ధరలు ఇలా..

బంగారం ధరలు తగ్గినట్టే తగ్గి.. మళ్లీ పెరుగుతుంటే.. వెండి ధరలు మాత్రం తగ్గుముఖం పట్టాయి. గడిచిన రెండు రోజుల్లో సుమారు రూ. 600 మేరకు తగ్గాయి వెండి ధరలు. నిన్న స్థిరంగా కొనసాగిన వెండి ధర.. ఇవాళ రూ. 100 మేరకు తగ్గింది. ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు, ముంబైలో కిలో వెండి రూ. 90,900గా ఉంది. అలాగే హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడలో కిలో వెండి రూ. 99,400 కాగా, కేరళ, చెన్నైలో కూడా కిలో వెండి రూ. 99,400గా కొనసాగుతోంది. కాగా, ఈ ధరలు బుధవారం ఉదయం ఆరు గంటలకు నమోదైనవిగా గమనించగలరు. బంగారం కొనే ముందు ఒకసారి ధరలు చెక్ చేసుకోవడం బెటర్. ఇక లేటెస్ట్ బంగారం ధరలను తెలుసుకోవడానికి, మీరు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.



printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com